నవ వార్త




# ఇక లంచంతో దొరికితే నో బెయిల్

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో అవినీతి అధికారులకు ఏసీబీ చుక్కలు చూపిస్తోంది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన కేసుల్లో వందల కోట్ల రూపాయల విలువ చేసే అక్రమాస్తులను స్వాధీనం చేసుకోవడం, ఆస్తులను జప్తు చేసుకోవడంతో పాటుగా.. అవినీతి అధికారులకు ఊహించని షాకిస్తోంది.. లంచం తీసుకుంటూ పట్టుబడినా.. ఆదాయానికి మించి ఆస్తులున్నా.. వారిని నేరుగా జైలుకే పంపుతుంది. ముందుస్తు బెయల్‌కు దరఖాస్తు చేసుకునేందుకు కూడా అవకాశం ఇవ్వడం లేదు.ఇక గత కొన్నాళ్లుగా తెలంగాణలో ఏసీబీ అధికారులు దూకుడుగా ముందుకు సాగుతున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు అనగా 8 నెలల కాలంలోనే మొత్తం 162 కేసులు నమోదు చేసింది. అలానే ప్రైవేటు వ్యక్తులతో పాటుగా.. దాదాపు 180 మందిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. వీరిలో 22 మంది మూడు నెలలుగా జైలులోనే ఉంటున్నారు. జులై 22న ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో కాళేశ్వరం ఈఎన్సీ మురళీధర్‌ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనకు నెల రోజులకు పైగా బెయిల్ లభించ లేదు. బెయిల్ కోసం అప్లై చేసుకున్న పిటిషన్లను కోర్టులు డిస్మిస్ చేశాయి. అలానే ఏప్రిల్ నెలలో ఈఎన్‌సీ హరిరాంను అరెస్ట్ చేయగా.. 52 రోజుల పాటు ఆయన జైల్లోనే ఉన్నారు.ప్రభుత్వం నుంచి వేతనం పొందుతున్న ఉద్యోగులతో పాటుగా.. పబ్లిక్ సర్వీస్‌లో ఉన్న ప్రతి ఒక్కరి మీద ఏసీబీ నిఘా పెడుతుంది. లంచం, అక్రమార్జన గురించి ఫిర్యాదులు అందిన వెంటనే.. రంగంలోకి దిగుతుంది. అనంతరం దర్యాప్తులో భాగంగా లంచం డిమాండ్ చేసిన ఉద్యోగులు, ప్రైవేట్ వ్యక్తుల గురించి ఆరా తీస్తుంది. బాధితుల నుంచి అందే ఆధారాలను పరిశీలిస్తుంది. ఆతర్వాత సంబంధిత అధికారులను పట్టుకునేందుకు రంగంలోకి దిగుతుంది. ముందుగా పరిసర ప్రాంతాలను గమనించి, సాంకేతిక ఆధారాలు సేకరిస్తారు.

## కేంద్రం అప్పులు రూ.200 కోట్లు

**(1వపేజీ తరువాయి)**నాయకత్వం వహిస్తూ పదకొండేళ్లుగా కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న ఎన్డీయే చేసిన అప్పు ల చిట్టా చూస్తే భారత పౌరులు వామ్మో అనుకోవాల్సిందే అంటున్నారు. దేశంలో మౌలిక సదుపాయాలను కల్పించామని బీజేపీ పెద్దలు పదే పదే చెబుతూ ఉంటారు రోడ్ కనెక్టివిటీ రైల్ కనెక్టివిటీ ఎయిర్ కనెక్టివిటీ అంటారు. అలాగే తాగు నీరుతో పాటు వైద్య సదుపాయాలకు ఖర్చు చేస్తున్నామని చెబుతారు. అవన్నీ సరే అనుకున్నా ఈ అభివృద్ధి మాటున భారీగా పెరిగిపోతున్న అప్పుల మాటేమిటి అన్నదే అందరికీ పెద్ద ప్రశ్నగా ఉంది. అక్షరాలా 200 లక్షల కోట్లు : భారత్ దేశం అప్పులు ఈ రోజుకు అక్షరాలా రెండు లక్షల కోట్ల రూపాయల దాకా ఉందని అంటున్నారు. ఇది ఏ మాత్రం చిన్న సైజు కాదు భారీ సైజు, వేయి ఏనుగుల సైజు. పెద్ద దేశం కదా పెద్దగా అప్పులు ఉండవా అన్నా కూడా ఇవి ఎక్కడా ఉన్న అభివృద్ధికి అప్పులకు మధ్య పొంతన కుదర్చడం లేదు అని అంటున్నారు. ఇన్ని లక్షల కోట్ల అప్పు చూస్తే కనుక ఇది జాతీయ స్థూల ఉత్పత్తిలో ఏకంగా 56 శాతానికి పై మాటగానే ఉంది అని అంటున్నారు.ఆదాయంలో సింహభాగం వడ్డీలకే : ఇక కేంద్ర ప్రభుత్వం తెస్తున్న అప్పులకు వడ్డీలు పెను భారంగా మారుతున్నాయి. ఈ వడ్డీలను తీర్చేందుకే ఎక్కడ లేని ఆదాయం తెచ్చి పెట్టాల్సి వస్తోందని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వానికి వివిధ మార్గాలలో ఆదాయం వస్తుంది. అలా వచ్చిన ఆదాయంలో ఏకంగా 37 శాతానికి పైగా ఈ వందల లక్షల కోట్ల రూపాయల అప్పులకే వడ్డీలు కట్టేందుకు సరిపోతుంది అని అంటున్నారు. ఇవన్నీ కేంద్రం పార్లమెంట్ ముందు పెట్టిన వివరాలుగా ఉండడంతోనే అంతా షాక్ తింటున్నారు. ఇన్ని వందల కోట్ల అప్పులు దేశానికి ఎలా వచ్చాయని కూడా ఆరా తీస్తున్నారు. ఈ దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ 2014లో బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రధానిగా ఉండగా 2015 -16 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం అప్పులు 70.88 లక్షల కోట్ల రూపాయలు మాత్రమే ఉన్నాయి. అయిత గత పదేళ్ళ కాలంలో చూస్తే కనుక ఈ అప్పులు మూడు రెట్లు పెరిగాయని అంటున్నాఉర్. అంటే ఒక్కసారిగా 19 శాతం మేర అప్పులు పెరిగాయని అంటున్నారు. ఇక మోడీ ప్రధానిగా ఉండగానే కేంద్ర ప్రభుత్వం దాదాపుగా వంద లక్షల కోట్ల రూపాయలను కేవలం అప్పులకు వడ్డీలుగా చెల్లించింది. అంటే ఏటా పది లక్షల కోట్ల రూపాయలు అప్పులకు వడ్డీలుగానే పోయింది అన్న మాట. కేంద్రం ఈ తీరున అప్పులు చేస్తూంటే రాష్ట్రాలు కూడా అప్పులు తోచిన తీరున చేస్తున్నాయి. అలా అప్పులలో తమిళనాడు 9.55 లక్షల కోట్లతో ఫస్ట్ ర్యాంక్ కొట్టింది. ఆ తరువాత యూపీ 8.57 లక్షల కోట్లతో రెండవ స్థానంలో ఉంటే మహారాష్ట్ర 8.12 లక్షల కోట్లతో టాప్ త్రీగా నిలిచింది అని లెక్కలు చెబుతున్నాయి.మోడీ ప్రభుత్వ హయాంలో ఆర్థిక నియంత్రణ గాడి తప్పింది అన్నది కాంగ్రెస్ ప్రధాన ఆరోపణగా ఉంది. ఇన్ని లక్షల కోట్ల రూపాయలను కేవలం పదేళ్ళ కాలంలో చేయడం అంటే దారుణం అని కాంగ్రెస్ విమర్శిస్తోంది. ఆదాయం అప్పులు రెండూ తమ హయాంలో బ్యాలెన్స్ చేశామని బీజేపీ మాత్రం అలవి కాని తీరున అప్పులు చేసి రుణ భారతాన్ని ఆవిష్కరించింది అని విమర్శిస్తోంది.కానీ దేశానికి 200 లక్షల కోట్ల అప్పులు ఏమిటి అందులో వంద లక్షల కోట్ల రూపాయల వడ్డీలు చెల్లించడం ఏమిటి ఇదే ఆర్థిక నిపుణులతో పాటు అందరిలో చర్చగా ఉంది.

## ట్రంప్‌పై మోడీ అలక!

**(1వపేజీ తరువాయి)**ప్రయత్నించారని, అయితే ఆయనకు నిరాశ తప్పలేదని తెలిపింది. దీంతో భారత్-అమెరికా మధ్య బంధం ఏ స్థాయిలో పతనమైందో అర్దమవుతోంది. ప్రస్తుతం ప్రపంచంలో బ్రెజిల్ కాకుండా భారత్ పై మాత్రమే అమెరికా 50 శాతం సుంకాలు విధిస్తోంది. మిగతా దేశాలకు మాత్రం ఊరటనిస్తోంది. అంటే రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో భారత్ పై అమెరికా ఆగ్రహం ఏ స్థాయిలో ఉందో అర్ధమవుతోంది. అయితే ఇదే విషయం ఫోన్ చేసి చర్చించేందుకు ట్రంప్ .. ప్రధాని మోడీకి ఫోన్ చేస్తున్నా ఆయన స్పందించడం లేదని ఈ పత్రిక వెల్లడించింది. ట్రంప్ విషయంలో మోడీ మనస్తాపం చెందారని ఈ పత్రిక కథనంలో పేర్కొంది. అందుకే ఇలా ఫోన్ కాల్స్ కు స్పందించడం లేదని తెలిపింది. ట్రంప్ విధానం సాధారణంగా అమెరికా మార్కెట్‌పై ఇతర దేశాలు ఆధారపడటాన్ని ఉపయోగించుకోవడానికి ఆయనకు వీలు కల్పించిందని కూడా అది పేర్కొంది. కానీ మోడీ దీనిని ప్రతిఘటించారని తెలిపింది. మోడీ తన మొదటి పదవీకాలంలో భారతదేశ ఆర్థిక ప్రయోజనాలకు రాజీ పడకుండా ట్రంప్‌తో సహకార సంబంధాన్ని కొనసాగించారని తెలిపింది. ఈ పరిస్థితిలో ఆశ్చర్యకరమైన అంశం ట్రంప్ మోడీని ఒప్పించడానికి పదేపదే చేసిన ప్రయత్నాలు అని పేర్కొంది.

## ఐరన్ డోమ్ తరహాలో 'సుదర్శన చక్ర'

**(1వపేజీ తరువాయి)**రెండో ముఖ్యమైన చర్చనీయాంశం. దేశంలోని వ్యూహాత్మక, పౌర, జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలకు పూర్తి స్థాయి రక్షణ కల్పించడమే ఈ వ్యవస్థ ముఖ్యోద్దేశం" అని సీడీఎస్ తెలి పారు. ఇది కేవలం రక్షణ కవచంగా మాత్రమే కాకుండా, శత్రువులపై దాడి చేసే ఆయుధంగానూ పనిచేస్తుందని ఆయన వివరించారు. శత్రు లక్ష్యాలను గుర్తించడం, వాటిని ఛేదించడం, నాశనం చేయడం వంటి సామర్థ్యాలు ఈ వ్యవస్థకు ఉంటాయని అన్నారు. కైనెటిక్, డైరెక్టెడ్ ఎనర్జీ వంటి అత్యాధునిక ఆయుధాలను ఇందులో వినియోగిస్తామని చెప్పారు.భారత్ ఎదుగుతున్న కొద్దీ యుద్ధ తంత్రం, నాయకత్వం, సాంకేతికత వంటి అన్ని కోణాల్లో తీవ్రమైన పరిశోధనలు జరగాలని జనరల్ చౌహాన్ పిలుపునిచ్చారు. "'వికసిత భారత్'గా మనం కేవలం టెక్నాలజీలోనే కాకుండా, ఆలోచనలు, ఆచరణలోనూ 'సశక్త్, సురక్షిత్, ఆత్మనిర్భర్'గా ఉండాలి" అని ఆయన పేర్కొన్నారు. జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలపై సమాజంలోని అన్ని వర్గాలకు అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సదస్సులో భవిష్యత్ యుద్ధాలకు అనుగుణంగా సాయుధ దళాలను తీర్చిదిద్దే లక్ష్యంతో కీలక అంశాలపై చర్చించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ

**(1వపేజీ తరువాయి)**కాంగ్రెస్ నాయకులు సుప్రీంకోర్టు సీని యర్ న్యాయవాది, న్యాయమూర్తి అభిషేక్ సింఘ్వీతో సుదీర్ఘంగా చర్చించారు. గతంలో ఇలాంటి పరిస్థితుల్లో తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలులో ఎదురైన సవాళ్లపై వీరు రెండు గంటల పాటు సమగ్రంగా చర్చించారు. రాష్ట్రపతి ఆమోదం లేకపోయినా.. ఆర్డినెన్స్‌కు అవకాశం లేకపోయినా రిజర్వేషన్ల అమలు సాధ్యమేనని సింఘ్వీ స్పష్టం చేసినట్లు భట్టి తెలిపారు. బీసీలకు న్యాయం చేయడమే లక్ష్యం బీసీలకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు. కులగణన తర్వాత 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడం తమ సంకల్పమని పేర్కొన్నారు. ఈ నిర్ణయంపై బీజేపీ వంటి కొన్ని పార్టీలు అభ్యంతరాలు వ్యక్తం చేయడాన్ని ప్రజలు జీర్ణించుకోలేరని ఆయన అన్నారు. న్యాయపరమైన అడ్డంకులు ఎదురైనా పార్టీ స్థాయిలోనైనా ఈ రిజర్వేషన్లను తప్పకుండా అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలో స్థానిక ఎన్నికల నిర్ణయం హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌పై ఇంకా స్పష్టత రాలేదని భట్టి తెలిపారు. ఈ నెల 30న మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించి తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

### కుక్కలు ఎంగిలి చేసిన ఆహారం తిన్నామా..

# వివాహిత అనుమానం, తీవ్ర విషాదం



**మహబూబ్‌నగర్-నవభూమి:** అమానుష సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. తన ప్రాణాలు అడ్డేసి మరీ బిడ్డను కాపాడుకునే తల్లి.. దారుణానికి ఒడిగట్టింది. తాను ఆత్మహత్య చేసుకోవడమే కాక.. మూడేళ్ల చిన్నారిని కూడా హత్య చేసింది. అయితే సదరు మహిళ ఇంత కఠిన నిర్ణయం తీసుకోవడానికి కారణం.. ఆమె బుర్రలో తిరిగిన ఓ అనుమానం.. భర్త చేసిన ఓ ఆరోపణ. ఈ రెండు ఆమెని కుదురుగా ఉండనీయక.. తాను ఆత్మహత్య చేసుకోవడమే కాక బిడ్డను కూడా చంపే స్థితికి కారణమైంది. ఆ వివరాలు..
రేబిస్ సోకిందనే అనుమానంతో.. ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. సదరు మహిళ తనతో పాటుగా మూడేళ్ల కుమార్తెని కూడా హత్య చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబ్‌నగర్ పట్టణం, కొత్తగంజ్ ప్రాంతంలో నరేష్, యశోద అనే దంపతులు నివాసం ఉండేవారు. వీరికి అనురాగ్, అక్షర అనే ఇద్దరు సంతానం ఉన్నారు.ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం యశోద తన ఇంటి ఆవరణలో పల్లీలు, డ్రైఫ్రూట్స్ ఆరబెట్టింది. అదే సమయంలో ఓ వీధికుక్క వచ్చి వాటిని ఎంగిలి చేసింది. ఏం పర్లేదనుకున్న యశోద వాటిని వంటల్లో వినియోగించింది. కుక్క ఎంగిలి చేసిన వాటిని వాడినప్పటి నుంచి ఇంట్లో అనారోగ్య సమస్యలు మొదలయ్యాయని భర్త నరేష్ ఆరోపించాడు. దీనిపై దంపతులిద్దరి మధ్య వాగ్వాదం కూడా జరిగినట్లు సమాచారం. అనారోగ్య సమస్యలు వెలుగు చూడటంతో.. కుటుంబ సభ్యులందరూ రేబిస్ టీకాలు వేయించుకున్నారు. అలానే ఇతర వైద్యం కూడా చేయించుకున్నారు. కానీ యశోద మనసులో రేబిస్ అనుమానం బలంగా నాటుకుపోయింది. తనకు రేబిస్ సోకిందేమో అన్న భయంతో సోమవారం నాడు ఆత్మహత్య చేసుకుంది. అలానే మూడేళ్ల కుమార్తెను కూడా హత్య చేసిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.భర్త ఉద్యోగానికి వెళ్లగానే ఇంట్లోకి వెళ్లిన యశోద ఆత్మహత్య చేసుకుంది. అయితే చనిపోవడానికి ముందు యశోద కుమారుడు లక్కీ, భర్త జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ గోడ, డోర్ల మీద రాసింది. ఉదయం ఉద్యోగానికి వెళ్లిన నరేష్ పది గంటల ప్రాంతంలో ఇంటికి కాల్ చేశాడు. కుమారుడు అనురాగ్ కాల్ లిఫ్ట్ చేసి.. తల్లి బెడ్రూమ్‌లోకి వెళ్లి బయటకు రావడం లేదని తెలిపాడు.
దీంతో నరేష్ పక్కింటి వారికి ఫోన్ చేసి.. పరిస్థితి వివరించాడు. వారు వెంటనే నరేష్ ఇంటికి వెళ్లి చూడగా.. ఆమె బెడ్రూమ్‌లో ఆత్మహత్య చేసుకుని కనిపించింది. మరోవైపు వారి మూడేళ్ల కుమార్తె అక్షర కూడా అనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు కనిపించింది. విషయం తెలుసుకున్న నరేష్ వెంటనే ఇంటికి చేరుకున్నాడు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. 'నా భార్య యశోద తనకు, మా కుమార్తె అక్షర అనారోగ్యానికి కారణం రేబిస్ అని భావించింది. ఆ అనుమానం ఆమెలో బలంగా నాటుకుపోయింది. నాటు వైద్యం చేయించుకుందామని కోరడంతో సరే అన్నాను. నాటు వైద్యం మందులు కూడా వాడటం ప్రారంభించాము. నేను డ్యూటీకి వెళ్లాక.. యశోద అక్కడా, ఇక్కడా పసరు మందు కూడా తీసుకుంది. అయినా సరే ఆమెలో రేబిస్ అనుమానం తొలగిపోలేదు. దీని గురించి మానసికంగా బాధపడసాగింది' అని తెలిపాడు.
'రేబిస్ వ్యాధి గురించి తెలుసుకునేందుకు యూట్యూబ్‌లో కూడా చాలా వేతికింది. అలానే పిల్లలు జాగ్రత్త అని ఎన్నోసార్లు చెప్పింది. తనకు రేబిస్ సోకలేదని ఎంత నచ్చచెప్పినా ప్రయోజనం లేకపోయింది. చివరకు తాను, తనతో పాటు కుమార్తెను కూడా చంపేసిందని'

# పుష్ప 2 సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట..

## శ్రీతేజ్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి మరో సాయం..



**హైదరాబాద్-నవభూమి:** పుష్ప 2 సినిమా రిలీజ్ సందర్భంగా హైదరాబాద్, సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. నెలల తరబడి ఆస్పత్రిలో చికిత్స పొందిన బాలుడు.. ప్రస్తుతం రిహాబిలిటేషన్ సెంటర్‌లో ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం అతడి ఆరోగ్యం బాగానే ఉందని.. కోలుకుంటున్నాడని తెలుస్తోంది. ఇప్పటికే పుష్ప టీంతో పాటుగా.. అల్లు అర్జున్ కూడా బాలుడి వైద్యానికి, అతడి కుంటుంబానికి ఆర్థిక సాయం అందించారు. శ్రీతేజ్‌ను అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. ఇదిలా ఉండగా.. తాజాగా తెలంగాణ ప్రభుత్వం శ్రీతేజ్‌కు మరో సాయం చేసేందుకు ముందుకు వచ్చింది. ఆ వివరాలు..శ్రీతేజ్ కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతి నెలా ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చింది. బాలల హక్కుల కమిషన్ చొరవతో.. శ్రీతేజ్ కుటుంబానికి మిషన్ వాత్సల్య పథకం వర్తింపజేసేం దుకు చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా శ్రీతేజ్ చెల్లెలికి నెలకు రూ.4 వేలు అందించేలా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బాలికకు 18 ఏళ్ల వయసు వచ్చే వరకు ప్రతి నెలా 4 వేల రూపాయలు అందించనున్నారు. దీనిపై బాధిత కుటుంబం హర్షం వ్యక్తం చేస్తుంది.పుష్ప 2 సినిమా రిలీజ్ సందర్భంగా 2024, డిసెంబర్ 4న హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట చోటు చేసుకుంది. ప్రీమియర్ షో సందర్భంగా.. అల్లు అర్జున్... సంధ్య థియేటర్ వద్దకు వచ్చారు. ఆయనను చూసేందుకు అభిమానులు ఒక్కసారిగా ఎగబడటంతో.. తోపులాట జరిగింది. ఈ ఘటనలో రేవతి అక్కడికక్కడే చనిపోగా.. ఆమె కొడుకు శ్రీతేజ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. బాలుడిని ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందించారు. ఈ సంఘటనపై విచారం వ్యక్తం చేసిన మూవీ టీం, హీరో బన్నీ.. శ్రీతేజ్ అండగా నిలిచారు. ఆర్థిక సాయం అందించారు. అలానే శ్రీతేజ్‌కు ఉచితంగా వైద్యం కూడా అందించారు. అలానే అల్లు అరవింద్ శ్రీతేజ్ వైద్య పరిస్థితి గురించి తరచుగా వాకబు చేస్తూ.. అతడి కుటుంబానికి అండగా నిలిచారు.ఇదిలా ఉంటే సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట సంఘటన తర్వాత అల్లు అర్జున్‌తో పాటుగా థియేటర్ యాజమాన్యంపై కేసులు నమోదయ్యాయి. అరెస్ట్ అయిన అల్లు అర్జున్ బెయిల్ పేపర్లు ఆలస్యం కావడంతో.. ఓ రోజు రాత్రి అంతా చంచల్‌గూడ జైల్లోనే ఉన్నారు. అనంతరం దీనిపై అల్లు అర్జున్ స్పందిస్తూ.. తొక్కిసలాట జరగడం దురదృష్టకర ఘటన అని.. శ్రీతేజ్ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అలానే ఆసుత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను సైతం పరామర్శించారు.

## బార్ అండ్ రెస్టారెంట్లకు..

**(1వపేజీ తరువాయి)**వారి నుంచి ఆసక్తి కనిపించటం లేదు నిజానికి (మంగళవారం) సాయంత్రంతో దరఖాస్తు గడువు ముగిసింది. అయితే ఇప్పటివరకు 43 బార్లకు మాత్రమే 4 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటివరకు వచ్చిన మొత్తం 437 దరఖాస్తుల్లో 43 షాపులకు 4 చొప్పున 132 దరఖాస్తులు వచ్చాయి. మిగతా వాటికోసం కేవలం సింగిల్, డబుల్ అప్లికేషన్లు మాత్రమే రావడంతో ఎక్సైజ్ అధికారులు ఖంగుతిన్నారు బార్ అండ్ రెస్టారెంట్ పాలసీలోనే లోపాలు ఉన్నాయని, దరఖాస్తులు చేయకూడదని వ్యాపారులు నిర్ణయించుకున్నారు.డెడ్‌లైన్ ముగుస్తున్నా దరఖాస్తులు రాకపోవడంతో తుది గడువును ప్రభుత్వం 29 వరకు పెంచింది. అయినా సరే అప్లికేషన్లు పెట్టబోమని మద్యం వ్యాపారులు చెబుతున్నారు. పాలసీలో మార్పులు చేయాల్సిందేనని పట్టుబడుతున్నారు. ఆచరణ సాధ్యం కాని పాలసీని తీసుకొచ్చారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## భార్య చేతిలో భర్త హతం

**(1వపేజీ తరువాయి)**కడుపున పుట్టిన అభంశుభం తెలియని పిల్లలను రోడ్డుపైకి తెస్తున్నారు. భర్తను భార్య చంపడమో, భార్యను భర్త చంపడమో చేస్తూ జైలు పాలవుతున్నారు. తాజాగా అలాంటి ఘటనే నిర్మల్ జిల్లాలో చోటు చేసుకుంది.నిర్మల్ జిల్లా సోన్ మండలం వెల్మల్ గ్రామంలో ఓ భార్య దాష్టీకానికి భర్త బలయ్యాడు. భార్య నాగలక్ష్మి ప్రియుడు మహేష్‌తో కలిసి భర్త హరిచరణ్‌ను హత్య చేసింది. నాగలక్ష్మి అదే గ్రామానికి చెందిన మహేష్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుంది. భర్తకు తెలియడంతో 5 రోజుల క్రితం టవల్‌తో గొంతు నులిమి హతమార్చింది. అనంతరం హరిచరణ్ మూర్చ వచ్చి చనిపోయాడని బంధువులను, గ్రామస్తులను నమ్మించింది. తల్లిపై అనుమానంతో కుమారుడు కృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన పోలీసులు నిజానిజాలను రాబట్టి నాగలక్ష్మిని ఆమె ప్రియుడు మహేష్‌ను అరెస్ట్ చేశారు.

### ఖైరతాబాద్ గణపతి వద్ద

**(1వపేజీ తరువాయి)**విలువైన ఆభ రణాలను, వస్తువులను తీసుకొని రాకూడదని తెలిపారు. ఉత్సవ కమిటీల ప్రతినిధులు అతిథులు, వీఐపీలను సాధ్యమైనంత వరకు ఉదయం నుంచి మధ్యాహ్నంలోపే వచ్చేలా ఆహ్వానించాలని కోరారు.ఉత్సవ కమిటీ తరఫున 100 మంది ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బం దిని తమకు అందించాలని పోలీసు లు కోరారు.

### పంచాయతీ ఎన్నికలకు సన్నాహాలు

**(1వపేజీ తరువాయి)**ముగిసింది. దీంతో ఏడాదిన్న రగా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదంటూ పలువురు కోర్టును ఆశ్రయించారు. దీంతో పై విధంగా కోర్టు తీర్పు వెలువరించింది.మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్.. తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందింది. అనంతరం కేంద్రానికి పంపింది. దీనిపై కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ నేపథ్యంలో ఈ బిల్లును అమోదించాలంటూ తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా ఆందోళనలు చేపట్టిన విషయం విదితమే. ఇంకోవైపు ఈ బిల్లు ఆమోదం కోసం అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీతోపాటు బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు ఒకదానిపై ఒకటి విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటున్నాయి.

## ఏపీఎస్‌ఆర్టీసీలో పదోన్నతులకు

**(1వపేజీ తరువాయి)**ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదముద్ర వేశారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో సంస్థలో పనిచేస్తున్న దాదాపు 3,000 మంది అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు లభించనున్నాయి.ఈ నిర్ణయంతో డ్రైవర్లు, కండక్టర్ల నుంచి మొదలుకొని గ్యారేజీ సిబ్బంది, సూపర్‌వైజర్ల వరకు వివిధ కేడర్లలో అర్హులైన సిబ్బందికి ప్రయోజనం చేకూరనుంది. చాలా ఏళ్లుగా పదోన్నతులు లేక ఒకే హోదాలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇది ఎంతో ఊరటనిచ్చే అంశమని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వ నిర్ణయం తమ కుటుంబాల్లో సంతోషాన్ని నింపిందని ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పదోన్నతులకు పచ్చజెండా ఊపడంపై ఉద్యోగ సంఘాల నేతలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ), ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## దొంగగా మారిన పోలీసు.. బావమరిది

**ఖమ్మం-నవభూమి:** హైదరాబాద్‌వాసి ప్రియాంక అనే మహిళ ఐఫోన్ 15 మూడు రోజుల క్రితం అనగా శనివారం నాడు దొంగతనానికి గురైంది. విజయవాడ వెళ్లడం కోసం ఆమె సింహపురి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేస్తుం డగా.. ప్రియాంక ఐఫోన్ చోరీకి గురైంది. దీని గురించి ఆమె డోర్నకల్ రైల్వే పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈక్రమంలో తన మొబైల్ చోరీకి గురైన నాడు.. తాను ప్రయాణం చేస్తున్న బోగీలో అనుమానాస్పదంగా తచ్చాడిన ఇద్దరు వ్యక్తుల గురించి పోలీసులకు తెలిపింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రియాంక ఇచ్చిన సమాచారం ఆధారంగా విచారణ ప్రారంభించారు. శనివారం నాడు ప్రియాంక ప్రయాణిస్తున్న బోగీలో ఉన్న ప్రయాణికుల గురించి దర్యాప్తు చేయసాగారు. ఈక్రమంలో అనుమానితులుగా భావించిన ఇద్దరిని అదుపు లోకి తీసుకున్నారు.వీరిని విచారించగా ప్రియాంక ఐఫోన్ తామే దొంగతనం చేసినట్లు అంగీకరించారు. ఇక నిందితుల వివరాలు ఆరా తీయగా.. వీరిలో ఒకరు పోలీసు కానిస్టేబుల్ అని తెలిసింది. ఫోన్ దొంగతనం చేసిన వారిలో ఓ వ్యక్తి రాచకొండ కమిషనరేట్ పరిధిలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న యరమడి రవీందర్ అని తెలిసింది. గతంలో ఇతడు సికింద్రాబాద్ జీఆర్పీలో విధులు నిర్వర్తించాడు. సికింద్రాబాద్ జీఆర్పీలో పని చేస్తున్నప్పటి నుంచే అతడు జల్సాలకు అలవాటు పడ్డాడు. జీతం డబ్బులు సరిపోకపోవడంతో ఖర్చుల కోసం దొంగతనా లకు అలవాటు పడ్డాడు. ఇక ఈ పనిలో భాగ స్వామిగా తన బావమరిది మేకల నాగసాయిని కలుపుకున్నాడు. ఇద్దరూ కలిసి దొంగతనాలు చేస్తూ.. జల్సాలు చేయసాగారు. నిందితులిద్దరి ని సోమవారం నాడు అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్ నిమత్తం కాజీపేట రైల్వే కోర్టుకు పంపారు.

## సీనియర్ ఐపీఎస్ అధికారి సంజయ్‌కు రిమాండ్

**(1వపేజీ తరువాయి)**రిమాండ్‌కు పంపింది. ఫైర్ డిపార్ట్‌మెంట్‌లో NOC జారీ అంశంలో భారీ అవకతవకలకు పాల్పడ్డారని పోలీసులు ఆయనపై కేసు నమోదు చేయగా.. ముందస్తు బెయిల్ కోరుతూ సుప్రీంకోర్టును సంజయ్ ఆశ్రయించారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం ఇటీవల డిస్మిస్ చేసింది. దానితో పాటు ఏసీబీ కోర్టులో మూడు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆయన ఇవాళ కోర్టులో హాజరయ్యారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. సెప్టెంబర్ 8 వరకు రిమాండ్ విధిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఆదేశాల అనంతరం ఏసీబీ అధికారులు సంజయ్‌ను విజయవాడ జైలుకు తరలించారు.గత వైసీపీ హయాంలో సంజయ్ పనిచేసినప్పుడు ఈ అవినీతి ఆరోపణలు బయటపడ్డాయి. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అవగాహన కల్పించే కార్యక్రమాల కోసం ఫైర్ సేఫ్టీ పరికరాలు కొనుగోలు చేశారు. ఈ క్రమంలో, ప్రైవేటు సంస్థలతో కుమ్మక్కై కొన్ని కోట్ల మేర అవినీతికి పాల్పడ్డారని ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సంజయ్ తొలుత ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది జనవరి 30న హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అయితే, హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాలు చేయగా.. సర్వోన్నత న్యాయస్థానం వాటిని కొట్టివేసింది. మూడు వారాల్లోగా కోర్టులో లొంగిపోవాలని, ఆ తర్వాతే సాధారణ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఐపీఎస్ సంజయ్ ఏసీబీ కోర్టులో లొంగిపోయారు.

## తెలంగాణలో మరో 4 రోజులు వర్షాలు

**(1వపేజీ తరువాయి)**వరంగల్, యాదాద్రి భువనగిరి తదితర జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.మంగళవారం... భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్ తదితర జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశం ఉంది.బుధవారం... ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సూర్యాపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## దోడాలో మెరుపు వరదలు

**(1వపేజీ తరువాయి)**కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. వాతావరణ ప్రతికూలత దృష్ట్యా జమ్మూ డివిజన్‌లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూసివేశారు.కొండచరియలు విరిగిపడుతుండటంతో ముందుజాగ్రత్త చర్యగా జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారి వెంబడి రాకపోకలను నిలిపివేశారు. దోడాలోని కీలకమైన రోడ్డు కొట్టుకుపోయింది. తావి నది పొంగి పొర్లుతోంది. పలు నదులు ఇప్పటికే ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్నట్టు అధికారులు తెలిపారు. జమ్మూ ప్రాంతంలో ఫ్లడ్ అలర్ట్ ప్రకటించారు. ప్రజలు నదీ ప్రవాహాలు, కొండచరియలు విరిగిపడే ప్రదేశాలకు దూరంగా ఉండాలని సూచించారు.
కాగా, కథువా జిల్లాలో గత 24 గంటల్లో అత్యధికంగా 155.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దోడాలోని బదెర్వాహ్ 99.9 మి.మీ., జమ్మూలో 81.5 మి.మీ., కాత్రాలో 68.9 మి.మీ. వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ తెలిపింది. ఎత్తైన ప్రాంతాల్లో క్రౌడ్‌బరస్ట్‌లు, మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కశ్మీర్‌లోని సదరన్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతుండగా, జీలం నదిలో ప్రవాహం పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి ఫ్లడ్ అలర్ట్ ప్రకటించలేదు. సెంట్రల్ కశ్మీర్‌లో చెదురుమదురు వర్షాలు పడుతుండగా, నార్త్ కశ్మీర్‌లో ఓ మోస్తరు వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలో జమ్మూకశ్మీర్‌లో పలు నదుల్లో నీటిమట్టం పెరుగుతుండటంతో ప్రభుత్వ యంత్రాంగం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. హెల్ప్‌లైన్ మెంబర్లను జారీ చేసింది.

## బిగ్‌బాస్ కంటెస్టెంట్ అపచారం


**(1వపేజీ తరువాయి)**కడుక్కుంది. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారి వివాదానికి కేంద్ర బిందువుగా మారింది.ఈ వీడియోను వీక్షించిన ఆలయ అర్చకులు జాస్మిన్‌పై మండిపడ్డారు. జాస్మిన్ చేసిన పని వల్ల ఆలయ పవిత్రతకు భంగం కలిగిందని భావించి, మంగళవారం నుంచి ఆరు రోజుల పాటు శుద్ధి కార్యక్రమాలు చేపట్టాలని దేవస్థానం బోర్డు నిర్ణయించింది.ఈ రోజుల్లో ఆలయంలో భక్తుల దర్శనాలపై కూడా ఆంక్షలు విధించారు. ఆలయ నిబంధనలను ఉల్లం ఘించినందుకు జాస్మిన్ జాఫర్‌పై పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. కాగా, ఈ ఘటనపై జాస్మిన్ స్పందించింది. క్షమాపణలు వేడుకుంది. తనకు ఆ ఆలయ సాంప్రదాయలు తెలియకపోవడం వల్లే ఆ తప్పిదం జరిగిందని, ఎవరినీ నొప్పించాలనే ఉద్దేశం తనకు లేదని వివరణ ఇచ్చింది.

## పోక్సో కేసులో 50 ఏళ్లు జైలు

**(1వపేజీ తరువాయి)**వ్యక్తిని నిందితుడిగా తేల్చి.. 51 ఏళ్ల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఆ వివరాలు..కేసు వివరాలకు వస్తే.. నాలుగేళ్ల క్రితం అనగా 2021, నవంబర్ 3న బాధిత బాలిక.. స్కూల్ అయిపోయిన తర్వాత తన స్నేహితులతో కలిసి ఇంటికి వెళ్లేందుకు ప్రయాణం అయ్యింది. ఈ క్రమంలో నిందితుడు షేక్ మహ్మద్ ఖయ్యూం బాలికను బలవంతంగా బండి మీద ఎక్కించుకుని.. పట్టణ శివారులోని ఒక పాడుబడ్డ ఇంటికి తస్సికెళ్లాడు. ఆపై బాలికపై అత్యాచారానికి ఒడిగట్టాడు. జరిగిన దారుణం గురించి బాధిత బాలిక తన కుటుంబ సభ్యులకు తెలియజేసింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు.. డిసెంబర్ 5న నిందితుడి మీద డిసెంబర్ 5న తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదు చేశారు. 2022 నుంచి జిల్లా కోర్టులో వాదనలు కొనసాగగా.. తాజాగా తీర్పు వెల్లడించారు.
ఈ కేసులో పోక్సో చట్టం కింద 20 సంవత్సరాలు.. అలానే బాధిత బాలిక(16) ఎస్టీ సామాజిక వర్గానికి చెందడంతో.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మరో 20 ఏళ్లు జైలు శిక్ష విధించారు. దీనితో పాటుగా కిడ్నాప్ కేసుకు గాను 10 సంవత్సరాలు ఇలా మొత్తం 50 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించారు. దీంతోపాటుగా నిందితుడికి 85 వేల రూపాయల జరిమానాతో పాటు.. 7 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని ప్రకటించారు. ఈ కేసు తెలంగాణలో పోక్సో చట్టం కింద అత్యధిక కాలం శిక్ష విధించిన కేసులలో ఒకటిగా చరిత్రలో నిలిచే అవకాశం ఉందంటున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3
హైదరాబాద్
బుధవారం
27 । ఆగస్టు । 2025


# జపాన్‌లో పర్యటించనున్న ప్రధాని మోదీ






**న్యూఢిల్లీ-నవభూమి:** రెండు రోజుల పాటు జపాన్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. విదేశాంగ శాఖ ప్రతినిధి విక్రమ్ మిశ్రీ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆగస్టు 29వ తేదీన మోదీ జపాన్ వెళ్లనున్నట్లు ఆ శాఖ పేర్కొన్నది. జపాన్ ప్రధాని షిగేరు ఇషిబాతో ఆయన మాట్లాడుతారు. 2014లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు 8 సార్లు జపాన్‌కు వెళ్లారు. రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. జపాన్ నుంచి ఆయన నేరుగా చైనాకు వెళ్తారు. విదేశాంగ శాఖ కార్యదర్శి మీడియాతో మిశ్రీ మాట్లాడుతూ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సమావేశాలు జరగనున్నట్లు చెప్పారు. ఆ మీటింగ్‌లకు చెందిన అంశాలను ఫైనలైజ్ చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై అప్‌డేట్స్ ఇస్తామన్నారు. భారత్, జపాన్‌కు క్వాడ్ గ్రూపు దేశాలు కీలకమైనవన్నారు. జపాన్‌లో పర్యటన ముగిసిన తర్వాత చైనీస్ పోర్టు నగరం తియాంజిన్‌కు మోదీ వెళ్తారు. అక్కడ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ ఒకటి వరకు జరిగే షాంఘై సహకార సంస్థ మీటింగ్‌కు హాజరవుతారు.

## సుప్రీం ఆదేశాల ప్రకారం సిట్‌కు సహకరిస్తాం.. క్లారిటీ ఇచ్చిన వంతారా



**న్యూఢిల్లీ-నవభూమి:** రిలయన్స్ ఫౌండేష న్‌కు చెందిన జంతుశాల వంతా రా కీలక విషయాన్ని వెల్లడిం చింది. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ చేపట్టబోయే దర్యాప్తుకు సహకరించనున్నట్లు జంతు సంరక్షణ కేంద్రం వంతారా పేర్కొన్నది. దీనిపై ఆ సంస్థ ఓ ప్రకటన రిలీజ్ చేసింది. విదేశాల నుంచి కానీ, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి జంతువులను సంరక్షణా కేంద్రానికి తీసుకురావడంలో ఉల్లంఘనలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు సిట్‌ను ఏర్పాటు చేసింది. జస్టిస్ పంకజ్ మిథల్, పీబీ వరాలేతో కూడిన ధర్మాసనం.. నలుగురు సభ్యుల సిట్‌ను ఏర్పాటు చేసింది. మాజీ జడ్జీ జే చలమేశ్వర్ ఆ సిట్ బృందానికి అధిపతిగా ఉండనున్నారు. జామ్‌నగర్‌లో ఉన్న జంతుశాల వంతారాపై వచ్చిన ఆరోపణలను దర్యాప్తు చేసేందుకు ఆ సిట్ బృందానికి ఆదేశాలు ఇచ్చారు. మహాదేవి ఏనుగు కేసులో దర్యాప్తు కోసం సిట్‌ను ఏర్పాటు చేశారు.

## బీజేపీ నేత అన్నామలై చేతులమీదుగా మెడల్ అందుకోవడానికి నిరాకరించిన యువకుడు..




**చెన్నై-నవభూమి:** తమిళనాడులో గవర్నర్ చేతుల మీదుగా పట్టా అందుకోవడానికి యువతి నిరాకరించిన విషయం మరువక ముందే మరో ఘటన చోటుచేసుకున్నది. ఈ నెల 13న తిరునల్వేలిలో మనోన్మణియం సుందరనార్ విశ్వవిద్యాలయం 32వ స్నాతకోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి చాన్సలర్ హోదాలో హాజరైన గవర్నర్ ఆర్ ఎన్ రవి.. ఒక్కో విద్యార్థికి డిగ్రీ పట్టా అందజేస్తున్నారు. అయితే ఎంబీఏ విద్యార్థిని జీన్ రాజన్ మాత్రం గవర్నర్ నుంచి పట్టా తీసుకోవడానికి నిరాకరించింది. పక్కన ఉన్న వర్సటీ వీసీ నుంచి సర్టిఫికెట్ స్వకరించిన విషయం తెలిసిందే. తాజాగా బీజేపీ నేత అన్నామలై చేతుల మీదుగా మెడల్ అందుకోవడానికి ఓ ఆటగాడు నిరాకరించాడు. ఇటీవల జరిగిన 51వ రాష్ట్రస్థాయి షూటింగ్ గేమ్స్ జరిగాయి. ఇందులో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీఆర్‌బీ రాజన్ కుమారుడు సూర్య రాజ బాలు పతకం గెలుపొందారు. ఈ అవార్డుల ప్రదానోత్స కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కే. అన్నామలై ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు మెడల్స్ బహూకరించారు. అయితే సూర్య మెడలో అన్నామలై పతకం వేయబోతుండగా పక్కకు తప్పుకున్నాడు. చేతితో దానిని తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

## దోడాలో మెరుపు వరదలు, నలుగురు మృతి.. పలు ఇళ్లు నేలమట్టం



**శ్రీనగర్-నవభూమి:** జమ్మూ కశ్మీర్ అంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంగలు పొంగుతున్నాయి. తావి, రావి వంటి ప్రధాన నదులు ప్రమాద స్థాయికి మించి ప్రవహిస్తున్నాయి. దోడా జిల్లాలో మంగళవారంనాడు మెరుపు వరదల కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. పదికి పైగా ఇళ్లు దెబ్బతిన్నాయి. జమ్మూలోని కథువా, సాంబ, దోడా, జమ్మూ, రాంబాన్, కిష్త్వార్ జిల్లాలతో సహా పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో భారీ వర్షాలు ముంచెత్తుతున్నారు. వాతావరణ ప్రతికూలత దృష్ట్యా జమ్మూ డివిజన్‌లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూసివేశారు.

కొండచరియలు విరిగిపడుతుండటంతో ముందుజాగ్రత్త చర్యగా జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారి వెంబడి రాకపోకలను నిలిపివేశారు. దోదాలోని కీలకమైన రోడ్డు కొట్టుకుపోయింది. తావి నది పొంగి పొర్లుతోంది. పలు నదులు ఇప్పటికే ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్నట్టు అధికారులు తెలిపారు. జమ్మూ ప్రాంతంలో ఫ్లడ్ అలర్ట్ ప్రకటించారు. ప్రజలు నదీ ప్రవాహాలకు, కొండచరియలు విరిగిపడే ప్రదేశాలకు దూరంగా ఉండాలని సూచించారు. కాగా, కథువా జిల్లాలో గత 24 గంటల్లో అత్యధికంగా 155.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దోడాలోని బదెర్వాహ్ 99.9 మిమీ, జమ్మూలో 81.5 మిమీ, కాత్రాలో 68.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందన వాతావరణ శాఖ తెలిపింది. ఎత్తైన ప్రాంతాల్లో క్లౌడ్‌బరస్ట్‌లు, మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీచేశారు. కశ్మీర్‌లోని సదరన్ జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతుండగా, జీలం నదిలో ప్రవాహం పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి ఫ్లడ్ అలర్ట్ ప్రకటించలేదు. సెంట్రల్ కశ్మీర్‌లో చెదురుమదురు వర్షాలు పడుతుండగా, నార్త్ కశ్మీర్‌లో ఓమోస్తరు వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలో జమ్మూకశ్మీర్‌లో పలు నదుల్లో నీటిమట్టం పెరుగుతుండటంతో ప్రభుత్వ యంత్రాంగం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. హెల్ప్‌లైన్ మెంబర్లను జారీ చేసింది.

## కాంగ్రెస్ వ్యక్తిగానే జన్మించా.. కాంగ్రెస్ వ్యక్తిగానే మరణిస్తా

**బెంగళూరు-నవభూమి:** అసెంబ్లీలో ఒక చర్చ సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రార్థనా గీతాన్ని ఆలపించడం చర్చనీయాంశం కావడంతో కర్ణాటక డిప్యూటీ ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తాజాగా స్పందించారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రార్థనా గీతం ఆలాపనపై కాంగ్రెస్ నేతలు, విపక్ష 'ఇండియా' కూటమి పార్టీల మనోభావాలను గాయపరిచి ఉంటే తాను క్షమాపణ చెప్పడానికి సిద్ధమని అన్నారు. మంగళవారంనాడిక్కడ మీడియాతో డీకే శివకుమార్ మాట్లాడుతూ, బీజేపీని విమర్శించేందుకు తాను ఆ పాట పాడానని వివరణ ఇచ్చారు. అయితే కొందరు రాజకీయ ప్రయోజనాలతో గందరగోళం సృష్టించాలని చూస్తున్నారని చెప్పారు. ఎవరి మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశం తనకు లేదని అన్నారు. అలా ఎవరైనా అనుకుంటే క్షమాపణలు చెబుతానని చెప్పారు. 'నేను తప్పు చేశానని అనుకోవడం లేదు. తప్పు చేశానని ఎవరైనా అనుకుంటే ఇప్పటికీ క్షమాపణ చెప్పేందుకు నేను సిద్ధమే' అని అన్నారు. గాంధీ కుటుంబం, కాంగ్రెస్‌పై తనకు తిరుగులేని నిబద్ధత ఉందని, తన నిబద్ధతను ఎవరూ ప్రశ్నించలేరని డీకే స్పష్టం చేశారు. 'గాంధీ కుటుంబం నాకు దైవం. కాంగ్రెస్ వ్యక్తిగానే పుట్టాను. కాంగ్రెస్ వ్యక్తిగానే మరణిస్తాను' అని చెప్పారు.

# గో సంరక్షణ, గ్రామీణాభివృద్ధి కోసం చేతులు కలిపిన పతంజలి, యూపీ గోసేవా కమిషన్..



**లక్నో-నవభూమి:** గో సంరక్షణ, గో ఆధారిత గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికి ఉత్తర ప్రదేశ్ గో సేవా కమిషన్, ప్రముఖ ఆయుర్వేద సంస్థ పతంజలి చేతులు కలిపాయి. ముఖ్యంగా కమిషన్ ఛైర్మన్ శ్యామ్ బిహారీ గుప్తా, యోగా గురువు బాబా రాందేవ్, పతంజలి సహ వ్యవస్థాపకుడు ఆచార్య బాలకృష్ణల మధ్య హరిద్వార్‌లో జరిగిన చర్చ తర్వాత ఒప్పందం కుదిరిందని అధికారులు తెలిపారు. ఈ కీలక సహకారం ద్వారా గోవుల సంరక్షణకు ఆర్థికంగా తోడ్పడటంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కొత్త పరిశ్రమలను స్థాపించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఒప్పందం గోవుల ప్రాధాన్యతను పెంచడానికి, గో ఆధారిత ఉత్పత్తులకు మార్కెట్‌ను సృష్టించడానికి ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని నిపుణులు భావిస్తున్నారు. గ్రామాభివృద్ధికి ఆవు ఆధారం అని చెప్పే ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఆ పథకాన్ని ఆమోదించారు. ఈ భాగస్వామ్యంలో పతంజలి ఆయుర్వేద్ తన సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఉత్పత్తి అభివృద్ధిలో ఉన్న నైపుణ్యాన్ని యూపీ గో సేవా కమిషన్‌కు అందిస్తుంది. ముఖ్యంగా ఆవు పేడ (గోబర్), ఆవు మూత్రం (గోమూత్రం) ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడంలో ఇరు సంస్థలు కలిసి పని చేయనున్నాయి. ఈ పథకంలో భాగంగా ఉత్తర ప్రదేశ్‌లోని 75 జిల్లాల్లో ప్రతి జిల్లాలో రెండు నుంచి 10 గోసంరక్షణా కేంద్రాలను పెద్ద మోడల్ కేంద్రాలుగా ఏర్పాటు చేస్తారు. ఇవి పరిరక్షణ కేంద్రాలుగా మాత్రమే కాకుండా గ్రామీణ పరిశ్రమ కేంద్రాలుగా కూడా పని చేస్తాయి. ముఖ్యంగా పంచగవ్య ఉత్పత్తి, బయోగ్యాస్‌ను ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. పశువుల స్వేచ్ఛా కదలికలను అనుమతించడానికి ఓపెన్ షెడ్‌లు, కంచెలు మరియు భద్రతా ఏర్పాట్లు మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తారు. ఈ కార్యక్రమం వల్ల గ్రామీణ స్థాయిలో ఉద్యోగాలను కూడా విడుదల చేసే అవకాశం ఉంది. ఆవు మూత్రం సేకరణ, అమ్మకంతో గ్రామస్థులకు 50 శాతం కమిషన్ ఇచ్చేలా కూడా ఏర్పాట్లు చేస్తోంది. శిక్షణ, నాణ్యత తనిఖీ, సూత్రీకరణ, ధ్రువీకరణ, లైసెన్సింగ్ వంటి వాటన్నింటినీ పతంజలి చూసుకుంటుంది. కార్యకలాపాల ఆధునీకరణ కోసం జియో ఫెన్సింగ్, ఆవు ట్యాగింగ్, ఫొటో మ్యాపింగ్, మేత జాబితా ట్రాకింగ్ వంటి సాంకేతికతలను ఆశ్రయాల్లో ఉపయోగించనున్నారు.


### అల్లుడి అరాచకాల నుంచి కుమార్తెను రక్షించాలని చూస్తే..

# ఎంత ఘోరం జరిగిపోయింది?



**ఘజియాబాద్-నవభూమి:** అప్పులు చేసి మరీ బిడ్డ పెళ్లి చేసిచ్చాడు. కుమార్తెకు నచ్చిన ఓ అయ్య చేతిలో పెట్టి తన బాధ్యత తీరిందను కున్నాడు. కానీ అప్పుడే అసలు కష్టం మొదలైంది. బిడ్డనిచ్చిన అల్లుడు పచ్చి తాగుబోతు. రోజూ తాగొచ్చి కుమార్తెను కొట్టేవాడు. ముమ్ముందు మారుతాడులే అనుకున్నారు. కుమార్తెకు నచ్చజెప్పారు. ఇలా 8 ఏళ్లుగా అతడితో కాపురం చేయిస్తూనే ఉన్నారు. కానీ ఇటీవలే భర్త వేధింపులు భరించలేకపోయిన ఆ మహిళ పుట్టింటికి వచ్చేసింది. చావనైనా చస్తాను కానీ ఏం జరిగినా భర్త వద్దకు వెళ్లనని తెగేసి చెప్పింది. అంతేకాకుండా రోజూ తాను అనుభవిస్తున్న బాధలు, భర్త పెడుతున్న హింస గురించి తల్లిదండ్రులకు వివరించింది. అదంతా విన్న తల్లిదండ్రుల గుండె తరుక్కుపోయింది. తాగుబోతని తెలిసినా.. మరీ ఇంతలా వేధిస్తున్నాడని గుర్తించలేకపోయా మంటూ బావురుమన్నారు. ఇక నిన్ను అత్తింటికి పంపమని.. కలో గంజో మనమే కలిసి తాగుదామంటూ భరోసా ఇచ్చారు. కానీ ఆమె భర్త మాత్రం భార్య కోసం అత్తగారింటికి వచ్చాడు. మామతో మాట్లాడుతూ.. నీ కుమార్తెను పంపమన్నాడు. కానీ ఆ కన్నతండ్రి ఒప్పుకోలేదు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన అల్లుడు వెంట తెచ్చుకున్న పెట్రోల్ అతడిపై పోసి నిప్పంటించేశాడు. ఈక్రమంలోనే అతడు సజీవ దహనం కాగా.. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ దారుణం ఎక్కడ జరిగిందంటే..? ఢిల్లీకి చెందిన 51 ఏళ్ల రణ్‌వీర్ సింగ్ ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అయితే ఈయనకు కుమార్తె నిష ఉండగా.. 8 ఏళ్ల క్రితం ఘజియాబాద్‌కు చెందిన సందీప్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహం జరిపించారు. మొదట్లో వీరి కాపురం బాగానే సాగినా సందీప్ పచ్చి తాగుబోతని కాస్త ఆలస్యంగా తెలిసింది. అదే విషయాన్ని నిష తన తల్లిదండ్రులకు చెప్పగా.. మారుతాడులే అని నచ్చజెప్పారు. మొదట్లో తాగొచ్చి చప్పుడు చేయకుండా పడుకునే సందీప్.. రోజులు గడుస్తున్నా కొద్దీ భార్యపై వేధింపులకు పాల్పడడం మొదలు పెట్టాడు. అసలే అప్పు చేసి తండ్రి పెళ్లి చేశాడని.. వారిని బాధ పెట్టకూడదనే ఉద్దేశంతో నిష అవన్నీ భరిస్తూ వచ్చింది. 8 సంవత్సరాలుగా భర్త ఏం చేసినా చూసీచూడనట్లుగా వ్యవహరిస్తోంది. అంయితే ఇటీవల సందీప్ వేధింపులు మరింత ఎక్కువయ్యాయి. రోజూ తాగొచ్చి తిట్టడం, కొట్టడం, డబ్బులు లాక్కోవడం, చంపేస్తానని బెదిరించడం చేసేవాడు. ఇక అతడితో విసిగిపోయిన నిష.. ఆగస్టు 15వ తేదీన అతడితో గొడవ పడి పుట్టింటికి వచ్చేసింది. భర్త అసలు స్వరూపం గురించి తల్లిదండ్రులకు వివరించింది. రోజూ తనను దారుణంగా హింసిస్తున్నాడని చెప్పి కన్నీటి పర్యంతం అయింది. కుమార్తె కష్టాలు విన్న తండ్రి రణ్‌వీర్ సింగ్ గుండె తరుక్కుపోయింది. బిడ్డ జీవితం బాగుంటుందని భావించి.. పెద్ద మొత్తంలో అప్పులు చేసి మరీ పెళ్లి చేస్తే అల్లుడు ఇలా చేస్తున్నాడేంటంటని కన్నీటిపర్యంతం అయ్యాడు. ఏదేమైనా ఇక బిడ్డను అతడితో పంపకూడదని నిర్ణయించుకున్నాడు. తాను సంపాదించే కొంత మొత్తంతోనే బిడ్డను సాకాలనుకున్నాడు. అది విషయం భార్య, కుమార్తె నిషకు చెప్పాడు. కానీ ఆగస్టు 16వ తేదీ రోజు అల్లుడు సందీప్ వారింటికి వచ్చాడు. నిషను పంపమంటూ రణ్‌వీర్‌తో గొడవ పడ్డాడు. కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ తాను పంపనని.. చెప్పాడు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన సందీప్ తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ తీసి మామ రణ్‌వీర్‌పై పోశాడు. ఆపై నిప్పంటించేశాడు. ఆపై అక్కడి నుంచి పారిపోయాడు. విషయం గుర్తించిన నిష వెంటనే మంటలు ఆర్పే ప్రయత్నం చేసింది. స్థానికులందరినీ పిలవగా మంటలు ఆర్పి.. రణ్‌వీర్‌ను లాల్ బహదూర్ శాస్త్రి ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం సఫ్దర్ జంగ్ ఆస్పత్రికి పంపించారు. మరోవైపు కుమార్తె నిష పోలీసులకు సమాచారం అందించింది. దక్షిణ అమెరికాను వణికించిన భూకంపంఇలా పోలీసులు హుటాహుటిన రంగంలోకి దిగగా.. కేసు నమోదు చేసుకున్నారు. రణ్‌వీర్ సింగ్ నుంచి వాంగ్మూలం తీసుకోగా అల్లుడు చేసిన అరాచకం గురించి వివరించాడు. కానీ తీవ్ర గాయాలపాలైన రణ్‌వీర్ చికిత్స పొందుతూ.. ఆగస్టు 24వ తేదీన ప్రాణాలు కోల్పోయాడు. ఈక్రమంలోనే పోలీసులు సందీప్‌ను పట్టుకునేందుకు ప్రయత్నాలు చేశారు. కానీ వీరికి దొరక్కుండా ఉండాలని ఫోన్ పగులగొట్టి మరీ తప్పించుకు తిరిగాడు. సీక్రెట్ ఇన్ఫార్మర్ల ద్వారా పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. ముందు నుంచే సందీప్ పిచ్చిగా ప్రవర్తించేవాడని గుర్తించారు. ఈ ఘటనకు ముందు కన్నతల్లినే చంపేందుకు ప్రయత్నించాడని గుర్తించారు. ముఖ్యంగా తల్లి కిచెన్‌లో ఉండగా.. గ్యాస్ సిలిండర్ పేల్చడానికి ప్రయత్నించాడని, అతడిలో హింసాత్మక ప్రవృత్తి ఎక్కువగా ఉందని వివరించారు. చూడాలి మరి మామను చంపినందుకు న్యాయస్థానం ఇతడికి ఎలాంటి శిక్ష వేస్తుందనేది.

## భారతీయులకు శుభవార్త చెప్పిన రష్యా.. వీసా నిబంధనల్లో భారీగా మార్పులు




**మాస్కో-నవభూమి:** టారిఫ్‌ల పెంపు, వలస దారుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ.. ట్రంప్ ప్రపంచ దేశాలను భయపెడుతున్నారు. ఈ ప్రభావం భారతీయుల మీద కూడా బాగానే పడుతుంది. అమెరికాతో పాటు పలు దేశాలు వలస నియమాలను కఠినతరం చేస్తున్న వేళ రష్యా మాత్రం ఇండియన్స్‌కు భారీ శుభవార్త చెప్పింది. భారతీయులకు మద్దతిచ్చేలా వీసా నిబంధనలు మార్చింది. రష్యా కంపెనీలు పలు విభాగాల్లో భారతీయులను నియమించుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఫలితంగా రష్యాలో భారతీయ కార్మికులకు భారీగా డిమాండ్ పెరుగుతోంది. దీని గురించి రష్యాలోని భారత రాయబారి వినయ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. పాస్‌పోర్టులను పొడిగించే కాన్సులర్ సేవలను విస్తరిస్తున్నట్లు వినయ్ తెలిపారు. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు వలసలపై కఠిన ఆంక్షలు విధిస్తున్న వేళ.. రష్యా అందుకు భిన్నంగా భారతీయులకు ఊతమిచ్చేలా చర్యలు తీసుకోవడం గమనార్హం. అధికారిక లెక్కల ప్రకారం.. రష్యాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మిక కొరతను తీర్చడానికి ఈ ఏడాది చివరి కల్లా సుమారు 10 లక్షల మంది నిపుణులైన భారత కార్మికులను తీసుకోవాలని మాస్కో వర్గాలు భావిస్తున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. రష్యాలోని పలు ప్రముఖ కంపెనీల్లో ఎలక్ట్రానిక్స్, మెషినరీ విభాగాలు సిబ్బంది కొరతతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయి. దీంతో కంపెనీలు పెద్ద మొత్తంలో భారతీయులను నియమించుకునేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఇప్పటికే పెద్ద సంఖ్యలో భారతీయులు రష్యాకు వచ్చారు. మాస్కోకు భారతీయ వలసలు పెరుగుతున్న నేపథ్యంలో.. రాయబార కార్యాలయం తన సేవల్ని మరింత విస్తరించేందుకు తగు చర్యలు తీసుకుంటుంది. పాస్‌పోర్టులు అప్‌డేట్, అప్రూవల్ వంటి సేవలను వేగవంతం చేసేందుకు యత్నిస్తోంది. ఇక గత కొన్నాళ్లుగా విద్య, ఉద్యోగా అవకాశాల నిమిత్తం రష్యా వెళ్తున్న భారతీయ విద్యార్థులు, నిపుణులు, లేబర్ సంఖ్య భారీగా పెరుగుతోంది. దీనిపై రష్యాలోని భారత రాయబార కార్యాలయం ఓ నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం రష్యాలో సుమారు 14 వేల మంది భారతీయులు ఉన్నారు. వీరితో పాటుగా భారతీయ మూలాలున్న 1500 మంది ఆఫ్ఘన్ పౌరులు కూడా ప్రస్తుతం రష్యాలో నివసిస్తున్నారు. వీరిలో సుమారు 4,500 మంది ఇండియన్ స్టూడెంట్స్ మెడికల్ అండ్ టెక్నాలజీ రంగాల్లో విద్యను అభ్యసిస్తున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నారు. మిగిలిన వారు వేర్వేరు రంగాల్లో విద్య, ఉపాధి అవకాశాలు పొందుతున్నారు.

## పదవులపై ఉన్న శ్రద్ధ.. ప్రాజెక్టులపై లేదు



**బళ్లారి(బెంగళూరు)-నవభూమి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయాలపై, పదవులను కాపాడుకోవడంపై ఉన్న ఆసక్తి రైతులపై కానీ, ప్రాజెక్టులపై కానీ లేదని ప్రతిపక్షనాయకులు అశోక్ మండిపడ్డారు. సోమవారం తుంగభద్ర డ్యామ్‌ను బీజేపీ నాయకుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా అశోక్ మీడియాతో మాట్లాడుతూ సీఎం సిద్దరామయ్యకు పదవిని కాపాడుకునేందుకే సమయం సరిపోలేదని, రైతుల బాగోగులు మరిచే పోయారన్నారు. దీనికి ప్రధాన ఉదాహరణ టీబీ డ్యాం పరిస్థితేనన్నారు. గతేడాది క్రస్ట్‌గేటు కొట్టుకుపోయి రైతులు ఎంతో ఆందోళనకు గురయ్యారని, ప్రబుత్వం అప్పుడు హడావుడి చేసిందే కానీ తర్వాత డ్యామ్ భద్రతపై దృష్టి పెట్టింది లేదన్నారు. ఎందరో రైతులకు జీవనాడి అయిన తుంగభద్రను విస్మరిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అన్ని గేట్లను మార్చి డ్యామ్‌ను కాపాడాలన్నారు. నవంబర్‌లో రాష్ట్ర రాజకీయాలు మారనున్నాయని, సీఎం దిగిపోవచ్చున్నారు. పదవులు కాపాడుకునేందుకు అధికార పార్టీ నాయకులు తాపత్రపడుతున్నారే కానీ తుంగభద్ర డ్యాం గురించి, రైతుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. తుంగభద్ర డ్యాం భద్రతపై దృష్టి పెట్టకపోతే కర్నాటక, ఆంధ్ర రెండు రాష్ట్రాల రైతులూ నష్టపోక తప్పదన్నారు. ఇప్పటికి అధికారుల లెక్కల ప్రకారం 140 టీఎంసీల నీరు నదికి వెళ్లాయని, దీని వల్ల ఎవరికి నష్టం అని అన్నారు.

### ఆడాళ్లా మజాకా: ఆర్థిక వృద్ధికి వెన్నెముకగా మహిళలు,


# 6 ఏళ్లలోనే 40.3%కి దూసుకెళ్లిన వృద్ధి



**న్యూఢిల్లీ-నవభూమి:** రోజురోజుకూ దేశ ఆర్థిక వృద్ధిలో మహిళ భాగస్వామ్యం కూడా పెరుగుతూ వస్తోంది. ఒకప్పుడు కేవలం వంటింటికి మాత్రమే పరిమితిమైన స్త్రీలు ఇప్పుడు.. ఇంటి పనులతో పాటు వ్యాపారాలు, ఉద్యోగ పనులను కూడా చక్కబెడుతున్నారు. పురుషులకు ఏమాత్రం తీసిపోకుండా గట్టిగా సంపాదిస్తున్నారు. గత ఆరు సంవత్సరాల్లోనే మహిళా కార్మిక శక్తి భాగస్వామ్యం దాదాపు రెట్టింపు అయిందని ఉపాధి మంత్రిత్వ శాఖ సోమవారం రోజు వెల్లడించింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. 2017-18 ఆర్థిక సంవత్సరంలో కేవలం 22 శాతంగా ఉన్న మహిళా ఉపాధి రేటు 2023-24 నాటికి 40.3 శాతానికి చేరుకుంది. ఈ అద్భుతమైన వృద్ధి దేశాభివృద్ధిలో మహిళలు పోషిస్తున్న కీలక పాత్రకు స్పష్టమైన నిదర్శనంగా నిలుస్తోంది. పెరుగుదల గ్రామీణ ప్రాంతాల్లో మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా గ్రామీణ మహిళా ఉపాధి రేటు 24 శాతం నుంచి 44.9 శాతానికి చేరుకుంది. దీనికి కారణం వ్యవసాయ రంగం నుంచి వివిధ రకాల చిన్న పరిశ్రమలు, సర్వీస్ సెక్టార్‌లోకి మహిళలు అడుగు పెట్టడం. పట్టణ ప్రాంతాల్లో ఈ వృద్ధి కొంత నెమ్మదిగా ఉన్నప్పటికీ.. అది కూడా ఆశాజనకంగానే ఉంది. పట్టణ ప్రాంతాల్లో మహిళా కార్మిక శక్తి భాగస్వామ్యం 2017-18లో 17.5 శాతం ఉండగా.. 2023-24 నాటికి ఇది 29.5 శాతానికి చేరింది. మలబద్ధకానికి న్యూట్రిషనిస్ట్ చెప్పిన మూడు చిట్కాలు, ఏ ఒక్కటి పాటించినా పొట్ట మొత్తం క్లీన్ అయ్యి మలవిసర్జన సాఫీగా జరుగుతుంది

అలాగే మహిళా గ్రాడ్యుయేట్ల ఉద్యోగ సామర్థ్యం కూడా 2013లో 42 శాతం మాత్రమే ఉండగా.. 2024లో 47.53 శాతానికి పెరిగింది. పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్య, అంతకంటే ఎక్కువ చదువుకున్న మహిళల్లో ఉపాధి రేటు 2017-18లో 34.5 శాతం ఉండగా.. 2023-24లో 40 శాతానికి పెరిగినట్లు తెలిపింది. ఇండియా స్కిల్స్ రిపోర్టు 2025 ప్రకారం.. 2024లో 51.2 శాతంగా ఉన్న భారతీయ గ్రాడ్యుయేట్లలో దాదాపు 55 శాతం మంది ప్రపంచవ్యాప్తంగా ఉపాధి పొందుతున్నట్లు వివరించింది. అంతేకాకుండా జీతాల డేటా అధికారిక రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని మరింత హైలెట్ చేసింది. గత ఏడు సంవత్సరాల్లో 1.56 కోట్ల మంది మహిళలు అధికారిక శ్రామిక శక్తిలో చేరారు. అలాగే ఈ-శ్రమ్ ఆగస్టు నాటికి 16.69 కోట్లకు పైగా అసంఘటిత మహిళల కార్మికుల రిజిస్ట్రేషన్లు నమోదు చేసినట్లు ఉపాధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అయితే మహిళల ఆర్థిక వృద్ధి రేటు పెరగడానికి చాలానే కారణాలు ఉన్నాయని కూడా తెలిపింది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పలు పథకాలు, కార్యక్రమాలు మహిళా సాధికారతకు దోహదపడ్డట్లు పేర్కొంది. ఉదాహరణకు ముద్రా యోజన, స్టాండ్-అప్ ఇండియా వంటి పథకాల ద్వారా మహిళలు చిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు ఆర్థిక సహాయం అందిందని వివరించింది. అలాగే జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ద్వారా స్వయం సహాయక బృందాలను ప్రోత్సహించడం కూడా గ్రామీణ ప్రాంతాల్లో మహిళా ఉపాధికి కొత్త ఊపిరిని ఇచ్చినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

## ఆసుపత్రి నిర్మాణ కుంభకోణం: మాజీ మంత్రి నివాసంపై ఈడీ దాడులు





**న్యూఢిల్లీ-నవభూమి:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఆసుపత్రి నిర్మాణ కుంభకోణానికి సంబంధించి ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు, మాజీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మంగళవారం రోజు ఉదయం సోదాలు నిర్వహించింది. మాజీ మంత్రి నివాసం సహా మొత్తంగా 13 చోట్ల ఏకకాలంలో తనిఖీలు చేపట్టింది. ఈ ఏడాది జూన్ ప్రారంభంలో ఆసుపత్రి నిర్మాణ ప్రాజెక్టుల్లో జాప్యానికి సబంధించిన కుంభకోణంలో ఢిల్లీ మాజీ ఆరోగ్య మంత్రులు సౌరభ్ భరద్వాజ్, సత్యేంద్ర జైన్‌లపై అవినీతి నిరోధక చట్టం కింద ఏసీబీ దర్యాప్తు నిర్వహించడానికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చింది. ఈక్రమంలోనే ఈడీ దాడులు చేసింది. గతేడాది ఆగస్టు నెలలో బీజేపీకి చెందిన విజేందర్ గుప్తా చేసిన ఫిర్యాదు మేరకు ఈ విచారణ ప్రారంభం అయింది. అప్పటి ఆరోగ్య మంత్రులు భరద్వాజ్, సత్యేంద్ర జైన్‌ల సహకారంతోనే ఢిల్లీ ప్రభుత్వ ఆరోగ్య శాఖలో అవినీతి జరిగిందని గుప్తా ఆరోపించారు. ఈక్రమంలోనే మే 6వ తేదీన ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా ఈ విచారణకు సిఫార్సు చేయగా.. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. అలా ఢిల్లీ ఆసుపత్రుల నిర్మాణ కుంభకోణంలో మాజీ ఆరోగ్య మంత్రులు సౌరభ్ భరద్వాజ్, సత్యేంద్ర జైన్‌లపై విచారణకు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి అధికారం లభించింది. ఈ ప్రాజెక్టులో జరిగిన ఆర్థిక అక్రమాలను ఏసీబీ ప్రాథమిక విచారణలోనే గుర్తించింది. ముఖ్యంగా ప్రాజెక్టు వ్యయం పెరగడం, నిర్మాణ పనులు ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేయడం, నిధులను దుర్వినియోగం చేయడం వంటివి జరిగినట్లు తెలిపింది. ఈ చర్యలు ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టాన్ని కలిగించాయని పేర్కొంది. అయితే ఆప్ ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. ప్రాజెక్టు ఆలస్యం కావడం అనేది సాధారణ ప్రక్రియ అని.. దానిని అవినీతికి ఆయుధంగా వాడుకుంటున్నారని ఆప్ ఆరోపించింది. ముఖ్యంగా సౌరభ్ భరద్వాజ్ ఈ ఆరోపణలపై స్పందిస్తూ.. ఈ చర్య పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనదని, బీజేపీ కేంద్ర ఏజెన్సీలను తమ రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. అయితే ఈ దాడుల వెనుక పటిష్టమైన ఆధారాలు ఉన్నాయని, ఆసుపత్రుల నిర్మాణంలో జరిగిన అక్రమాలను వెలికితీయడమే తమ లక్ష్యమని ఈడీ అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా సౌరభ్ భరద్వాజ్ ఇంటితో పాటు ఈ కేసులో అనుమానితులుగా ఉన్న ఇతరుల కార్యాలయాలు, నివాసాలపై కూడా ఈడీ తాజాగా తనిఖీలు చేసింది. మొత్తంగా 13 ప్రాంతాల్లో సోదాలు చేయగా.. కీలక పత్రాలు, డిజిటల్ ఆధారాలు, బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన వివరాలను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ సాక్ష్యాల ఆధారంగా మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద దర్యాప్తును వేగవంతం చేయాలని ఈడీ నిర్ణయించింది.

## దంపతులపై అనుమానం.. ఆపి తనిఖీ చేయగా షాకింగ్ సీన్..



చెన్నై-నవభూమి: అక్రమ వ్యాపారానికి విమానాశ్రయాలు అడ్డాలుగా మారుతున్నాయి. కొందరు నేరస్థులు నిషేధిత వస్తువులను ఎంతో తెలివిగా తరలిస్తూ చివరకు పోలీసులకు పట్టుబడుతున్నారు. ఇంకొందరు ఎలాగైనా పోలీసుల కంట పడకూడదనే ఉద్దేశంతో పకడ్బందీ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కొందరు డ్రగ్స్, బంగారం, వివిధ రకాల జంతువులను విచిత్రమైన పద్ధతుల్లో తరలించడం చూస్తుంటాం. తాజాగా, ఓ జంట బంగారం తీసుకొచ్చిన తీరు చూసి అంతా అవాక్కవుతున్నారు. అలాగే ఓ నైజీరియన్ మహిళ నుంచి భారీగా కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. చెన్నై ఎయిర్‌పోర్టులో చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే..

చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయంలోఈ ఘటన చోటు చేసుకుంది. కౌలాలంపూర్ నుంచి చైన్నై వచ్చిన ప్రయాణికులు ఎయిర్‌పోర్టులో బయటికి వెళ్లే క్రమంలో ఓ జంటను చూడగానే అధికారులకు అనుమానం కలిగింది. దీంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ క్రమంలో వారి సమాధానాలు విని అనుమానం మరింత బలపడింది. చివరకు మొత్తం చెక్ చేయగా షాకింగ్ దృశ్యం కనిపించి. ఆ దంపతులు తమ చెప్పులు, శరీరంలో బంగారం దాచినట్లు గుర్తించారు. దాని విలువ కోటి రూపాయలకు పైగానే ఉంటుందని తెలుస్తోంది. బంగారాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు.. సదరు దంపతులపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.ఎయిర్‌పోర్ట్ అధికారులు భారీగా కొకైన్‌ను సీజ్ చేశారు. ఏఐయూ, ఎన్‌సీబీ సంయుక్తంగా చేపట్టిన ఈ ఆపరేషన్‌లో మొత్తం 2 కిలో... కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఖతార్ రాజధాని దోహా నుంచి చైన్నై వచ్చిన విమానంలో ప్రయాణి... కులను తనిఖీ చేస్తుండగా.. అధికారులకు ఓ నైజీరియన్...



## యుద్ధం సశేషం - అమెరికా-రష్యా సంబంధాల కొత్త మలుపు

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య అలాస్కాలో జరిగిన భేటీతో అంతర్జాతీయ రాజకీయ వేదిక కదిలిపోయింది. ఒకప్పుడు రష్యా చక్రవర్తుల ఆధీనంలో ఉన్న అలాస్కా తరువాత అమెరికా అధీనంలోకి వెళ్లింది. ఇప్పుడు అదే భూభాగం రెండు శక్తుల నాయకుల చారిత్రాత్మక భేటీకి వేదిక కావడం విశేషం. ఈ సమావేశం కేవలం రెండు దేశాలకే కాకుండా ఉక్రెయిన్, యూరప్, చైనా తదితర శక్తులకు కూడా భవిష్యత్ మార్గదర్శకం అవుతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

ఈ భేటీని ట్రంప్ అమెరికాలోని భౌగోళిక, చారిత్రక, వ్యూహాత్మక ప్రాధాన్యంతో ఎంపిక చేశారని కొందరు విశ్లేషకులు చెబుతున్నారు. మరికొందరు మాత్రం పుతిన్ తన దేశ సరిహద్దులకు ఎక్కువ దూరం వెళ్లకుండా ఉండాలని పట్టుబట్టిన కారణంగానే ఈ వేదిక ఎంపికైందని అంటున్నారు. ఏది నిజమైనా, ఈ రెండు వాదనల్లోనూ కొంత వాస్తవం ఉంది.పుతిన్ రాక సందర్భంగా అమెరికా వైమానిక దళం నాలుగు ఎఫ్5 యుద్ధ విమానాలు, ఒక బీ2 బాంబర్‌ను గగనతలంలో విన్యాసాలు చేయించింది. ఇవి భయపెట్టే ఉద్దేశంతో కాకుండా గౌరవసూచక ప్రదర్శన మాత్రమేనని వైట్‌హౌస్ వివరణ ఇచ్చినా, ప్రపంచమంతటా చర్చలు జోరందుకున్నాయి. ట్రంప్ ఒకవైపు పుతిన్‌ను ఎర్రతివాచీతో ఆహ్వానిస్తూనే, మరోవైపు శక్తి ప్రదర్శన చేయడం తన ప్రత్యేక శైలి అని అమెరికా మీడియా రాసుకొచ్చింది.

కొద్ది నెలల క్రితం వరకూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని అవమానించి సమావేశం నుండి పంపివేసిన ట్రంప్, ఇప్పుడు అతనిని ఆలింగనం చేసుకోవడం అంతర్జాతీయ వేదికపై పెద్ద చర్చనీయాంశమైంది. అప్పట్లో ఆయన ధారణ, దుస్తులపై విమర్శలు చేసిన పాత్రికేయుడి మాటలను సమర్థించిన ట్రంప్ ఇప్పుడు జెలెన్‌స్కీకి ప్రశంసలు కురిపించడం వ్యూహాత్మక అవసరమేనని నిపుణులు విశ్లేషిస్తున్నారు.ఇది యూరప్ నాయకులలో అనుమానాలకు తావిచ్చింది. పుతిన్‌తో సఖ్యత కోసం ట్రంప్ జెలెన్‌స్కీని త్యజించే అవకాశముందేమోనని వారు భయపడుతున్నారు. అందుకే జి-7 దేశాల నాయకులు కూడా ఈ సమావేశానికి పరుగెత్తుకొచ్చారు.పుతిన్ ఇప్పటికే స్పష్టంగా చెప్పాడు తన డిమాండ్లు, ముఖ్యంగా ఉక్రెయిన్ భూభాగాలపై హక్కులను అంగీకరిస్తేనే శాంతి ఒప్పందం కుదురుతుందని. ట్రంప్‌కు కూడా ఈ ప్రతిపాదన ఇంపుగా అనిపించినట్టు అంతర్గత సమాచారం చెబుతోంది. అయితే యూరప్ దేశాలు మాత్రం కాల్పుల విరమణ జరగకపోతే ఏ ఒప్పందానికీ విలువ ఉండదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాయి.ట్రంప్ ఒకవైపు యుద్ధాన్ని ఆపడానికి మధ్యవర్తిగా కనిపించాలనుకుంటున్నా, మరోవైపు పుతిన్‌కి అనుకూలంగా మాట్లాడుతున్నట్టుగా యూరప్ నేతలు భావిస్తున్నారు. అలాస్కా భేటీ సమయంలో యూరప్ నాయకులను నలభై నిమిషాలపాటు నిరీక్షింపజేసి పుతిన్‌తో టెలిఫోన్‌లో మాట్లాడటం కూడా వారిని అసహనానికి గురిచేసింది.రష్యాపై కఠినమైన ఆంక్షలు విధించడానికి అమెరికా ముందుండగా, ట్రంప్ అధికారంలోకి రాగానే ఈ ఆంక్షలను వ్యూహాత్మక పద్ధతిలో వినియోగించాలనుకుంటున్నాడు. యూరప్ మిత్రదేశాలను కూడా ఆర్థికంగా ఒత్తిడి చేస్తూ రష్యాపై ప్రభావం చూపించాలనే యత్నం చేస్తున్నాడు. అయితే ఈ విధానం ఎంతవరకు ఫలిస్తుందో స్పష్టంగా చెప్పలేం. ఎందుకంటే రష్యా చైనా వంటి మిత్రదేశాలతో వాణిజ్య సంబంధాలను బలపరచుకుంటూ ఆంక్షల ప్రభావాన్ని తగ్గించుకుంటోంది.పుతిన్ మరియు ట్రంప్ వ్యక్తిగతంగా స్నేహపూర్వక వాతావరణం కలిగించుకోవాలనుకుంటున్నప్పటికీ, జియోపాలిటిక్స్ వాస్తవాలు వారిని దూరంగా ఉంచుతున్నాయి. అమెరికా గ్లోబల్ సూపర్‌పవర్‌గా కొనసాగాలంటే రష్యా విస్తరణవాదాన్ని అడ్డుకోవాల్సిందే. మరోవైపు పుతిన్ తన ఆధిపత్యాన్ని ప్రపంచానికి చాటుకోవాలనుకుంటున్నాడు. ఈ పరిస్థితుల్లో వారి సంబంధాలు "స్నేహంసంఘర్షణ" మిశ్రమంగానే సాగుతాయని విశ్లేషకుల అభిప్రాయం.ఉక్రెయిన్ ప్రస్తుతం ఈ శక్తి పోరాటంలో బలహీనమైన పాత్రధారి. ఒకవైపు అమెరికా, యూరప్ మద్దతుతో యుద్ధాన్ని కొనసాగించడానికి ప్రయత్నిస్తుండగా, మరోవైపు పుతిన్ నిరంతరం ఒత్తిడి తెస్తున్నాడు. జెలెన్‌స్కీ భవిష్యత్తు కూడా ఈ రెండు శక్తుల వ్యూహాలపైనే ఆధారపడి ఉంది.యూరప్ దేశాలకు ఈ యుద్ధం కేవలం భౌగోళిక రాజకీయ సమస్య మాత్రమే కాదు.

ఇది వారి భద్రతా, ఆర్థిక ప్రయోజనాలను నేరుగా ప్రభావితం చేస్తోంది. రష్యా నుంచి ఇంధన సరఫరాలపై ఆధారపడే యూరప్, ఒకవైపు రష్యాపై ఆంక్షలు విధిస్తూ, మరోవైపు తమ ఆర్థిక స్థిరత్వం కాపాడుకోవడంలో తంటాలు పడుతోంది.అలాస్కా సమావేశం తాత్కాలికంగా శాంతి సంకేతాలు పంపినట్టే కనిపించినా, వాస్తవానికి యుద్ధం ఇంకా సశేషంగానే ఉంది.

ట్రంప్ ప్రయత్నాలు యుద్ధాన్ని పూర్తిగా ఆపగలవా? లేక పుతిన్ వ్యూహాత్మక పట్టుదల కొనసాగుతుందా? అనే ప్రశ్నలకు సమాధానాలు రానున్న నెలల్లో లభిస్తాయి. కానీ ఒక విషయం మాత్రం ఖాయం ఉక్రెయిన్ యుద్ధం ఇకపై కేవలం రష్యాఉక్రెయిన్ సమస్య కాదు. ఇది అమెరికా, యూరప్, చైనా తదితర శక్తులన్నింటినీ ప్రభావితం చేసే ప్రపంచస్థాయి సంక్షోభంగా మారింది.

# బై వన్ గెట్ వన్ - నిజంగా లాభమేనా?






నేటి వ్యాపార ప్రపంచంలో వినియోగదారులను ఆకర్షించడానికి, అమ్మకాలను పెంచుకోవడానికి కంపెనీలు ఎన్నో వినూత్న మార్గాలను అనుసరిస్తున్నాయి. వాటిలో అత్యంత ప్రాచుర్యం పొందిన, ఆకర్షణీయమైన పథకం 'ఒకటి కొంటే ఒకటి ఉచితం' ( బై వన్ గెట్ వన్ ) ఇది వినియోగదారుల దృష్టిని తక్షణమే ఆకట్టుకుంటుంది. ఒక వస్తువు ధరకే రెండు వస్తువులు లభిస్తున్నాయనే భావన వినియోగదారులలో ఒక రకమైన ఆనందాన్ని, లాభపడ్డామనే సంతృప్తిని కలిగిస్తుంది. అయితే ఈ పథకం కేవలం ఒక సాధారణ ఆఫర్ మాత్రమే కాదు. దీని వెనుక ఉన్న ఆర్థిక, మానసిక, వ్యాపార వ్యూహాలను లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది. ఈ పథకం నిజంగా వినియోగదారులకు లాభదాయకమా లేక అది ఒక తెలివైన మార్కెటింగ్ మాయాజాలమా అనేది మనం అర్థం చేసుకోవాలి.

వినియోగదారుల మనస్తత్వంపై ప్రభావం-

**ఆకర్షణ నుండి అపోహ వరకు:**

వినియోగదారుల మనస్తత్వంపై ఈ పథకం చూపే ప్రభావం చాలా బలంగా ఉంటుంది. ఒక వస్తువును కొంటే మరొకటి ఉచితంగా వస్తుందంటే అది ఒక గొప్ప ఒప్పందంగా, అదృష్టంగా అనిపిస్తుంది. ఈ భావన, వినియోగదారులను తక్షణమే కొనుగోలు చేయడానికి ప్రేరేపిస్తుంది. ఉదాహరణకు బట్టల దుకాణంలో ఒక షర్ట్ కొంటే మరొకటి ఉచితం అనగానే, వినియోగదారులు ఆ షర్ట్ నాణ్యత, ధర గురించి అంతగా ఆలోచించకుండానే, 'రెండు వస్తువులు లభిస్తున్నాయి కదా' అని కొనుగోలు చేయడానికి మొగ్గు చూపుతారు. ఈ మానసిక ప్రేరణ, కొన్నిసార్లు వారికి నిజంగా అవసరం లేని వస్తువులను కూడా కొనేలా చేస్తుంది. ఇక్కడ ప్రధానమైన ప్రశ్న ఏంటంటే మనం ఒక వస్తువును కేవలం దాని అవసరం కోసమే కొంటున్నామా, లేక ఉచితంగా వస్తున్న రెండవ వస్తువు కోసం కూడా కొనుగోలు చేస్తున్నామా? చాలా సందర్భాల్లో, రెండవదే నిజం. ఈ మానసిక ఉచ్చులో పడి అనవసరమైన ఖర్చులకు పాల్పడుతుంటారు.

**వ్యాపార సంస్థల వ్యూహాలు:**

వ్యాపార సంస్థలకు 'ఒకటి కొంటే ఒకటి ఉచితం' అనేది ఒక బలమైన వ్యూహం. ఈ పథకం ద్వారా ఒక వస్తువు అమ్మకం ద్వారా వచ్చే లాభాన్ని కొంత తగ్గించుకుని మొత్తం అమ్మకాలను గణనీయంగా పెంచుకోవచ్చు. దీనివల్ల నిల్వలో ఉన్న సరుకు త్వరగా అమ్ముడుపోతుంది. ముఖ్యంగా, త్వరగా గడువు ముగిసే ఆహార పదార్థాలు, ఫ్యాషన్ పోకడలు మారే దుస్తులు వంటి వాటికి ఇది చాలా ఉపయోగపడుతుంది. అంతేకాకుండా ఈ పథకం ద్వారా కొత్త వినియోగదారులను ఆకట్టుకుని మార్కెట్లో తమ బ్రాండ్ పట్టును పెంచుకోవచ్చు. కానీ ఈ పథకం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం, ఉచితంగా ఇస్తున్న వస్తువు ధరను మొదటి వస్తువు ధరలోనే కలిపి వేయడం. ఉదాహరణకు సాధారణంగా రూ.500 విలువ చేసే షర్ట్‌ను ఈ పథకంలో 1,000కు అమ్మి, రెండో షర్ట్‌ను ఉచితంగా ఇస్తారు. దీని వల్ల వినియోగదారుడు ?500 ఖర్చు చేసినప్పటికీ, వాస్తవానికి ?1,000 ఖర్చు చేసినట్లు అవుతుంది. ఈ విధంగా వ్యాపార సంస్థలు తమకు ఎలాంటి నష్టం లేకుండానే అమ్మకాలను తద్వారా లాభాలను పెంచుకుంటాయి.

**కనిపించని వ్యయాలు- నాణ్యతలో రాజీ:**

ఈ పథకం వల్ల వినియోగదారుడు ఆదా చేస్తున్నాడనే భావన తరచుగా ఒక అపోహే. ఎందుకంటే చాలా సందర్భాల్లో 'ఉచితం'గా ఇస్తున్న వస్తువు నాణ్యత మొదటి వస్తువు నాణ్యతతో సమానంగా ఉండకపోవచ్చు. లేదా మొదటి వస్తువు ధరను కృత్రిమంగా పెంచి, దానిలో రెండవ వస్తువు ధరను కలుపుతారు. ఉదాహరణకు ఒక సౌందర్య సాధనాల కంపెనీ, ఒక క్రీమ్ ధరను పెంచి, దానితో పాటు ఒక షాంపూ బాటిల్‌ను ఉచితంగా ఇవ్వవచ్చు. కానీ, వినియోగదారుడు ఆ షాంపూ బాటిల్‌ను వేరే చోట తక్కువ ధరకే కొనుగోలు చేయగలడు. ఈ అదనపు వస్తువులు ఉపయోగపడకపోతే అవి కేవలం వృథాగా మిగులుతాయి. ఈ పథకాల వల్ల కొందరు వినియోగదారులు తమకు అవసరం లేని వస్తువులను కూడా కొనుగోలు చేస్తారు. ఉదాహరణకు ఒక వ్యక్తికి ఒక టీ-షర్ట్ మాత్రమే అవసరం ఉన్నప్పటికీ ఆఫర్ వల్ల రెండు టీ-షర్ట్‌లు కొనుగోలు చేస్తాడు. రెండవ టీ-షర్ట్ అతనికి అవసరం లేనిది కావచ్చు లేదా దాని రంగు, డిజైన్ నచ్చకపోవచ్చు. దీనివల్ల వస్తువుల ఉత్పత్తి, వినియోగం పెరిగి, పర్యావరణంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుంది.

**తెలివైన వినియోగదారుని సూత్రాలు:**

ఒక తెలివైన వినియోగదారునిగా ఈ ప్రలోభానికి లొంగిపోకుండా ఉండటానికి మనం కొన్ని ముఖ్యమైన సూత్రాలను పాటించాలి. ఏదైనా వస్తువును కొనుగోలు చేయాలని నిర్ణయించుకునే ముందు మనకు నిజంగా ఆ వస్తువు అవసరం ఉందా లేదా అని ఆలోచించుకోవాలి. అవసరం లేని వస్తువును కొనడం వల్ల మన డబ్బు వృథా అవుతుంది. కాబట్టి, ఆఫర్ ఎంత ఆకర్షణీయంగా ఉన్నా మన ప్రాథమిక అవసరాన్ని బట్టి మాత్రమే కొనుగోలు నిర్ణయం తీసుకోవాలి. ఈ ఆఫర్లో ఉండే వస్తువును వేరే షాపులలో లేదా ఆన్‌లైన్‌లో ఎంత ధరకి అమ్ముతున్నారో పరిశీలించాలి. ధరలను పోల్చి చూడడం ద్వారా మనం అసలు నష్టపోకుండా ఉండవచ్చు. ఉచితంగా వస్తున్న వస్తువు నాణ్యత మనం కొనుగోలు చేస్తున్న మొదటి వస్తువు నాణ్యతతో సమానంగా ఉండకపోవచ్చు. కొన్నిసార్లు కంపెనీలు తమ స్టాక్‌లో ఉన్న తక్కువ నాణ్యత గల వస్తువులను లేదా త్వరగా గడువు ముగిసిపోయే వస్తువులను ఈ ఆఫర్లలో కలిపి ఇస్తుంటాయి. అంతేకాకుండా ఈ పథకాల వల్ల అవసరం లేని వస్తువులను కొనుగోలు చేయడం, అవి వాడకుండానే పక్కన పడి ఉండటం లేదా పారవేయడం జరుగుతుంది. ఇది పర్యావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. కాబట్టి, మనం కొనుగోలు చేసే ప్రతి వస్తువు నిజంగా మనకు అవసరమా అని ప్రశ్నించుకోవాలి.


**తెలివైన నిర్ణయమే నిజమైన పొదుపు:**

ఒక తెలివైన వినియోగదారుడు ఈ పథకాన్ని కేవలం ఒక ఆఫర్‌గా కాకుండా దాని వెనుక ఉన్న ఆర్థిక, వ్యాపార వ్యూహాలను కూడా గమనించాలి. మనకు నిజంగా అవసరం ఉన్నదాన్ని మాత్రమే కొనడం, ఆ వస్తువు నిజమైన విలువ ఎంత అని పరిశీలించడం, అలాగే ఉచితంగా వస్తున్న వస్తువు నాణ్యతను కూడా బేరీజు వేసుకోవడం ముఖ్యం. 'ఉచితం' అనే పదానికి ఆకర్షితులై, అవసరం లేని వస్తువులను కొని జేబుకు చిల్లు పెట్టుకోవడం కంటే, మన అవసరాలకు అనుగుణంగా, తెలివిగా కొనుగోలు చేయడం ద్వారానే మనం నిజమైన పొదుపును సాధించగలం.

అత్యంత విలువైన కొనుగోలు అది మీకు అత్యంత అవసరమైనప్పుడు మాత్రమే జరుగుతుంది. అది ఉచితంగా లభిస్తున్నప్పుడు కాదు. ప్రతిసారీ ఒక ఆఫర్ మన ముందున్నప్పుడు, 'ఇది నిజంగా లాభమేనా?' అని ప్రశ్నించుకోవడమే మనల్ని తెలివైన వినియోగదారునిగా మారుస్తుంది.

**జనక మోహన రావు దుంగ**
**8247045230**

## ల్యాండ్ పూలింగ్ రైతులకు నష్టం..రియల్ ఎస్టేట్లకు వరం.. భూ సంస్కరణల బూటకం!






భారత రాజ్యాంగంలో మనం చెప్పుకున్న ఆదేశ సూత్రాల ప్రకారం కానీ, రాజ్యాంగ ప్రవేశికలో స్పష్టం చేసినట్లు సామ్యవాద, లౌకిక ,గణతంత్ర ప్రజాస్వామిక సూత్రాలకుఅనుగుణంగా మన పాలకులు మనల్ని పరిపాలించాలి. కేంద్రంలోనూ, వివిధ రాష్ట్రాలలోనూ , మన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనూ సామాజిక న్యాయం, నిరుద్యోగ సమస్యకు పరిష్కారం భూ సంస్కరణలు అమలు చేయాలని , దున్నేవానికి భూమి చెందటం వలన సామాజిక న్యాయం హరిజన, గిరిజన, బలహీన వర్గాలకు న్యాయం చేకూరుతుందని అనేక ఉద్యమాలు జరిగాయి. ప్రత్యేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయోద్యమ కాలంలో తెలంగాణ సాయుధ పోరాటం మొదలై 1952 వరకు నిజాం సర్కారుకు వ్యతిరేకంగా, భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా కొనసాగింది. ఆ తరువాత శ్రీకాకుళం గిరిజన రైతాంగ తిరుగుబాటు గాని, స్వాతంత్రానికి పూర్వం కొమరం భీం నాయకత్వాన్ని గిరిజన పోరాటం గాని, సిపిఐ (ఎం.ఎల్ )పార్టీ నాయకత్వాన గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు గానీ, కొండ మొదలు గిరిజన పోరాటం కానీ ఈ పోరాటాలన్నీ భూమి కొరకు,భుక్తి జరిగినాయి. రొంపేరు బంజరు భూముల పోరాటం, తూర్పుగోదావరి జిల్లాలో బంజరు పోరాటం, పల్నాడులో దేవాదాయ, ధర్మాదాయ భూముల పోరాటం, ఇతర మైదాన ప్రాంతాల్లో లెక్కలేనన్ని భూ పోరాటాలు జరిగాయి, ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గిరిజన ప్రాంతాలకు 1/70 చట్టం, 1/1973 వ్యవసాయ భూగరిష్ట పరిమితి చట్టం వచ్చాయి. కోటి ఎకరాలు వ్యవసాయ సీలింగ్ భూమి భూస్వాములు వద్ద ఉండగా అటు తిప్పి ఇటు తిప్పి12 లక్షల 84 వేల ఎకరాల భూమి మిగులుగా తేల్చారు. మూడు లక్షల 50 వేలు ఎకరాలు దేవాదాయ ధర్మదాయ భూములు ఉన్నాయి. ఆచార్య వినోభావావే నాయకత్వంలో భూదానం కింద వచ్చినటువంటి భూములు లక్ష ఎకరాలకు పైగా భూములు ఉన్నాయి. కానీ ఆ భూములన్నీ పంచలేదు. ఈ చట్టాలన్నీ బుట్ట దాఖలు చేశారు. ప్రజలు పోరాడిన చోట ఎంతో కొంత భూసంస్కరణ చట్టాలు అమలయ్యాయి. ప్రత్యేక ఆర్థిక మండల్ల పేరుతో , కార్పొరేట్ వ్యవసాయ రంగంలోకి వచ్చింది. పారిశ్రామిక అవసరాల నిమిత్తం పేరుతో ప్రజల అవసరాల పేరుతో ల్యాండ్ బ్యాంకు పెట్టి , వ్యవసాయాన్నే నమ్ముకున్న భూమిలేని నిరుపేద వ్యవసాయ రైతులకు, కూలీ ప్రజలకు సున్నా. చుట్టారు . ఇటీవల కాలంలో వివిధ రాష్ట్రాల్లోనూ యూపీఏ ప్రభుత్వం తెచ్చిన 2013 భూ సేకరణ చట్టాన్ని మోడీ పార్లమెంటులో సవరించాలని రెండుసార్లు చేసిన ప్రయత్నాన్ని కాంగ్రెస్ వామపక్షాలు తిప్పికొట్టాయి. ఎల్ ఏ ఆర్ ఆర్ ఎక్ట్ 2013 మోడీ సవరించి ల్యాండ్ ఎక్విజేషన్ ఆర్డినెన్స్ 2014 తెచ్చారు. రాష్ట్ర ప్రభుత్వాలు ల్యాండ్ పూలింగ్ పాలసీ 2025 లోతెచ్చి ల్యాండ్ పుల్లింగ్ పద్ధతిలో వేలాది ఎకరాలు సేకరించి రియల్ ఎస్టేట్ మాఫియా కు అప్పగిస్తూ రైతులను వ్యవసాయ కూలీల జీవనోపాధికి దెబ్బ కొట్టారు. ఏపీలో చంద్రబాబు అమరావతి రాజధాని కోసం 34,000

ఎకరాలు 69 వేల మంది రైతుల వద్ద ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో సేకరించి 2013 భూ సేకరణ చట్టాన్ని నీరు కార్చారు .నేటికీ భూములు ఇచ్చిన రైతులకు అభివృద్ధి చేసి ఇస్తానన్న రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వలేదు. కనీసం వారికి కౌలు కూడా రెగ్యులర్ గా చెల్లించటం లేదు. రెండో విడత మరో 45 వేల ఎకరాల సేకరణకు సిద్ధమవుతున్నారు. సింగపూరు లాంటి సంస్థలకు కార్పొరేట్ దిగ్గజాలకు కారు చౌకగా రైతుల భూములను వందల ఎకరాలు అభివృద్ధి పేరుతో కట్టబెట్టేందుకు సిద్ధమవుతున్నారు. రాజధాని నిర్మాణం కోసం రైతులు భూములు ఇస్తే ఆ భూములను పొందిన కార్పొరేట్ దిగ్గజాలు బ్యాంకుల్లో లోన్లు పెట్టి అవి కట్టకపోతే వేలం వేసే దుస్థితి రాబోతోంది. భూముల సంరక్షకులుగా ఉండాల్సిన ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ ద్వారా పొందిన భూములను నామమాత్రపు ధరలకు మల్టీ నేషనల్ కంపెనీలకు అమ్మకాలకు లీజులకు సిద్ధమవుతోంది.అధికారం చేపట్టి 14నెలలు కావస్తున్నా అమరావతి అభివృద్ధి నత్త నడకనడుస్తోంది. పరిశ్రమలు రాకపోవటానికి జగన్ బూచి చూపిస్తున్నారు. రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్రం గ్రాంట్ ఇవ్వకుండా అప్పులకు హామీ పడటం రాష్ట్రాన్ని అప్పుల సుడిగుండంలోకి నెట్టటమే. విజన్ల సృష్టికర్త 2047 నాటి కి అద్భుతాలు సృష్టిస్తానని ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారు ల్యాండ్ పూలింగ్ విధానాలను పంజాబ్, కర్ణాటక ప్రజలు వీధి పోరాటాల ద్వారా తిప్పి కొట్టారు.జైల్లు నిర్బంధాలు ఎదిరించి కార్పొరేట్ దిగ్గజాలకు అభివృద్ధి పేరుతో వేలాది ఎకరాలు నోటిఫికేషన్ ద్వారా ఇవ్వటానికి చేసిన ప్రయత్నాలను అడ్డుకోవటంతో గత్యంతరం లేక నోటిఫికేషన్ రద్దు దేశ చరిత్రలో కీలకమైన దశకు చేరుకుంది. హర్యానాలో సైతం 35,500 ఎకరాలు బిజెపి ప్రభుత్వం రియల్ ఎస్టేట్ కోసం సేకరించాలనే ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఆందోళన కొనసాగిస్తున్నారు.బిజెపి ప్రభుత్వ హయాంలో బెంగుళూరు లో దేవనహల్లి తాలూకాలోని చెన్నారాయపట్నం మండలంలో 13 గ్రామాల్లో ఏరోస్పేస్ పార్క్ రెండో దశ నిర్మాణం కోసం కర్ణాటక ఇండస్ట్రియల్ ఏరియా డెవలప్మెంట్ బోర్డ్ 1777 ఎకరాల సాగుభూమిల్యాండ్ పూలింగ్ కిందసేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. 1198 రోజులు "భూ స్వాధీన విరోధి పోరాట సమితి" పేరుతో పోరాడి వారు విజయం సాధించారు. సిద్ధి రామయ్య కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉద్యమానికి తలవంచి నోటిఫికేషన్ రద్దు చేసుకుంది. పంజాబ్ రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో 65 వేల ఎకరాలు నేరుగా కొనుగోలు చేయడానికి 14 మే 2025 ల్యాండ్ పూలింగ్ పాలసీ ప్రకారం హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కోసం జూన్ 4వతేదీ 2025 నోటిఫై చేశారు . పంజాబ్ రైతన్న దశలవారీగా చేసిన ఉద్యమ ఫలితంగా ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ప్రభుత్వం నోటిఫికేషన్ రద్దు చేసుకోంది .దేశ చరిత్రలో కర్ణాటక పంజాబ్ రైతులు బలవంత భూసేకరణ అభివృద్ధి పేరుతో 2013 భూ సేకరణ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ వేలాది ఎకరాలు ల్యాండ్ పుల్లింగ్ పేరుతో కార్పొరేట్లకు ఎర్ర తివాచీలు పరిచి అప్పగిస్తున్న విధానాలను తిప్పి కొట్టి చరిత్ర సృష్టించారు. వారిచ్చిన స్ఫూర్తితో ఆంధ్ర రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న సెజ్ భూములు రైతాంగానికి తిరిగి అప్పగించాలని ఉద్యమం చేపట్టాలి. నెల్లూరు జిల్లా కరేడు లాంటి సుక్షేత్రమైన మూడు పంటలు పండే 8400 ఎకరాలు ఇండోసోల్ కంపెనీకి ధారా దత్తం చేయటానికి అంగీకరించని రైతులు, నిర్బంధాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్న రైతుల ఉద్యమాన్ని చంద్రబాబు గుర్తించి పంజాబ్ కర్ణాటక తరహాలో నోటిఫికేషన్ రద్దు చేసుకోకపోతే రైతుల నిరసన ఎదుర్కోవాల్సి ఉంటుంది. ల్యాండ్ పూలింగ్ విధానాలన్నీ ఉద్యోగ కల్పన చాటున భూములను బహుళ జాతి కంపెనీలకు, కార్పొరేట్ దిగ్గజాలకు అప్పజెప్పటానికే అనేది స్పష్టం.


**దినవహి హరినాథ్**
**సిపిఐ( ఎం.ఎల్) బరేషన్**
**91 94412 41609**

## స్థపతి స్థాపత్య వేదం

భక్తి



'దేవాలయం వినాయత్ర ఏకకాలం నవాసయేత్'... దేవాలయం లేని చోట ఒక్క క్షణం కూడా ఉండకూడదని 'కారణాగమం' చెబుతోంది. కాబట్టి అలాంటి ఆలయాలను, అందులోని విగ్రహాలను నిర్మించడానికి సాక్షాత్తూ భగవంతుడే మహర్షులకు శిల్పశాస్త్రాన్ని ఉపదేశించాడు. కాగా పరమశివుడు కాశ్యపునికి శిల్పశాస్త్రాన్ని ఉపదేశించాడని 'కాశ్యప శిల్పశాస్త్రం' చెబుతోంది. ఈ శిల్పశాస్త్రాలను కలిపి 'స్థాపత్యవేదం' అని అంటారు. ఆలయాల నిర్మాణం గురించి తెలిపిన ఆ భగవంతుడే ఆలయాలలోని అర్చనా విధానాలను, ఉత్సవ విధానాలను తెలిపే ఆగమశాస్త్రాలను అనుగ్రహించాడు. పరమేశ్వరునిద్వారా శివాగమాలు, మహావిష్ణువు ద్వారా వైష్ణవాగమాలు, శక్తినుంచి శాక్త్యాగమాల బోధన జరిగింది. ఈ స్థాపత్య వేదాన్ని అభ్యసించినవారినే 'స్థపతి' అంటారు.దేవాలయాలను శిల్ప శాస్త్ర ప్రకారంగా స్థపతి ద్వారా నిర్మించాలి. ప్రజలందరూ పూజించే దేవుని విగ్రహాలు, ఆలయాలతో పాటు గ్రామాలను, నగరాలను కోటలను... వీటన్నిటినీ నిర్మించడానికి విశ్వకర్మ జన్మించాడు. సృష్టి ప్రారంభం నుంచి నేటిదాకా ప్రతి నిర్మాణానికి విశ్వకర్మ ఆశీస్సులు ఉన్నాయి. ఇంద్రుని అమరావతి పట్టణం, శ్రీకృష్ణుని ద్వారకాపట్టణం లాంటివి ఎన్నో ఆయన సృష్టించాడు. ఆయనకు మను, మయ, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞ అనే అయిదుగురు కుమారులు ఉన్నారు. కమ్మరం (ఇనుప పని), వడ్రంగం, లోహపు పని (కంచరం), శిల్పం ( శిలా విగ్రహాలు నిర్మించడం), స్వర్ణం (బంగారు ఆభరణాలు తయారు చేసే పని) అనే అయిదు పనులను వారికి ఆయన అప్పగించాడు. వారిలో నాలుగో కుమారుడైన శిల్పికి శిలావృత్తిని అప్పగించి... ప్రపంచంలో సుందరమైన ఆలయాలను, విగ్రహాలను నిర్మించడం ద్వారా ప్రజలను భక్తిభావం వైపు నడిపించాలని ఆదేశించాడు. ఈ శిల్పులలో నాలుగు రకాలైనవారు ఉన్నారు. వారు స్థపతి, వర్ధకి, తక్షకుడు, సూత్రగ్రాహి.స్థపతి: స్థపతి అంటే 'స్థాపన చేయడంలో నేర్పరి ' అని అర్థం. అతను సర్వ శాస్త్ర విశారదుడిగా, వేదాధ్యాయన పరుడిగా ఉండాలని, అన్ని శిల్ప శాస్త్రాలను ఆపోశన పట్టి ఉండాలని, వాస్తు విద్యా సముద్రాన్ని ఆకళింపు చేసుకోవాలని శాస్త్రాలు చెబుతున్నాయి. అంతేకాకుండా అతను వాస్తు, జ్యోతిషం, తత్త్వశాస్త్రం, ఖగోళ శాస్త్రం తదితర 64 కళలలో ప్రవీణుడై ఉండాలని, తన వృత్తి పట్ల మిక్కిలి శ్రద్ధ కలిగి, శీలవంతుడై, ఇతరుల పట్ల ద్వేషభావం, అసూయ లేకుండా ధార్మికబుద్ధి కలిగినవాడై ఉండాలని' విశ్వకర్మీయం' అనే ప్రాచీన శిల్ప శాస్త్ర గ్రంథం స్పష్టం చేసింది.వర్ధకి: ఇతను స్థపతి కుమారుడు కానీ, శిష్యుడు కానీ అయి ఉండాలి. శాంతచిత్తుడై, యంత్రకళలో ప్రవీణుడై ఉండాలి. విగ్రహ నైపుణ్యాన్ని వృద్ధి చేసేవాడు కనుక 'వర్ధకి' అని పిలుస్తారు.తక్షకుడు: ఇతను చెక్కడంలో నేర్పరి. స్థపతి చెప్పిన పనులను తు.చ. తప్పకుండా నెరవేర్చేవాడు. ఇతనికి రేఖాశాస్త్రంలో నేర్పు ఉండాలి.సూత్రగ్రాహి: ఇతను సూత్రాలతో విగ్రహాల కొలతలు నిర్ణయించేవాడు. ఇతను కూడా స్థపతి ఆజ్ఞాబద్ధుడే. ఇతను గణితంలో ప్రవీణుడై ఉండాలి.



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9 హైదరాబాద్ బుధవారం 27 । ఆగస్టు । 2025

# తప్పుడు కేసులు పెట్టిన మంత్రికి ఎన్నేళ్లు జైలు శిక్ష విధించాలి?



**న్యూఢిల్లీ-నవభూమి:** అవినీతిపరులను పార్టీలో చేర్చుకొని, పదవులు కట్టబెట్టే నేతలు కూడా తమ పదవులకు రాజీనామా చేయాలని ఆప్ అధినేత కేజ్రీవాల్ అన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా కార్యాలయం సామాజిక మాధ్యమంలో పెట్టిన పోస్టుకు సోమవారం ఆయన ఈ మేరకు ఘాటుగా స్పందించారు. 30 రోజులు అంతకంటే ఎక్కువ కాలం జైల్లో ఉన్న వారు పీఎం, సీఎం, మంత్రుల పోస్టుల్లో కొనసాగకుండా నిషేధం విధించాలన్న బిల్లుపై అమిత్ షా స్పందిస్తూ.. అవినీతి, క్రిమినల్ కేసుల్లో నిందితులుగా ఉన్న వారు ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు, మంత్రులుగా జైలు నుంచి పాలన కొనసాగిస్తారా? అని ప్రశ్నించారు. ఈ పోస్ట్‌పై కేజ్రీవాల్ తీవ్రంగా స్పందించారు. "తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని పార్టీలో చేర్చుకొని, వారిపై కేసులన్నీ ఎత్తివేయించి, మంత్రులుగా, ఉప ముఖ్యమంత్రులు/ ముఖ్యమంత్రులుగా చేస్తున్నారు. ఛానల్ ఫాలో అవ్వండిఅలాంటి మంత్రి లేదా ప్రధాన మంత్రి కూడా తమ పదవులకు రాజీనామా చేయాలి కదా? ఎవరినైనా తప్పుడు ఆరోపణలతో జైలుకు పంపించిన తర్వాత వారు అమాయకులని తేలితే ఎలా? తప్పుడు కేసు పెట్టిన మంత్రికి ఎన్నేళ్లు శిక్ష విధించాలి?" అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. "రాజకీయ కుట్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నన్ను తప్పుడు కేసుల్లో ఇరికించి జైలుకు పంపింది. అక్కడి నుంచే నేను 160 రోజుల పాటు ప్రభుత్వాన్ని నడిపా" అని చెప్పారు. అలాంటి సమయంలో కూడా తాను ఢిల్లీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూశానన్నారు.

## నిందితుడు నిర్దోషిగా విడుదలైతే బాధితులు, వారి వారసులు సవాల్ చేయొచ్చు



**న్యూఢిల్లీ-నవభూమి:** నిందితుడు నిర్దోషిగా విడుదలైనప్పుడు.. బాధితులు, వారి చట్టబద్ధ వారసులు కూడా సవాల్ చేయవచ్చని సుప్రీం కోర్టు ఓ కేసు తీర్పు సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. బాధితుడి హక్కును దోషిగా నిర్ధారించిన నిందితుడి హక్కుతో సమానంగా ఉంచాలంటూ జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కేవీ విశ్వనాథ్ ధర్మాసనం పేర్కొంది. "నిందితుడికి తక్కువ శిక్ష పడ్డప్పుడు, బాధితుడికి తగినంత నష్ట పరిహారం ఇవ్వాల్సిందిగా కోర్టు ఆదేశించకపోయినా, నిందితుణ్ని నిర్దోషిగా విడిచిపెట్టినా.. ఆ తీర్పుపై అప్పీల్ చేయడానికి సీఆర్‌పీసీ సెక్షన్ 372 నిబంధన ప్రకారం బాధితుడికి హక్కు ఉంది" అని వెల్లడించింది. బాధితుడి హక్కును పరిమితం చేయలేమని స్పష్టం చేసింది. అలాగే అప్పీల్ పెండింగ్‌లో ఉన్న సమయంలో బాధితుడు మరణిస్తే వారి చట్టబద్ధ వారసులు కూడా కేసును కొనసాగించవచ్చని తెలిపింది. క్రిమినల్ కేసులో దోషిగా తేలిన వ్యక్తి ఎలాంటి షరతులూ లేకుండా అప్పీలు చేసుకోవడానికి సీఆర్‌పీసీ సెక్షన్ 374 ప్రకారం ఎలా హక్కు ఉందో.. బాధితులకు కూడా అప్పీలు చేసుకునే హక్కు ఉండాలని పేర్కొంది. బాధితులు ఫిర్యాదుదారా కాదా అనే దాంతో సంబంధం లేకుండా.. అప్పీలు చేసుకోవడానికి2009లో సీఆర్‌పీసీ సెక్షన్ 372లో ఓ నిబంధనను జోడించారని గుర్తు చేసింది.

## విదేశీ పర్యటనకు వెళ్లేవారంతా జాగ్రత్త..!




**న్యూఢిల్లీ-నవభూమి:** ఇటలీ, పోర్చుగల్, స్పెయిన్ వంటి ప్రపంచ ప్రసిద్ధ పర్యాటక దేశాలు తమ నిబంధనలను కఠినతరం చేశాయి. విచ్చల విడిగా ప్రవర్తిస్తున్న పర్యాటకుల వల్ల స్థానికుల జీవనశైలి, సంస్కృతి దెబ్బతింటున్నాయనే ఫిర్యాదుల నేపథ్యంలో ఈ దేశాల ప్రభుత్వాలు కఠిన నిర్ణయాలు తీసుకున్నాయి. నిబంధనలను ఉల్లంఘించిన వారికి భారీ జరిమానాలు విధించనున్నట్లు హెచ్చరించాయి. -ఇటలీ - వెనీస్‌లో కొత్త నిబంధనలు ప్రపంచంలోనే అద్భుతమైన పర్యాటక కేంద్రాల్లో ఒకటైన వెనీస్‌లో పర్యాటకుల ప్రవర్తనపై ఆంక్షలు విధించారు. నగర పరిశుభ్రత, స్థానికుల మనోభావాలను గౌరవించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకున్నారు. జరిమానాల వివరాలు బహిరంగ ప్రదేశాల్లో నేలపై కూర్చొని తినడం లేదా తాగడం చేస్తే 100-200 యూరోలు (సుమారు రూ.10,000-రూ.20,000) జరిమానా విధిస్తారు. నగరంలోని కాలువల్లో ఈత కొట్టడం, స్విమ్మింగ్ లేదా డైవింగ్ చేస్తే 350 యూరోలు (సుమారు రూ.35,000)... బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం లేదా ఉమ్మివేయడం లాంటి చర్యలకు 350 యూరోలు (సుమారు రూ.35,000)... షర్ట్/టాప్ లేకుండా తిరగడం లేదా స్విమ్‌సూట్‌లో బహిరంగ ప్రదేశాల్లో తిరిగితే 250 యూరోలు (సుమారు రూ.25,000) జరిమానా విధిస్తారు. -పోర్చుగల్ - అల్బుఫీరా బీచ్‌లో జరిమానాలు పోర్చుగల్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన అల్బుఫీరాలో బీచ్‌కు బయట స్విమ్‌సూట్‌లో తిరిగితే భారీ జరిమానా విధిస్తున్నారు. ఇక్కడి స్థానిక సంస్కృతిని, నియమాలను గౌరవించని పర్యాటకులపై రూ.1.5 లక్షలకుపైగా జరిమానా విధించనున్నారు. - స్పెయిన్ - బలియరిక్ ఐలాండ్స్‌లో ఆంక్షలు స్పెయిన్‌లోని బలియరిక్ ఐలాండ్స్‌లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడంపై కఠిన నిబంధనలు అమల్లోకి వచ్చాయి. స్థానిక ప్రజల భద్రత, ప్రశాంతత కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇక్కడ మద్యం సేవిస్తే రూ.3 లక్షలకుపైగా భారీ జరిమానా విధించనున్నారు. -సందేశం స్పష్టం: విహార యాత్ర అంటే బాధ్యతతో కూడుకున్నది పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న కొద్దీ, పర్యాటక దేశాలు తమ సంస్కృతి, పరిశుభ్రత, శాంతిభద్రతలను కాపాడటం కోసం కఠినమైన నియమాలను అమలు చేస్తున్నాయి. కాబట్టి పర్యటనకు వెళ్ళే పర్యాటకులు కేవలం ఆనందం మాత్రమే కాకుండా, తాము వెళ్ళే ప్రదేశంలోని సంస్కృతి, జీవన విధానాన్ని గౌరవించడం తమ బాధ్యతగా గుర్తుంచుకోవాలి.

## ట్రంప్ కుడిచేతిపై మిస్టీరియస్ మార్క్.. అధ్యక్షుడి ఆరోగ్యంపై ఊహాగానాలు



**వాషింగ్టన్-నవభూమి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై ఇటీవలే పలు ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఆయన చేతులపై కమిలిన గాయాలు కనిపించడం ఇటీవలే కలకలం రేపుతోంది. తాజాగా ట్రంప్ కుడిచేతి వెనుక భాగంలో ఓ తెల్లటి మార్క్ కనిపించింది. సోమవారం ఓవెల్ ఆఫీస్ లో జరిగిన సమావేశం సందర్భంగా అది కెమెరాకు చిక్కింది. దీంతో ట్రంప్ ఆరోగ్యంపై ఆందోళన రేకెత్తించింది. ఇది చూసిన ట్రంప్ మద్దతుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్ వింత వ్యాధితో బాధపడుతున్నారంటూ వదంతులు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇటీవలే ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మానుయెల్ మాక్రాన్‌తో భేటీ సందర్భంగా ట్రంప్ చేతిపై కమిలిన గాయాలు కనిపించాయి. ఆ తర్వాత న్యూజెర్సీలో జరిగిన ఫిఫా క్లబ్ వరల్డ్ కప్ తిలకించేందుకు వచ్చిన ట్రంప్ కాస్త అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కనిపించారు. కాళ్ల వద్ద నరాలు ఉబ్బిపోయినట్లుగా, కుడి చేతిపై పలు చోట్ల వాపు ఉన్నట్లు కెమెరా కంట పడింది. ఇప్పుడు మరోసారి ట్రంప్ కుడి అరచేతి వెనుక భాగంలో ఇలాంటి గాయాలే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఆ కమిలిన గాయాన్ని దాచేందుకు అధ్యక్షుడు మేకప్‌తో కవర్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృష్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# ఇది మామూలు ఆటో కాదు.. ఒక్క కిమీ దూరానికి రూ.రూ.425..!




**బెంగళూరు-నవభూమి:** గ్రామాల్లు, ఓ మోస్తరు పట్టణాల్లో ఆటో ఛార్జీలు బస్ ఛార్జీలతో సమానంగా ఉంటాయి. పెద్దగా ఇబ్బంది అనిపించదు. కానీ మెట్రో నగరాల్లో మాత్రం ఆటో ఎక్కాలంటే ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఉంటాయి. చిన్న చిన్న దూరాలకు కూడా వందల్లో వసులూ చేసి ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతుంటాయి. పలు రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తుండటంతో.. ఆటోలకు డిమాండ్ భారీగా తగ్గింది. దీంతో ఛార్జీల విషయంలో కాస్త దిగి వస్తున్నాయి. కానీ తాజాగా ఓ చోట మాత్రం ఆటో ఛార్జీలు ప్రయాణికులకు హార్ట్ ఎటాక్ తెప్పించే విధంగా ఉన్నాయి. ఒక్క కిలోమీటరు దూరానికి ఏకంగా 425 రూపాయలు ఛార్జ్ అనడం సంచలనంగా మారింది. ఆ వివరాలు..ప్రస్తుతం మెట్రో నగరాలైన హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాల్లో క్యాబ్, ఉబర్ , ర్యాపిడో సేవలు అందుబాటులో ఉన్నాయి. సాధారణ రోజుల్లో వీటిల్లో ఛార్జీలు మాములుగానే ఉన్నా వర్షం పడితే మాత్రం.. ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతాయి. తాజాగా బెంగళూరులో ఇదే పరిస్థితి ఎదురయ్యింది. మామూలుగానే బెంగళూరులో భారీ ట్రాఫిక్ ఉంటుంది. కార్లు, బస్సుల్లో ప్రయాణం చేసే వారి పరిస్థితి వర్ణించడానికి కూడా వీలుండదు. మన అదృష్టం బాగాలేక వర్షం పడిందా.. గంటలు గంటలు రోడ్ల మీద పడిగాపులు కాయాల్సిందే. ఆ సమయంలో బస్సుల్లో వెళ్లలేక ఉబర్ వంటి వాటిని ఆశ్రయించామా.. జేబుకు చిల్లు పక్కా.బెంగళూరులో వర్షం పడితే చాలు ఉబర్ ఆటో కిలోమీటరు దూరానికే వందల రూపాయలు వసూలు చేస్తూ ప్రయాణికులను బెంబేలెత్తిస్తుంది. తాజాగా ఓ ప్రయాణికుడికి ఉబర్ ఆటో షాకిచ్చింది. కేవలం ఒక్క కిలోమీటర్ దూరానికి 425 రూపాయలు ఛార్జ్ చూపించి.. కోలుకోలేని షాకిచ్చింది. దీని గురించి అతడు సోషల్ మీడియాలో షేర్ చేయడంతో ఇది కాస్త వైరల్‌గా మారింది.బెంగళూరుకు చెందిన ఓ వ్యక్తి.. సాయంత్రం వర్షం పడుతుండటంతో ఇంటికి వెళ్లడం కోసం క్యాబ్ బుక్ చేసుకోవడానికి ప్రయత్నించాడు. కానీ అది చాలా టైం తీసుకోవడంతో ఉబర్ ఆటో ప్రయత్నించాడు. ఇక ఒక్క కిలోమీటర్ దూరంలో ఉన్న అతడి ఇంటికి ఉబర్ ఆటో 425 రూపాయల ఛార్జ్ చూపించింది. ఇది చూసి షాక్ అయిన అతడు.. దీన్ని స్క్రీన్ షాట్ తీసుకుని రెడ్డిట్‌లో పోస్ట్ చేశాడు. మా ఇంటికి వెళ్లడం ఇంత ఖరీదైన వ్యవహారం అవుతుందని నేను ఎప్పుడు అనుకోలేదంటూ క్యాప్షన్ పెట్టాడు. ఇది ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది.దీనిపై నెటిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఆటో ఛార్జీనా లేక ఫ్లైట్ టికెట్ ధరనా అని ప్రశ్నిస్తున్నారు. ఇంత ఎక్కువ ధర పెడితే సామాన్యులు ఎలా ప్రయాణించగలరు అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరైతే.. ఆ 425 రూపాయలు ఆటో అతడికి ఇచ్చే బదులు ఓ గొడుకు కొనుక్కుని.. ఎంచక్కా నడుచుకుంటూ పోయేవాడిని. గొడుగు మిగిలేది.. డబ్బు ఆదా.. వ్యాయామం కూడా చేసినట్లు ఉండేదని కామెంట్ చేశాడు. బెంగళూరు లాంటి మహానగరంలో రద్దీ సమయాల్లో ఇంకా వర్షం పడుతున్నప్పుడు ప్రైవేట్ రవాణా ఛార్జీలు చాల ఎక్కువగా ఉంటాయి.

### గుళ్లల్లో కాదు ఆ రాష్ట్రంలోని సీపీఎం ఆఫీసుల్లో

# లవ్ మ్యారేజీలు చేసుకోవచ్చట



**చెన్నై-నవభూమి:** గుళ్లు.. దేవాలయాలు.. ప్రేమ పెళ్లిళ్లకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుంటాయి. కొన్ని సందర్భాల్లో రిజిస్ట్రేషన్ ఆఫీసులు.. ఆర్యసమాజ్‌లు నిలుస్తాయి. అయితే.. ఇందుకు భిన్నంగా తాజాగా ఒక రాజకీయ పార్టీ రోటీన్ కు భిన్నమైన ప్రకటన చేసింది. ప్రేమ పెళ్లిళ్లు చేసుకోవాలని భావిస్తున్నారా? అయితే.. ఎక్కడికో వెళ్లి చేసుకోవాల్సిన అవసరం లేదు.. తమ పార్టీ ఆఫీసులకు వచ్చి లవ్ మ్యారేజీలు చేసుకోవచ్చన్న ప్రకటనతో అందరూ ఆ రాజకీయ పార్టీ వైపు చూసేలా చేశారు. ఇంతకీ ఆ రాజకీయ పార్టీ ఏది? ఏ రాష్ట్రంలో ఆ పార్టీ ఈ తరహా ప్రకటన చేసింది..? దీనికి కారణం ఏమిటి? అన్నదిప్పుడు ఆసక్తికరంగా మారింది. కమ్యూనిస్టు పార్టీల్లో ఒకటైన సీపీఎం ఈ వినూత్న ప్రకటన చేసింది. రాజకీయాలు.. ప్రజా సమస్యల పరిస్కారం కోసం గళం విప్పుతూ.. ప్రభుత్వాలపై పోరు చేసే ఈ పార్టీ.. అందుకు భిన్నంగా ప్రేమ పెళ్లిళ్లను తమ పార్టీ ఆఫీసుల్లో చేసుకోవాలని కోరటం సంచలనంగా మారింది. అయితే.. ఈ ప్రకటన దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కాదు. తమిళనాడు పార్టీ రాష్ట్ర శాఖ ఈ ప్రకటన చేసింది. అంటే.. ఇది తమిళనాడుకు మాత్రమే పరిమితం అనుకోవాలి. ఇటీవల కాలంలో పరువు హత్యలు ఎక్కువ కావటంతో ఈ నిర్ణయాన్ని తాము తీసుకున్నట్లుగా తమిళనాడు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం పేర్కొన్నారు. కులాంతర వివాహాలు చేసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు లేవని.. అందుకే ప్రేమికుల కోసం మార్క్సిస్టు కార్యాలయాలు తెరిచి ఉంటాయని పేర్కొన్నారు. కులాంతర వివాహాలు చేసుకోవాలని నిర్ణయించుకునే ప్రేమికులకు తమిళనాడు వ్యాప్తంగా ఉన్న తమ పార్టీ కార్యాలయాల్లో నిక్షేపంగా చేసుకోవచ్చని పిలుపునిచ్చారు. రాజకీయాలు చేయాల్సిన రాజకీయ పార్టీ ప్రేమికుల పెళ్లిళ్లకు వేదికగా మారటంపై తమిళులు ఎలా రియాక్టు అవుతారో చూడాలి.

# ఓడినా.. గౌరవప్రద మార్గమేనా?



**న్యూఢిల్లీ-నవభూమి:** ఉపరాష్ట్రపతి ఎన్నికల వాతావరణం దేశ రాజకీయాల్లో విశేష చర్చనీయాంశమైంది. ఇండియా కూటమి తరపున పోటీలోకి దిగిన మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ. సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం ప్రతిపక్షాలు విస్తృతంగా కసరత్తులు చేస్తున్నాయి. తమ కూటమి సభ్య పక్షాలతోపాటు, ఎన్డీయే కూటమిలోని కొంతమంది మిత్రపక్షాలు, అలాగే తటస్థంగా ఉన్న పార్టీలను ఆకర్షించే ప్రయత్నంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి తీవ్రంగా శ్రమిస్తోంది. ఆ పార్టీలు కీలకం కాబోతున్నాయా?ప్రధానంగా వైసీపీ, బిజేడీ, అవామీ లీగ్, ఎంఐఎం వంటి పార్టీలు ఈ సారి కీలక పాత్ర పోషిస్తున్నాయి. వైసీపీ ఇప్పటికే తన వైఖరిని స్పష్టంగా తెలిపింది. కాంగ్రెస్ తమ శత్రువని చెప్పిన జగన్, ప్రత్యక్షంగా ఎన్డీయేకు మద్దతు తెలిపినట్లే వ్యవహరించారు. దీంతో సుదర్శన్ రెడ్డికి వైసీపీ మద్దతు దొరకడం కష్టమైంది. ఇక, ఒడిశాలో నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజేడీ బహిరంగంగా తటస్థంగా ఉన్నప్పటికీ, రాజకీయ సమీకరణాలు, కేంద్ర ప్రభావం కారణంగా ఎన్డీయేకు దగ్గరగా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఆ పార్టీల విషయంలో అప్రమత్తం అవామీ లీగ్ పార్టీ దాదాపు ఇండియా కూటమి పక్షానే ఉన్నప్పటికీ, బీజేపీ చురుకైన ప్రయత్నాలు చేస్తుండటంతో కాంగ్రెస్ అప్రమత్తమైంది. హైదరాబాద్‌లోని ఎంఐఎం పార్టీ విషయంలోనూ అనిశ్చితి నెలకొంది. ఎంఐఎం బీజేపీకి బీ పార్టీగా పనిచేస్తుందనే అభిప్రాయం ఉండటంతో, చివరి క్షణంలో అది ఎన్డీయే వైపు మొగ్గు చూపే అవకాశముందని కాంగ్రెస్ ఆందోళన చెందుతోంది. ఈ కారణంగా ఎంఐఎం మద్దతు కోసం కాంగ్రెస్ ప్రయత్నాలు ముమ్మరించింది. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓటమి పాలైన తర్వాత ఎంఐఎం అధినేత అసదుద్దీన్ పలుమార్లు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు ఎంఐఎం పరోక్ష సహకారం అందిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. కానీ ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఎంఐఎం తమ వైపు మొగ్గు చూపుతుందా లేదా అనే సంశయం కాంగ్రెస్ లో నెలకొంది. ఓడినా గౌరవప్రద స్థానంలోనే.. అన్ని ప్రయత్నాలు విఫలమై సుదర్శన్ రెడ్డి ఎన్నికల్లో ఓడిపోతే, ఆయన గౌరవాన్ని కాపాడే ప్రయత్నం తప్పదని కాంగ్రెస్ భావిస్తోంది. ఖర్గే నేతృత్వంలోని బృందం ఆయనను రాజ్యసభకు పంపించే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అంటే, గెలుపు లేకపోయినా ఓటమిని గౌరవప్రదంగా మార్చే దిశగా వ్యూహరచన జరుగుతోంది.


## మయన్మార్‌ను మరోసారి కుదిపేసిన భూకంపం

**మయన్మార్-నవభూమి:**మయన్మార్‌లో మరోసారి భూకంపం సంభవించింది. మంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.5గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 25 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది. ఈ భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే, దీని తీవ్రత తక్కువ స్థాయిలోనే ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు.కాగా, ఈ ఏడాది మార్చిలో మయన్మార్‌ను అత్యంత శక్తిమంతమైన భూకంపం కుదిపేసిన విషయం తెలిసిందే. మార్చి 28న మధ్యాహ్నం నిమిషాల వ్యవధిలోనే 7.7, 6.3 తీవ్రతతో భూమి కంపించింది. ఈ ప్రకంపనలకు రోడ్లు, వంతెనలు, ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ విపత్తులో దాదాపు 4 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. ఈ భూకంపం ధాటికి పొరుగున ఉన్న థాయ్‌లాండ్‌లోనూ ప్రకంపనలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే.ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రెడ్ క్రాస్ అండ్ రెడ్ క్రెసెంట్ సొసైటీస్ ప్రకారం.. ఈ ప్రకృతి విపత్తు కారణంగా దాదాపు 200,000 మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇక మధ్య మయన్మార్‌లోని కొన్ని ప్రాంతాలు ప్రతిరోజూ కుదుపులకు గురవుతున్నాయి. ఇక భారత్-మయన్మార్ సరిహద్దుల్లో )నూ వరుస భూకంపాలు సంభవించాయి. జూన్ 10వ తేదీన 36 గంటల్లో ఏకంగా ఆరుసార్లు భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.8 నుంచి 4.5 మధ్య నమోదైంది. ఈ ప్రకంపనల ధాటికి ఈశాన్య రాష్ట్రాలు కూడా వణికిపోయాయి.

## ఓపీటీ ప్రోగ్రామ్‌పై ట్రంప్ కత్తి?

**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులకు ట్రంప్ ప్రభుత్వం నుంచి మరో ఎదురుదెబ్బ తగలనున్నది. అమెరికాలో ఉద్యోగ అనుభవాన్ని కోరుకునే అంతర్జాతీయ విద్యార్థులకు జీవనాడి లాంటి ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్(ఓపీటీ) ప్రోగ్రామ్‌ని పూర్తిగా రద్దు చేయాలని అమెరికా ప్రభుత్వం యోచిస్తోంది. దీంతోపాటు కొత్త పన్ను ప్రతిపాదనలు, మోసపూరిత చర్యలపై కఠిన చర్యలు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. 2024లో దాదాపు 2 లక్షల మంది విదేశీ విద్యార్థులు ఓపీటీ ప్రోగ్రామ్ ద్వారా, మరో 95,000 మంది స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్) ఎక్స్‌టెన్షన్ ద్వారా ఉద్యోగ అనుభవాన్ని సంపాదించుకున్నారు. అయితే ఇక భవిష్యత్తులో ఆ అవకాశం ఉండకపోవచ్చు.అమెరికన్ వర్కర్లను దెబ్బతీస్తున్న ఓపీటీ ప్రోగ్రామ్‌ను రద్దు చేయాలని అధ్యక్షుడు ట్రంప్ కింద పనిచేసే విధానకర్తలు వాదిస్తున్నారు. ఓపీటీ వంటి వీసా క్యాటగిరీలను తగ్గించడం లేదా పూర్తిగా నిర్మూలించడం చేయాలని సెంటర్ ఫర్ ఇమిగ్రేషన్ స్టడీస్‌లో పాలసీ స్టడీస్ డైరెక్టర్ జెస్సికా వాఘన్ అమెరికన్ పార్లమెంట్‌ని కోరారు. అమెరికా ఇమిగ్రేషన్ చట్టం స్ఫూర్తిని ప్రస్తుత విధానం ఉల్లంఘిస్తోందని, ఎఫ్-1 విద్యార్థులకు చదువు తర్వాత పనిచేసే అధికారాన్ని కల్పించరాదని అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్(యూఎస్‌సీఐఎస్) అధిపతిగా బాధ్యతలు చేపట్టనున్న జోసెఫ్ ఎడ్లో గతంలో ప్రకటించారు. ఆయన బాధ్యతలు చేపట్టిన వెంటనే ఓపీసీ ప్రోగ్రామ్‌ని రద్దు చేసేందుకు చర్యలు వేగవంతం చేసే అవకాశం ఉంది.మరిన్ని ఆంక్షలు..ఓపీటీ కింద పనిచేసే కాలంలో జీతంపై అందచేస్తున్న పన్ను మినహాయింపులను రద్దు చేయాలని కొందరు పార్లమెంట్ సభ్యులు ఒత్తిడి చేస్తున్నారు. ఈ ప్రతిపాదన చట్టరూపం దాలిస్తే విద్యార్థులపై పెను ఆర్థిక భారం పడనున్నది. వారికి లభించే వేతనంలో అధిక భాగం పన్ను రూపంలో కోతకు గురవుతుంది. ఓపీటీని రద్దు చేయడంతోనే ట్రంప్ సర్కార్ సరిపెట్టుకునే అవకాశం లేదు. స్టూడెంట్ అండ్ ఎక్స్‌చేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్(సెవీస్) సిస్టమ్‌లో ఉపాధి రికార్డులను 90 రోజుల్లో అప్‌డేట్ చేయని విద్యార్థులపై డిపోర్టేషన్ ప్రక్రియ చేపట్టనున్నట్లు ఐసీఈ హెచ్చరించింది. తమ వీసా హోదాను కోల్పోకుండా వెంటనే తమ రికార్డులను అప్‌డేట్ చేసుకోవాలని ఎస్ఈవీపీ విద్యార్థులకు సూచించింది.ఇదిలా ఉంటే, ఉద్యోగం చేయనప్పటికీ ఓపీటీ విద్యార్థులను ఉద్యోగం చేస్తున్నట్లు నకిలీ పే స్లిప్పులు జారీచేస్తున్న కంపెనీల యాజమాన్యాలపై అమెరికా అధికారులు ఇప్పుడు కన్నేశారు. అటువంటి చర్యలు చట్ట విరుద్ధమని, పట్టుబడినవారి వీసాలు రద్దు చేయడంతోపాటు అమెరికాలో విద్యార్థులు చట్టబద్ధంగా నివసించేందుకు అవసరమైన 1-20 ఫారాన్ని కూడా రద్దు చేస్తామని అధికారులు హెచ్చరికలు జారీచేశారు. ప్రతిపాదిత ఓపీటీ ప్రక్షాళన వల్ల అమెరికా ఉద్యోగ జీవితంపై ఆశలు పెట్టుకున్న వేలాది భారతీయ విద్యార్థుల భవితవ్యంపై ట్రంప్ కత్తి వేలాడుతోంది.

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కొత్త తంత్రం



**మాస్కో-నవభూమి:** రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మూడున్నరేళ్లుగా కొనసాగుతూ, నిరంతరం కొత్త వ్యూహాలను, పద్ధతులను ఆవిష్కరిస్తోంది. ఈ యుద్ధంలో రష్యా విస్తృతంగా వాడుతున్న డ్రోన్లు, ఉక్రెయిన్ సైన్యానికి పెను సవాలుగా మారాయి. ఈ డ్రోన్లు ముఖ్యంగా రహదారులపై, సైనిక స్థావరాలపై, చిన్న యూనిట్లపై దాడులు చేసి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. అత్యాధునిక ఎలక్ట్రానిక్ జామర్లతో ఈ డ్రోన్లను అడ్డుకోవడానికి ఉక్రెయిన్ ప్రయత్నించినా, రష్యా కొత్త డ్రోన్లు వాటిని కూడా అధిగమిస్తున్నాయి. చేపల వలలే ఆయుధంగా... ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ సైన్యం ఒక అసాధారణమైన, కానీ అత్యంత ప్రభావవంతమైన వ్యూహాన్ని అనుసరిస్తోంది. అదే సాధారణ చేపల వలలను డ్రోన్లను అడ్డుకోవడానికి ఉపయోగించడం. పట్టణ రహదారులపై, సైనిక వాహనాలు తిరిగే మార్గాల్లో, చిన్నపాటి సైనిక శిబిరాల వద్ద ఈ వలలను అడ్డంగా ఏర్పాటు చేస్తున్నారు. తక్కువ ఎత్తులో ఎగురుతూ, లక్ష్యం వైపు దూసుకువచ్చే డ్రోన్లు ఈ వలల్లో చిక్కుకొని కూలిపోతున్నాయి. సైనికాధికారులు చెబుతున్న దాని ప్రకారం, ఈ పద్ధతి వంద శాతం రక్షణ ఇవ్వలేకపోయినా, అనేక సందర్భాల్లో విజయవంతంగా డ్రోన్ దాడులను నిరోధించగలుగుతున్నారు. శత్రువు నేర్పిన విద్య ఇక్కడ గమనించాల్సిన ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ వలతంత్రాన్ని మొదట ఉపయోగించింది రష్యానే. యుద్ధం ప్రారంభంలో ఉక్రెయిన్ డ్రోన్లను అడ్డుకోవడానికి రష్యా ఇదే వ్యూహాన్ని వాడింది. ఇప్పుడు అదే వ్యూహాన్ని ఉక్రెయిన్ రష్యాపై ప్రయోగిస్తోంది. "నీవు నేర్పిన విద్యే నీరజాక్ష" అన్నట్లుగా, శత్రువు నేర్పిన విధానాన్ని తిరిగి వారిపైనే ప్రయోగించడం ఈ యుద్ధంలో ఒక అనూహ్యమైన మలుపు. -సాంకేతికతతో పాటు సాధారణ వ్యూహాల పాత్ర మొత్తంగా, ఉక్రెయిన్ సైన్యం చేపట్టిన ఈ వలతంత్రం ఒక విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఆధునిక యుద్ధంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంత ముఖ్యమో, అంతే స్థాయిలో సాధారణ, తక్కువ ఖర్చుతో కూడిన వ్యూహాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయని ఇది రుజువు చేసింది. ఈ ఉదాహరణ, యుద్ధంలో విజయం కేవలం ఆయుధాల శక్తిపైనే ఆధారపడదని, తెలివైన, వినూత్న వ్యూహాలపై కూడా ఆధారపడుతుందని చూపిస్తోంది.

# ట్రంప్ ప్రభుత్వ కొత్త బిల్లుతో అమెరికాలో భారతీయులకు ముప్పు!



**వాషింగ్టన్-నవభూమి:**అమెరికాలో నివసిస్తున్న వలసదారులకు, ముఖ్యంగా భారతీయులకు గతంలో ఉన్న కొన్ని సాధారణ కేసుల కారణంగా భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. గతంలో జరిగిన డ్రంక్ అండ్ డ్రైవ్ (డ్రంక్ అండర్ ద ఇన్ఫ్యూయేన్స్) కేసుల కారణంగా గ్రీన్‌కార్డు హోల్డర్లు.. వీసాదారులు ఇప్పుడు దేశ బహిష్కరణకు గురయ్యే ప్రమాదంలో పడ్డారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సర్కారు తాజాగా తీసుకువచ్చిన హెచ్.ఆర్.875 బిల్లు ఈ ఆందోళనలకు ప్రధాన కారణం. ఈ బిల్లుకు ఇప్పటికే ప్రతినిధుల సభలో ఆమోదం లభించింది, ఇప్పుడు అది సెనేట్‌లో చట్టంగా మారే దిశగా ముందుకు సాగుతోంది. బిల్లులో ప్రధాన ఉద్దేశాలు ఈ బిల్లు అధికారికంగా "జరిమీ అండ్ ఏంజల్ సీయా అండ్ సార్జెంట్ బ్రాండన్ మెన్డోజా ప్రొటెక్ట్ అవర్ కమ్యూనిటీస్ ఫ్రమ్ డ్రంక్ అండర్ ఇన్ఫ్లూయన్స్ ఆక్ట్" పేరుతో ప్రవేశపెట్టబడింది. దీని ఉద్దేశం ఒక్కటే.. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను వలసదారులకు సంబంధించిన ఇమ్మిగ్రేషన్ నేరంగా పరిగణించడం. - ఈ బిల్లు చట్టంగా మారితే జరిగే పరిణామాలు అమెరికా పౌరసత్వం లేని ఏ విదేశీయుడైనా మద్యం లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించి వాహనం నడిపితే అది దేశ బహిష్కరణకు లేదా అమెరికాలోకి ప్రవేశానికి నిషేధానికి దారి తీస్తుంది. పది లేదా ఇరవై ఏళ్ల క్రితం జరిగిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు కూడా ఈ కొత్త చట్టం వర్తిస్తుంది. గతంలో కేసు ముగిసినా, జరిమానా చెల్లించి బయటపడినా కూడా ఆ కేసులను తిరిగి పరిశీలించి దేశబహిష్కరణకు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఇమ్మిగ్రేషన్ న్యాయవాదుల ప్రకారం, ఈ బిల్లు చట్టంగా మారితే, నోటీసు పంపకుండానే లేదా వాదనకు అవకాశం ఇవ్వకుండానే బహిష్కరణ చర్యలు తీసుకునే ప్రమాదం ఉంది. - భారతీయులపై ప్రభావం అమెరికాలో పెద్ద సంఖ్యలో ఉన్న భారతీయ వలసదారులపై ఈ బిల్లు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. గ్రీన్‌కార్డు హోల్డర్లతో పాటు, హెచ్-1బీ, విద్యార్థి వీసాలపై ఉన్నవారు కూడా గతంలో ఇలాంటి కేసులను ఎదుర్కొన్నట్లయితే ఇకపై అమెరికాలో ఉండడానికి అవకాశం కోల్పోవచ్చు. వలసదారుల న్యాయవాది జోసెఫ్ ట్సాంగ్ మాట్లాడుతూ "పదేళ్ల క్రితం చిన్నపాటి కేసు ఎదుర్కొని కోర్టు నుంచి క్షమాపణతో బయటపడినా.. ఇప్పుడు ఆ కేసును మళ్లీ తెరచి వ్యక్తిని అమెరికా నుంచి పంపేస్తారు. వాదన చెప్పే అవకాశం కూడా ఇవ్వరు" అని హెచ్చరించారు.





## తేనె ఎక్కువగా తీసుకుంటున్నారా

ఏదీ అతి మంచిది కాదు. ఇదే తిండి విషయంలోనూ వర్తిస్తుంది. ఆరోగ్యానికి మంచిది కదా అని ఎక్కువగా తీసుకుంటే అనర్థాలు తప్పవు. తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. తేనె రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు చర్మానికి పోషణ కూడా కల్పిస్తుంది. కానీ తేనెను అతిగా తీసుకోవడం వలన నష్టాలు కూడా జరుగతాయి. అవేంటో తెలుసుకుందాం...

తేనె వలన రక్తంలో చక్కెర స్థాయులు పెరిగిపోతాయి. దీని వలన గుండె సంబంధిత వ్యాధులు తలెత్తే ప్రమాదముంది.

తేనెలో ఫ్రక్టోజ్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది కొందరిలో తొందరగా జీర్ణమవదు. కాబట్టి తేనె ఎక్కువగా తింటే ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు తలెత్తవచ్చు.

అధిక మొత్తంలో తేనె తీసుకోవడం వలన లోబీపీ బారిన పడే ప్రమాదముంది.

ఒక టీస్పూన్ తేనెలోనే 64 క్యాలరీలు ఉంటాయి. కాబట్టి అధిక మొత్తంలో తేనె తీసుకుంటే అధిక బరువు పెరుగుతారు.

తేనె తీసుకోవడం వలన దంత సమస్యలు కూడా వస్తాయి.

# అది అపురూప ఘట్టం



ఒకరికి ఒకరు స్ఫూర్తిగా ఎదిగిన నేపథ్యం. కష్టాన్ని పెట్టుబడిగా పెట్టి... స్వయంకృషితో సాధించిన విజయం. కానిస్టేబుల్ అయిన గురువుకు... అదే పోలీసు స్టేషన్‌కు ఎస్‌ఐగా వచ్చి అపురూప కానుక ఇచ్చారు ఓ శిష్యురాలు. ఆమే... రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ సబ్‌ఇన్‌స్పెక్టర్ (ప్రొబెషన్)గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జబీనా బేగం.

ఈ ప్రయాణంలో తనకు ప్రేరణగా నిలిచిన గురువు గురించి... సమస్యలు, సవాళ్లను అధిగమించి అందుకున్న లక్ష్యం గురించి ఆమె 'నవ్య'తో సంభాషించారు.

'సమస్యలు, సవాళ్లు అందరికీ ఎదురవుతాయి. వాటిని తట్టుకొని నిలబడితేనే జీవితం ముందుకు సాగుతుంది. ఈ తత్వం నాకు చిన్నప్పుడే బోధపడింది. అందుకే పేదరికం ప్రతిబంధకంగా మారినా... దాన్ని సాకుగా చూపి వెనకడుగు వేయదలుచుకోలేదు. ఎవరో వచ్చి ఏదో చేస్తారనీ ఎదురుచూడలేదు. నా కాళ్లపై నేను నిలబడాలని నిశ్చయించుకున్నాను. అనుకున్నది సాధించాను. వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం మక్త వెంకటాపూర్‌లో ఓ నిరుపేద కుటుంబం మాది. మా అమ్మ దౌలత్‌బేగం. నాన్న మహమ్మద్ షరీఫ్. మేం ముగ్గురు సంతానం. అన్నయ్య మహమ్మద్ సలీం, చెల్లెలు ఆఫ్రీన్‌బేగం. ఊళ్లో ఉన్న చిన్న కిరాణా దుకాణం మినహా మాకంటూ మరే ఆధారం లేదు. షాపు మీద వచ్చే కొద్దిపాటి ఆదాయంపైనే మా కుటుంబం అంతా ఆధారపడేది. ఈ పేదరికం నుంచి బయటపడాలంటే నాకున్న ఒకేఒక్క దారి చదువు. ఈ విషయం గ్రహించి, మానకుండా రోజూ బడికి వెళ్లేదాన్ని. ఏడో తరగతి వరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాను. ఎనిమిదో తరగతి రాజేంద్రనగర్ కస్తూర్బా



గాంధీ బాలికల విద్యాలయంలో చేరాను. పదో తరగతిలో మంచి మార్కులు రావడంతో... పరిగిలోని ప్రతిభ ప్రైవేటు జూనియర్ కాలేజీవారు ఉచితంగా సీటుతో పాటు స్కాలర్‌షిప్ కూడా ఇచ్చారు. ఇంటర్ తరువాత హైదరాబాద్‌లో డిగ్రీ చదివాను.

**పాఠాలు చెబుతూ...**

వెంకటాపూర్ మారుమూల గ్రామం. చిన్న తండా. అక్కడ కిరాణా దుకాణంపై వచ్చే ఆదాయం ఏ మూలకూ సరిపోయేది కాదు. ఆపై మా చదువులు. అమ్మానాన్నలకు తలకు మించిన భారమైంది. ఆర్థిక ఇబ్బందులనుంచి బయటపడడానికి మా ఊరు వదిలి, హైదరాబాద్ గౌలిదొడ్డికి వచ్చాం. అమ్మానాన్న... ఆ ప్రాంతంలోని రోడ్డు పక్కన చిన్న హోటల్ పెట్టారు. కానీ మా అందరి చదువులకూ ఆ సంపాదన సరిపోయేది కాదు. అమ్మానాన్న మా కోసం ఇంత కష్టపడుతున్నారు. వాళ్ల శ్రమ కొంతైనా తగ్గించాలన్న ఉద్దేశంలో డిగ్రీ అవ్వగానే నార్సింగిలోని రెసిడెన్షియల్ పాఠశాలలో పాఠాలు చెప్పాను. ఆ డబ్బు నా గ్రూప్స్ కోచింగ్‌కు ఉపయోగపడింది.

**ఆ తపనతోనే...**

నా చుట్టూ ఉన్నవారితో పోలిస్తే నాకంటూ ఒక ప్రత్యేకత ఉండాలని కోరుకొంటాను. బడి వయసులో అయినా... చేసే ఉద్యోగంలో అయినా! చదువుకొనే రోజుల్లో నేను స్కూల్ లీడర్‌ని. అంతేకాదు.. టీచర్లు చెప్పే పాఠాలు అర్థంకాని కొందరు తోటి విద్యార్థులకు వివరించి చెప్పేదాన్ని. పాఠ్యాంశాలపై పట్టు సాధించడానికి అది నాకు ఉపయోగపడింది. అన్నిటికీ మించి మా అమ్మకు నాపై నమ్మకం. నేను ఏంచేసినా ముందు అమ్మకు చెబుతాను. అన్నయ్య కూడా ఎంతో సహకారం అందించాడు. వారి ప్రోద్బలంవల్లే కట్టుబాట్లను దాటి నేను లక్ష్యం వైపు వెళ్లగలిగాను.

**స్నేహితుల సహకారం...**

పెళ్లయితే ఆగింది. కానీ పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలంటే ఖర్చుతో కూడుకున్నది. అంత డబ్బు సమకూర్చే వెసులుబాటు మా ఇంట్లో లేదు. తినడానికి తిండి కూడా లేని సందర్భాలు అనేకం ఉన్నాయి. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో నా స్నేహితులు మమత, షహనాజ్ నన్ను ఆదుకున్నారు. ఏడాదిపాటు వాళ్ల ఇళ్లల్లోనే ఉన్నాను. ఓయూలో మరో స్నేహితురాలు అనూష దగ్గర కొన్ని నెలలు ఉన్నాను. తన కార్డు మీదే భోజనం చేసేదాన్ని. తెలిస్తే బాధపడతారని ఈ విషయం ఇవాల్టి వరకు ఇంట్లోవాళ్లకు చెప్పలేదు. అలా మా ఇంటికి వెళ్లకుండా ఏడాదికి పైగా గ్రూప్స్‌కు సన్నద్ధమయ్యాను. ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నది నా పట్టుదల. అయితే పోలీసు కొలువు కోరుకోలేదు. కానీ గత ఏడాది పరీక్షలు రాస్తే ఎస్‌ఐ ఉద్యోగం వచ్చింది. అంతే... మా ఇంట్లోవాళ్ల ఆనందానికి అవధులు లేవు. దీని వెనుక నా పట్టుదల, కృషి మాత్రమే కాదు... మా గురువుగారు ఇంటర్ తరువాత, ఉద్యోగం వచ్చేవరకు నాకు మార్గదర్శనం చేశారు. నా స్నేహితులు నాకు అండగా నిలిచారు. వారందరి ప్రోత్సాహం, సహకారం వల్లే ఇది సాధ్యమైంది. ప్రస్తుతం మా చెల్లెలు కూడా కానిస్టేబుల్‌గా ఎంపికైంది.

**ఉద్వేగ క్షణం...**

మా గురువు లాల్యానాయక్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఎంఎ, బీఎడ్ పూర్తి చేశారు. కొన్నాళ్లు లెక్చరర్‌గా పని చేశారు. కరోనా సమయంలో కళాశాల మూతపడటంతో ఉపాధి కోల్పోయారు. పోటీ పరీక్షలకు సిద్ధమై, 2020లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. ప్రస్తుతం మొయినాబాద్ పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్నారు. ఇప్పుడు నేను ఏడాది శిక్షణ పూర్తి చేసుకొని అదే పోలీసు స్టేషన్‌కు ఎస్‌ఐ (ప్రొబెషన్)గా వచ్చాను. స్టేషన్‌లోకి అడుగుపెట్టే సమయంలో... ప్రధాన ద్వారం వద్ద కానిస్టేబుల్‌గా మా గురువు నాకు సెల్యూట్ కొట్టినప్పుడు ఎంతో ఉద్వేగానికి లోనయ్యాను. తన శిష్యురాలిని తనకంటే ఉన్నత స్థానంలో చూసి ఆయన మురిసిపోయారు. ఎంతో గర్వపడ్డారు. నా జీవితంలోనే అపురూప ఘట్టం అది. ఇద్దరి నేపథ్యం ఒక్కటే... పేదరికం. దృఢ సంకల్పంతో దాన్ని అధిగమించి అనుకున్నది సాధించాం. నాలాంటి అమ్మాయిలకు చెప్పేది ఒక్కటే... నిబద్ధతతో కష్టపడితే ఏదీ అసాధ్యం కాదు."

# వారి వేదనకు ఉపశమనంగా..

అనస్థీషియాలజిస్టుగా క్యాన్సర్ రోగుల బాధ, వారి బంధువుల వేదన గమనించి తీవ్రంగా కదిలిపోయారు డాక్టర్ మామి పరిజా. వారికి ఉపశమనం కలిగించడానికి ఆమె చేపట్టిన ప్రయత్నం... 800కు పైగా కుటుంబాలకు అండగా నిలిచింది. ఒడిశాకు చెందిన మామి పరిజా సేవా ప్రయాణం గురించి ఆమె మాటల్లోనే...

"డాక్టర్! నా కణితిని తొలగిస్తే ప్రమాదం ఏదైనా ఉంటుందా? ఆపరేషన్ తరువాత అంతా బాగుంటుందా? ఇంకొన్నాళ్ళు బతుకుతానా? నా నొప్పి తగ్గిపోతుందా?... ఆపరేషన్ థియేటర్‌లో రోగులతో, వారి బంధువులతో జరిగే సంభాషణలో నాకెం ఎదురయ్యే ప్రశ్నలివి. వాటికి నా దగ్గర సమాధానం ఉండేది కాదు. ఆ రోగుల పరిస్థితిని తలచుకొని నాకు రాత్రిళ్ళు నిద్రపట్టేది కాదు. వివిధ దశల్లో శస్త్రచికిత్సలు చేయించుకొనే ఆ రోగులు నా కళ్ళ ముందు కదులుతూ ఉండేవారు.

**పదే పదే అదే ఆలోచన...**

మాది ఒడిశాలోని భువనేశ్వర్. అక్కడే వివిధ ఆసుపత్రుల్లో అనస్థీషియాలజిస్టగా పని చేశాను. క్యాన్సర్ రోగులను చూస్తున్నప్పుడు 'వారి బాధను తగ్గించే మార్గం ఏదీ లేదా?' అనే ఆలోచన నా మనసులో పదే పదే తిరుగుతూ ఉండేది. ఆ దిశగా ఒక ఆచరణీయమైన మార్గం కోసం వెతుకుతున్న సమయంలో... నా బాల్య స్నేహితురాలు నమ్రత మా ఆసుపత్రికి వచ్చింది. రోగుల్ని చూసి ఆమె తీవ్రంగా చలించిపోయింది. అప్పుడే నా ఆలోచనలను ఆమెతో పంచుకున్నాను. "దీనికి పరిష్కారం ఏమిటి?" అని అడిగింది తను. "పేద, దిగువ మధ్య తరగతి కుటుంబాలకు చెందిన రోగులకు ఎక్కువకాలం ఆసుపత్రుల సంరక్షణలో ఉండే ఆర్థిక స్తోమత ఉండదు. వాళ్ళకు నిపుణుల పర్యవేక్షణలో పెయిన్ మేనేజిమెంట్, ఉపశమన సేవలు అవసరం. ఇళ్ళ దగ్గర అవి లభించడం కష్టం. ప్రత్యేకంగా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి... ఈ సేవలు అందిస్తే వారికి ఊరటగా ఉంటుంది. కానీ దానికి ఖర్చవుతుంది. మానవ వనరులు కూడా అవసరం అవుతాయి" అని చెప్పాను. "ఈ ఊర్లో నాకు ఒక ఇల్లుంది. సిబ్బంది సంగతి నువ్వు చూసుకుంటానంటే... ఆ ఇంట్లో మనం ఒక కేంద్రాన్ని ప్రారంభించవచ్చు" అంది నమ్రత. అలా 2012లో... కొద్దిమంది రోగులతో మా చిన్న ప్రయత్నం ప్రారంభమయింది. ఈ సంగతి తెలిసి మరికొందరు మిత్రులు మాతో కలిశారు.

**ఆ సంఘటనలు ఆవేదన కలిగించాయి...**

మొదట్లో మా 'పాలియేటివ్ కేర్ సెంటర్'... అవుట్‌పేషెంట్ విభాగంగా పని చేసేది. వచ్చిన రోగులకు కౌన్సెలింగ్ చేసేవాళ్ళం. వ్యాధి నియంత్రణకోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికీ, వారి కుటుంబ సభ్యులకు వివరించేవాళ్ళం. నొప్పి నివారణ మందులను పంపిణీ చేసేవాళ్ళం. క్యాన్సర్ తొలిదశలో ఉన్నవారిని నిపుణులు ఉన్న ఆసుపత్రులకు రిఫర్ చేసి, ఆయా యాజమాన్యాల సహకారంతో చికిత్సలకు సాయపడేవాళ్ళం. కానీ ఈ క్రమంలో మాకు కొన్ని చేదు అనుభవాలు ఎదురయ్యాయి. అవగాహన లోపం, చికిత్సలు మధ్యలో మానెయ్యడం, శస్త్రచికిత్సల తరువాత తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల కొందరు రోగులు మరణించిన సంఘటనలు ఆవేదన కలిగించాయి. దీంతో క్యాన్సర్ బాగా ముదిరిన దశలో ఉన్నవారికి, శస్త్ర చికిత్సలు చేయించుకున్నవారికి పూర్తిస్థాయిలో ఉపశమన సేవలను అందించడం కోసం... 'అమృతధార ట్రస్ట్' పేరిట ఒక సంస్థను 2019లో ఏర్పాటు చేశాం.

**ఉపశమనం, స్వస్థతే ధ్యేయం...**

ప్రస్తుతం భువనేశ్వర్‌లో మాకు రెండు కేంద్రాలున్నాయి. రోగులు బస



చేయడానికి వసతి ఉంది. డేకేర్ విభాగంలో తీవ్రమైన నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, క్యాన్సర్ గాయాలకు డ్రెస్సింగ్, ఇతర ప్రక్రియలు నిర్వహిస్తున్నాం. మాకు ప్రత్యేకంగా ఒక ఫార్మసీ కూడా ఉంది. మా నర్సులు రోగులకు రోజూ కాల్ చేసి... వారి పరిస్థితి గురించి వివరాలు తెలుసుకుంటారు. వాటిని ఎప్పటికప్పుడు నమోదు చేస్తారు. రోగులు రాలేని పక్షంలో... మా సిబ్బంది వారి ఇళ్ళకు వెళ్తారు. డేకేర్, హోమ్ విజిట్స్ ద్వారా నొప్పి నిర్వహణ, మందులు వేసుకోవడంలో సహాయం, పరిశుభ్రతను పాటించేలా చేయడం, క్యాన్సర్ విషయంలో ఉన్న అపోహలను, భయాన్ని తొలగించడం, కౌన్సెలింగ్ సేవలను మేము అందిస్తున్నాం. ఇప్పటివరకూ 800కు పైగా కుటుంబాలు మా సాయాన్ని అందుకున్నాయి. మృతి చెందిన రోగుల కుటుంబాలకు కూడా వివిధ మార్గాల్లో సాయం అందేలా చూస్తున్నాం. ట్రస్ట్‌కు అయ్యే ఖర్చు మొత్తాన్ని మా సభ్యుల కుటుంబాలు, స్నేహితులు, శ్రేయోభిలాషుల ద్వారా సమకూర్చుకుంటున్నాం. కిందటి ఏడాది ... ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ చేతుల మీదుగా 'దేవి' పురస్కారం అందుకున్నాను. పలు ఇతర సంస్థల నుంచి కూడా మా సంస్థకు గుర్తింపు లభించింది. రోగులకు ఉపశమనం, స్వస్థత కలిగించాలనే మా సంకల్పాన్ని ఇవన్నీ బలోపేతం చేస్తున్నాయి. ఒడిశా అంతటా, భవిష్యత్తులో ఇతర ప్రాంతాల్లో సమగ్రమైన ఉపశమన చికిత్సను అందించాలన్నది మా లక్ష్యం."

## జంక్ ఫుడ్ మీద మోజు ఎందుకు?

ఉదయం నిద్ర లేవగానే మన రక్తంలోని చక్కెర మోతాదులు తక్కువగా ఉండి, వాటిని స్థిరీకరించడం కోసం శరీరం సమతులాహారాన్ని కోరుకుంటుంది. కాబట్టి శరీరం, చక్కెర లేదా కొవ్వులతో కూడిన ఆహారానికి బదులుగా మాంసకృత్తులు, సంక్లిష్టమైన పిండిపదార్థాలు కలిగిన సమతులాహారాన్ని కోరుకుంటుంది. నిద్రలో ఆకలిని తగ్గించే లెప్టిన్ హార్మోన్ మోతాదు పెరిగి, ఆకలిని ప్రేరేపించే గ్రెలిన్ మోతాదు తగ్గుతుంది. అలాగే నిద్రలో శరీరంలో నీటి శాతం కూడా తగ్గిపోతుంది. దాంతో ఉదయం నిద్ర లేవగానే శరీరంలో నీటి మోతాదును పెంచే పోషకభరిత ఆహారం వైపే మొగ్గు చూపుతూ ఉంటాం. అయితే రాత్రి వేళ రక్తంలో చక్కెర మోతాదులు తగ్గి లేదా భావోద్వేగాలు ప్రేరేపితమమై, జంక్ తినాలనే కోరిక పెరుగుతుంది. జంక్ ఫుడ్ మీదకు మనసు మళ్లకుండా చేయడంలో మన హార్మోన్లు ప్రధాన పాత్ర పోషిస్తూ ఉంటాయి. ఎప్పుడైతే రక్తంలో చక్కెర మోతాదులు అదుపు తప్పుతాయో, నిద్రలేమి, పోషకలోపాలు వేధిస్తాయో, భావోద్వేగాలు అదుపు తప్పి, హార్మోన్లు క్రమం తప్పి, ఆహారం మీద యావ పెరుగుతుంది.

రక్తంలో చక్కెర మోతాదులు తగ్గితే, తక్షణ భర్తీ కోసం శరీరం పరితపిస్తుంది. అలాంటి సందర్భాల్లో అత్యధిక క్యాలరీలతో కూడిన ఆహార పదార్థాలు, పానీయాల వైపు మనసు సాగుతుంది. అవి శీతాల పానీయాలు కావచ్చు. లేదా చక్కెర కలిపిన టీ, కాఫీలూ కావచ్చు. సరిపడా నిద్ర లేనప్పుడు కూడా ఆకలి హార్మోన్ గ్రెలిన్ ఆకలిని విపరీతంగా పెంచేస్తుంది. సాధారణంగా ఉదయం వేళ ఈ హార్మోన్ మోతాదు తక్కువగానే ఉంటుంది. కానీ హార్మోన్ అసమతౌల్య సమస్య ఉన్నవాళ్లలో గ్రెలిన్ మోతాదు పెరిగి ఆకలి పెరుగుతుంది. ఆకలిని పెంచే పోషకలోపాలు, క్యాల్షియం, ప్రొటీన్ లోపాలకు సూచికలు. రాత్రి భోజనం తర్వాత తీపి తినాలనే కోరిక వేధిస్తుంటే, ఆ భోజనంలో సరిపడా పీచు, ప్రొటీన్, సంక్లిష్టమైన పిండిపదార్థాలు లేవని అర్థం. పాలిష్ పట్టిన బియ్యం, మైదాతో తయారైన పదార్థాలు, లేదా బంగాళా దుంపలతో రాత్రి భోజనాన్ని ముగిస్తే, రక్తంలో చక్కెర మోతాదులు అకస్మాత్తుగా పెరిగిపోయి, వెంటనే చక్కెర మోతాదులు అంతే వేగంగా పడిపోతాయి. ఈ పరిస్థితి కూడా తీపి పదార్థాల వైపు ఆకర్షిస్తుంది. ఆకలిని ప్రేరేపించి, మనసును జంక్ దారి పట్టించే పరిస్థితికి దూరంగా ఉండాలంటే పోషకాలు సరిపడా ఉండే సమతులాహారాన్ని ఎంచుకోవాలి. కంటి నిండా నిద్ర పోవడం కూడా తప్పనిసరి.



## ఝుంకామెరుపుల్

చెవులకు చిట్టి పొట్టి పోగులు ధరించే రోజులు పోయాయి. ఇప్పుడంతా భారీ ఝుంకాల ఫ్యాషనే! పెళ్లిళ్ల సీజన్లో ఇలాంటి భారీ ఝుంకాలకు గిరాకీ ఎక్కువ. కాబట్టి తాజాగా మహిళలను ఆకట్టుకుంటున్న ఈ ఫ్యాషన్ గురించి తెలుసుకుందామా?

దక్షిణ భారత మూలాలు కలిగిన సంప్రదాయ ఆలయ ఆభరణాలైన ఝుంకాలు గుడి గంట ఆకారంలో తయారవుతూ ఉంటాయి. ఆకారంలో పెద్దవిగా, బరువుగా ఉండే ఈ ఆభరణాలు కాలక్రమేణా కొత్త హంగులు అద్దుకుంటూ వినూత్నమైన డిజైన్లతో రూపొందడం మొదలుపెట్టాయి. ప్రారంభంలో దక్షిణ భారత దేశంలోని భరతనాట్య కళాకారిణులు చంప సరాలతో కలిపి వీటిని ధరించడం మొదలుపెట్టారు. ప్రాంతాన్ని బట్టి భిన్నమైన పేర్లను పొందిన ఈ ఆభరణాలను రాజస్థాన్‌లో మీనాకారి ఝుంకాలుగా పిలుస్తూ ఉంటారు. ఆ ప్రాంతంలో ఇవి పూలు, నెమలి డిజైన్లతో రూపొందుతూ ఉంటాయి. బంగారం, వెండి, వజ్రాలతో రూపొందే ఝుంకాలు వేర్వేరు పరిమాణాలు, డిజైన్లలో మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.

**వేర్వేరు నమూనాల్లో...**

గుండ్రని, గంటాకారపు, చంద్రాకారపు, శంఖాకార ఝుంకాలు తయారవుతూ ఉంటాయి. వీటిలో పెద్దవీ, చిన్నవీ ఉంటాయి. అయితే ఆకారంలో పెద్దవిగా ఉండే వాటిని అన్ని సందర్భాల్లో ధరించడం వీలు కాదు కాబట్టి వాటిని స్టడ్‌గా, ఝుంకాగా వేర్వేరుగా విడదీసే వీలుండే డిటాచబుల్ నమూనాలు కూడా దొరుకుతున్నాయి. వీటికి మ్యాచ్ అయ్యే చంపసరాలు కూడా అందుబాటులో ఉంటున్నాయి. కాబట్టి పెళ్లిళ్లు లాంటి వేడుకల్లో భారీ ఝుంకాలనూ, రోజువారీ వాడుక కోసం తేలికపాటి ఝుంకాలను ఎంచుకోవచ్చు. మరీ ముఖ్యంగా సంప్రదాయ వేడుకల్లో టెంపుల్ జ్యువెలరీ విభాగానికి చెందిన ఝుంకాలు చాలా బాగుంటాయి.

**నప్పేవాటిని ఎంచుకుని...**

ఝుంకాలు భారీగా ఉన్నప్పుడు మెడలో తేలికపాటి ఆభరణాలు ధరించాలి. మెడలో వేసుకునే నెక్లెస్ లేదా చోకర్ భారీగా ఉన్నప్పుడు తేలికపాటి ఝుంకాలు పెట్టుకోవాలి. అలాగే వస్త్రధారణను బట్టి అందుకు తగిన ఝుంకాలను ఎంచుకుంటూ ఉండాలి. ఇలా వేడుక, సందర్భం, వస్త్రధారణల ఆధారంగా తగిన ఝుంకాలను ధరిస్తే చూపరులను ఇట్టే ఆకట్టుకోవచ్చు.



# నవ బిజినెస్




## సూచీలకు భారీ నష్టాలు.. సెన్సెక్స్ 850 పాయింట్లు డౌన్..



**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అదనపు సుంకాల విషయంలో ఎలాంటి మినహాయింపూ లభించకపోవడంతో మదుపర్లు అప్రమత్తమయ్యారు. భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే ఉత్పత్తులకు బుధవారం నుంచి అదనపు సుంకాలు వర్తిస్తాయి. ఈ సుంకాల నుంచి ట్రంప్ మినహాయింపు ఇస్తారని అందరూ భావించారు. అయితే అలాంటిదేమీ లేకపోవడంతో సూచీలు భారీ నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలతో రోజును ముగించాయిసోమవారం ముగింపు (81, 635)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 300 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది ఒక దశలో దాదాపు 1000 పాయింట్లు కోల్పోయి 80, 685 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకింది. చివరకు సెన్సెక్స్ 849 పాయింట్ల నష్టంతో 80, 786 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 255 పాయింట్ల నష్టంతో 24, 712 వద్ద స్థిరపడిందిఎన్సెక్స్‌లో బ్రిటానియా, ఎయిచర్ మోటార్స్, హెచ్‌యూఎల్, గ్రాన్యుయల్స్ ఇండియా, మారుతీ సుజుకీ షేర్లు లాభాలను ఆర్జించాయి. వోడాఫోన్ ఐడియా, కేఫిన్ టెక్, వేదాంత, పీజీ ఎలక్ట్రోప్లాస్ట్, ఏంజెల్ వన్ షేర్లు నష్టాల బాటలో నడిచాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 935 పాయింట్లు కోల్పోయింది. బ్యాంక్ నిఫ్టీ 688 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం

## మోదీ చేతుల మీదుగా మారుతీ సుజుకీ ఈవీ ప్రారంభం..



**హన్సల్‌పూర్-నవభూమి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళ వారం గుజరాత్‌లోని హన్సల్‌పూర్‌లో రెండు కీలక ప్రాజెక్టులకు అంకురార్పణ చేశారు. మారుతీ సుజుకీ మోటార్ ప్లాంట్‌లో మొట్టమొదటి గ్లోబల్ స్ట్రాటజిక్ బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనం 'ఇ-విటారా'తో పాటు కొత్త హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్ ఉత్పత్తి చేసే ప్లాంటును ప్రధాని జెండా ఊపి ఆరంభించారు. ఇ-విటారా భారతదేశంలో పూర్తి స్థాయిలో తయారుచేసిన తొలి ఎలక్ట్రిక్ కారు. 100 కంటే ఎక్కువ దేశాలకు రవాణా చేయాలనే లక్ష్యంతో ఈ ప్లాంట్ మొదలైంది. క్లీన్ ఎనర్జీ తయారీ, గ్రీన్ మొబిలిటీకి ప్రపంచ కేంద్రంగా మారాలనే భారతదేశం ఆశయంలో ఇదొక కీలక ముందడుగు. ఈ కార్యక్రమానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనో కూడా హాజరయ్యారు. అహ్మదాబాద్‌లోని హన్సల్‌పూర్‌లో సుజుకీ మోటార్ ప్లాంట్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుజుకీ తయారుచేసిన మొట్టమొదటి బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనం అయిన ప్రారంభించారు. భారతదేశంలో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకీ జనవరి 2025లో జరిగిన ఇండియా మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో 'ఇ-విటారా'ను ప్రదర్శించింది. పూర్తి స్థాయిలో ఇండియాలో తయారైన ఈ ఈవీ కారును జపాన్, యూరోపియన్ మార్కెట్లతో సహా 100 కంటే ఎక్కువ దేశాలకు ఎగుమతి చేసే దిశగా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. 80 శాతం బ్యాటరీ భాగాలు స్వదేశంలోనే..ఎలక్ట్రిక్ వాహనాల ఎగుమతి ప్రారంభంతో పాటు డెన్సో, తోషిబా, సుజుకీల జాయింట్ వెంచర్ అయిన లిథియం-అయాన్ బ్యాటరీ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల స్థానిక ఉత్పత్తిని ప్రధాని మోదీ ఆరంభించారు. ఇందువల్ల 80 శాతం హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ భాగాలు స్వదేశంలోనే ఉత్పత్తి అవుతాయి. ఇది దేశంలో EV బ్యాటరీ ఉత్పత్తిని పెంచేందుకు దోహదపడుతుంది. తద్వారా భారత్ దిగుమతి కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది.

మారుతీ సుజుకీ తన తొలి ఎలక్ట్రిక్ కారును 2025 జనవరిలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ కారు రెండు బ్యాటరీ వేరియంట్లలో లభ్యం అవుతుంది. 49 బ్యాటరీ 144 hp శక్తిని,189 టార్క్ ఉత్పత్తి చేస్తుంది. అలాగే 61kWh బ్యాటరీ 174 శక్తిని, 189 Nm టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ భారీ బ్యాటరీ వేరియంట్ సుమారు 500 కి.మీ. పైగా రేంజ్ కలిగి ఉందని కంపెనీ వెల్లడించింది. మారుతీ సుజుకీ ఇ-విటారా ఉత్పత్తికి రూ. 2,100 కోట్లు ఖర్చు చేసింది. ఈ కారును 100 దేశాలకు ఎగుమతి చేయడం ద్వారా భారతదేశాన్ని గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని సుజుకీ మోటార్ కార్పొరేషన్ అధ్యక్షుడు తోషిహిరో సుజుకీ గతంలో పేర్కొన్నారు. ఈవీ వినియోగాన్ని మెరుగుపరిచే దిశగా, మారుతీ సుజుకీ మొదటి దశలో 100 నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనుంది. అదేవిధంగా, ఈ కార్లు కొనుగోలు చేసే వినియోగదారులకు స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టాలేషన్ సపోర్ట్ కూడా అందించనున్నారు. ప్రతి 5-10 కిలోమీటర్లకు ఛార్జింగ్ స్టేషన్ ఉండేలా మారుతీ సుజుకీ ప్రణాళికలు సిద్ధం చేసింది. భారతదేశంలోని నాలుగు ప్లాంట్లలో 2.6 మిలియన్ల వార్షిక ఉత్పత్తి సామర్థ్యం కలిగిన మారుతి సుజుకీ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ఇ-విటారా తయారుచేస్తుంది. 25లో ఈ కంపెనీ 3.32 లక్షల వాహనాలను ఎగుమతి చేసింది. మన దేశంలో 19.01 లక్షల యూనిట్లను విక్రయించినట్లు తెలుస్తోంది. ఈ విటారా ప్రారంభంతో భారతదేశం అధికారికంగా సుజుకీ ఎలక్ట్రిక్ వాహనాల ప్రపంచ తయారీ కేంద్రంగా మారింది.

## పసిడి ధరల్లో తగ్గుదల.. నేటి రేట్స్ ఎలా ఉన్నాయంటే..



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో బంగారం ధరలు మరోసారి స్వల్పంగా తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,01,500గా ఉంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం రేటు రూ.93040గా ఉంది ఇక 18 క్యారెట్‌ల పసిడి రేటు రూ.76130గా ఉంది. వెండి ధరల్లో మాత్రం కాస్త పెరుగుదల కనిపించింది. కిలో వెండి ధర ప్రస్తుతం రూ.1,21,000లకు చేరుకుంది. మరోవైపు, 10 గ్రాముల ప్లాటినం ధర స్వల్పంగా తగ్గి రూ.38,110కు చేరుకుంది.

దేశంలోని వివిధ నగారల్లో పసిడి(24కే, 22కే, 18కే) రేట్స్
చెన్నై: రూ.1,01,500 రూ.93,040 రూ.76,990
ముంబయి: రూ.1,01,500 రూ.93,040 రూ.76,130
ఢిల్లీ: రూ.1,01,650 రూ.93,190 రూ.76,250
కోల్‌కతా: రూ.1,01,500 రూ.93,040 రూ.76,130
బెంగళూరు:రూ.1,01,500 రూ.93,040 రూ.76,130
హైదరాబాద్: రూ.1,01,500 రూ.93,040 రూ.76,130
కేరళ: రూ.1,01,500 రూ.93,040 రూ.76,130
పుణె: రూ.1,01,500 రూ.93,040 రూ.76,130
వడోదరా: రూ.1,01,550 రూ.93,090 రూ.76,170
అహ్మదాబాద్: రూ.1,01,550 రూ.93,090 రూ.76,170

## ఫ్లిప్‌కార్ట్‌లో 2.2 లక్షల సీజనల్ ఉద్యోగాలు

**న్యూఢిల్లీ-నవభూమి:** ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ రాబోయే పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని సరఫరా, లాజిస్టిక్స్, డెలివరీ విభాగాల్లో 2.2 లక్షల సీజనల్ ఉద్యోగాలను సృష్టించింది. ఇది కాకుండా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో కేవలం పండగల కోసం ఏర్పాటు చేసిన డెలివరీ కేంద్రాల్లో మరో 650 ఉద్యోగాశాలు అందుబాటులోకి రానున్నట్టు కంపెనీ తెలిపింది. కంపెనీలో మహిళా నియామకాలు 10 శాతం పెరగనున్నట్టు వెల్లడించింది. అలాగే దివ్యాంగులకు కూడా ఈ పండగ సీజన్‌లో మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్టు ఫ్లిప్‌కార్ట్ తెలిపింది.

## సమాజంలోని సముదాయాలను కలుపుకుని వెళుతూ, ప్రారంభ క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం దేశవ్యాప్తంగా సంజీవని 2025 అవగాహన కార్యక్రమం




**న్యూఢిల్లీ-నవభూమి:** ఫెడరల్ బ్యాంక్ హార్మిస్ మెమోరియల్ ఫౌండేషన్, న్యూస్ 18 నెట్‌వర్క్, నాలెడ్జ్ పార్ట్‌నర్ టాటా ట్రస్ట్‌లు సంయుక్తంగా నిర్వహించిన సంజీవని జాతీయ సమావేశం మూడవ ఎడిషన్ విజయవంతంగా ముగిసింది. భారతదేశంలో వృద్ధి చెందుతున్న క్యాన్సర్ భారాన్ని ఎదుర్కొనేందుకు ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వం, పౌర సమాజం, ప్రైవేట్ రంగానికి చెందిన కీలక స్వరాలను ఒకచోటుకు చేర్చింది. భారత్‌లో 2025 చివరి నాటికి సాలీనా క్యాన్సర్ కేసులు 1.57 మిలియన్లకు చేరుకుంటాయని అంచనా కాగా, వీటిలో 70% కన్నా ఎక్కువ ఇప్పటికీ చివరి దశల్లోనే బయటపడుతున్నాయి. ఈ సమావేశం జాతీయ ప్రతిస్పందనకు అనుగుణంగా అవగాహన నుంచి సకాలంలో చర్యకు మార్చడంపై దృష్టి సారించింది. సంజీవని 700 రోజులకు పైచిలుకు నిర్వహించిన ప్రచారం, అధిక ప్రభావంతో, పలు వేదికల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలతో ప్రజలకు చేరువైంది. న్యూస్ 18 టీవీ నెట్‌వర్క్ సహకారంతో 600 మిలియన్లకు పైగా ప్రజలను చేరుకోవడంతో పాటు 13 మిలియన్లకు పైగా డిజిటల్ ఎంగేజ్‌మెంట్లను సృష్టించింది. క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు, పాఠశాల వర్క్‌షాప్‌లు, కార్పొరేట్ ఆరోగ్య కార్యక్రమాలు, క్యాన్సర్‌ను జయించిన వారి జీవిత అనుభవాలను కేంద్రీకరించే కథ చెప్పడం వంటివి క్షేత్ర స్థాయిలో చేపట్టింది. ప్రముఖ నటి, సంజీవని రాయబారి విద్యాబాలన్‌కు ఈ లక్ష్యం చాలా వ్యక్తిగతమైనది. "మనల్ని మనం ప్రాధాన్యతనిచ్చుకుంటూ, సంక్షోభం వచ్చేంత వరకు వేచి ఉండటం మానేయాలి" అని క్యాన్సర్ బారి నుంచి ప్రాణాలతో బయటపడిన వారి పక్కన నిలబడి చెప్పింది. "క్యాన్సర్ శరీరాన్ని మాత్రమే ప్రభావితం చేయదు- ఇది గుర్తింపు, విశ్వాసాన్ని కుటుంబాన్ని దెబ్బతీస్తుంది. కానీ, సమస్యను ముందస్తుగా గుర్తించడం మనకు శక్తిని ఇస్తూ, ఇది చికిత్సకు మనకు సమయాన్ని అందిస్తుంది. ఇది మనకు ఆశను కల్పిస్తుందిక్" అని ఆమె స్వీయ-అంగీకారం, సమాజం నుంచి వచ్చే పరివర్తన శక్తికి సంబంధించిన అంశాలపై ఆమె సమగ్రంగా మాట్లాడారు. ఈ సమావేశం అత్యంత అద్భుతమైన క్షణాలలో 'అంతరాత్మ' ఒకటి. ఇది క్యాన్సర్ నుంచి బయటపడటమే కాకుండా నిపుణులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, సృష్టికర్తలుగా జీవితాన్ని తిరిగి ప్రారంభించిన వ్యక్తులను అత్యద్భుతంగా చేసిన ర్యాంప్ వాక్ అందరినీ ఆకట్టుకుంది. వారి ఉనికి స్పష్టమైన సందేశాన్ని పంపింది. క్యాన్సర్ మనుగడ కథ ముగింపు కాదు, శక్తివంతమైన కొనసాగింపు. క్యాన్సర్ ప్రతిస్పందన ముఖ్యమైన అంశాలుగా గౌరవం, అందుబాటు, తదుపరి సంరక్షణ ప్రాముఖ్యతకు సంబంధించి వారు స్వరాన్ని వినిపించారు.

ఈ సమావేశంలో మహారాష్ట్ర ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ గౌరవ మంత్రి ప్రకాష్ అబిత్కర్ మాట్లాడుతూ, ఫెడరల్ బ్యాంక్, న్యూస్ 18 నెట్‌వర్క్, టాటా ట్రస్ట్ మధ్య భాగస్వామ్యం ప్రశంసనీయం. వారి మద్దతుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మహారాష్ట్ర, భారతదేశంలో వృద్ధి చెందుతున్న క్యాన్సర్ కేసులకు అత్యవసరంగా సంయుక్త చర్యలు అవసరం. సంజీవని వంటి కార్యక్రమాలలో కనిపించే విధంగా ప్రభుత్వం, సమాజంతో కలిసి పనిచేయడం ద్వారా అద్భుతమైన ఫలితాలను వస్తాయి. కేంద్రం, మహారాష్ట్ర ప్రభుత్వాలు క్యాన్సర్ నివారణకు చికిత్సకు కట్టుబడి ఉండగా, 8 రోజుల సంరక్షణ కేంద్రాలు ఇప్పటికే రేడియేషన్‌ను, కీమోథెరపీని అందిస్తున్నాయి. సివిల్ ఆసుపత్రులలో మరో 26 కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికను సిద్ధంచేసుకున్నాయి. ఫిబ్రవరి 4న మహాత్మా పూలే ఆరోగ్య జాగృతి ప్రారంభించినప్పటి నుంచి 2.5 కోట్లకు పైగా గ్రామీణ మహిళలకు రొమ్ము, నోటి గర్భాశయ క్యాన్సర్‌ల కోసం పరీక్షలు జరిగాయి. ఇది ముందస్తుగా గుర్తించడంతో పాటు సకాలంలో చికిత్సకు అనుమతిస్తుంది. ప్రజల అవగాహన, సమాజ భాగస్వామ్యం చాలా ముఖ్యం. ఈ పోరాటంలో పాల్గొనాలని, స్క్రీనింగ్‌ను ప్రోత్సహించాలని, ప్రాణాలను కాపాడాలని నేను ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను" అని తెలిపారు. "సంజీవని ద్వారా, గత కొన్నేళ్లలో 20,000 కన్నా ఎక్కువ మంది జీవితాలను చేరుకునే అవకాశం మాకు లభించింది. ఈ ఏడాది మరో 20,000 మందిని చేరుకోవాలని మేము నిశ్చయించుకున్నాము. రోగులకు, వారి కుటుంబాలకు మద్దతు ఇచ్చే అవగాహన, కార్యాచరణ క్యాంపెయిన్‌గా ప్రారంభమైన ఈ కార్యక్రమం, రోగులకు మద్దతు ఇవ్వడానికి, ఆరోగ్యవంతులను ముందస్తుగా గుర్తించడం ద్వారా లక్షణాలను గుర్తించి సమస్యను పరిష్కరించేందుకు మరిన్ని ఆసుపత్రులు, ఆంకాలజీ విభాగాలు, మానసిక ఆరోగ్య నిపుణులు మొదలైన వాటిని జోడించడం ద్వారా నిరంతరం అభివృద్ధి చెందుతోంది. వైద్య సహాయాన్ని అందించడమే కాకుండా ప్రయాణం, బస, రోజువారీ మనుగడ కనిపించని భారాలను తగ్గించడంపై కూడా మేము కృషి చేయాలనుకుంటున్నాము. ఫెడరల్ బ్యాంక్ హార్మిస్ ఫౌండేషన్‌లో, ఆరోగ్యం ఒక ఖర్చు కాదు. దేశం బ్యాలెన్స్ షీట్‌లో పెట్టుబడి అని మేము విశ్వసిస్తున్నాము. రిష్తా ఆప్ సే హై అనే ట్యాగ్‌లైన్‌ను చూసి బ్యాంక్ తన సీఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా దీన్ని చేపడుతోంది.

సిర్ఫ్ యాప్ సే నహి దారా మేము ప్రభావితం చేయడానికి ప్రయత్నించే చాలా కుటుంబాల ద్వారా జీవిస్తుంది. వాస్తవానికి ఇది కరుణతో ఆవిష్కరణను, ప్రభావంతో భాగస్వామ్యా లను, ఆరోగ్యకరమైన, బలమైన భారతదేశం కోసం చర్యతో ఆశావాదాన్ని కలపడం మా వాగ్దానం. నేను చాలా ఆశావాదంగా ఉన్నాను, ఎందుకంటే ఒక దేశం వృద్ధి, కరుణ రెండింటికీ కట్టుబడి ఉన్నప్పుడు, మనం కాపాడగల జీవితాలకు, మనం రక్షించగల భవిష్యత్తుకు పరిమితి లేదు" అని ఫెడరల్ బ్యాంక్ సీఈఓ కెవిఎస్ మానియన్ అన్నారు.

## ఫోన్‌పే యూజర్లకు సరికొత్త హెూమ్ ఇన్సూరెన్స్ ఆఫర్

PhonePe

**హైదరాబాద్-నవభూమి:** ఇంటి యజమానులు తమ గృహాలను రక్షించుకోవడానికి వీలుగా సరళంగా, అందుబాటులో ఉండే సరికొత్త హెూమ్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్ లైన్‌ను ఇవాళ ఫోన్‌పే ఆవిష్కరించింది. తక్కువలో తక్కువగా 181 నుండి ప్రారంభమయ్యే ప్రీమియం ధరలతో ?10 లక్షల నుండి ?12.5 కోట్ల వరకు కవరేజీని అందించనున్నారు. యూజర్లు వారి ఇంటి నిర్మాణాలకు, అలానే వాటిలో ఉన్న వస్తువులకు నేరుగా తమ ఫోన్?పే యాప్‌లోనే పూర్తిగా డిజిటల్ పద్ధతిలోనే, సౌకర్యవంతంగా ఇన్సూరెన్స్ చేసుకోవచ్చు.

చాలావరకు హెూమ్ ఇన్సూరెన్స్‌లు హెూమ్ లోన్‌లతో అనుసంధానమై ఉంటాయి, ఇలా ఉండటం వల్ల ఎక్కువ ఖర్చు, తక్కువ సౌకర్యాలు, పైగా భారీ పేపర్‌వర్క్ ఉంటుంది. ఈ సమస్యలను సమర్థవంతంగా తప్పించడమే లక్ష్యంగా పెట్టుకొని ఫోన్‌పే వారు, ఇంటి యజమానులకు హెూమ్ లోన్ ఉందా లేదా అనే దానితో సంబంధం లేకుండా ఇబ్బంది-లేని, పారదర్శకమైన, అందుబాటులో ఉండే పరిష్కారాన్ని అందిస్తున్నారు. యూజర్లు వారి ఇంటితో పాటు ఇంట్లో ఉన్న వస్తువులను (అంటే ఫర్నీచర్, గృహెూపకరణాలు, విలువైన వస్తువులు లాంటివి) కూడా అగ్ని ప్రమాదం, వరదలు, భూకంపాలు, అల్లర్లు, దొంగతనాల లాంటి వాటి నుంచి రక్షించుకోవచ్చు. ఇంటి యజమానులు ఫోన్?పే యాప్‌లో కొన్ని దశలను ట్యాప్ చేసి విశ్వసనీయమైన, సరసమైన ధరకే లభించే ఇన్సూరెన్స్ ఎక్స్‌పీరియెన్స్‌ను పొందవచ్చు. ప్లాన్‌లోని ముఖ్యమైన అంశాలు ఇక్కడ ఉన్నాయి:

**ఏడాదికి ప్రీమియం ప్రారంభ ధర ?181 మాత్రమే**

-10 లక్షల నుండి 12.5 కోట్ల వరకు సౌకర్యవంతమైన కవరేజీబీ ప్రతి ఇంటికి, బడ్జెట్‌కు అనుకూలంగా ఉంటుంది

అగ్ని ప్రమాదం, వరదలు, భూకంపాలు, అల్లర్లు, దొంగతనాలు వంటి 20కి పైగా ప్రమాదాలను కవర్ చేస్తుందిఇప్పటికే హెూమ్ లోన్ కలిగి ఉన్న లేదా హెూమ్ లోన్ లేని గృహ యజమానులు అందరికీ ఇది అందుబాటులో ఉంటుంది.

హెూమ్ లోన్ అవసరాల కోసం అన్ని బ్యాంక్‌లు, లెండర్ సంస్థల అంగీకారం ఉంది

**ఎటువంటి పేపర్‌వర్క్ లేదా చెకింగ్ లేకుండా**

**తక్షణమే పాలసీ జారీ**

ఈ కొత్త హెూమ్ ఇన్సూరెన్స్ పాలసీ గురించి, ఫోన్‌పే ఇన్సూరెన్స్ బుకింగ్ సర్వీసెస్ సీఈవో విశాల్ గుప్తా మాట్లాడుతూ "భారతదేశంలో ప్రతి ఒక్కరి సొంత ఇంటి కలలో భాగమవ్వడానికి ఫోన్‌పే ఆత్రుతగా ఎదురుచూస్తోంది, ఈ ప్రయాణంలో నిపుణుల సాయంతో ముందడుగు వేయడానికి సిద్ధంగా ఉన్నాం. ప్రతి భారతీయుడికి ఇన్సూరెన్స్ అందుబాటులో సులభంగా లభించేలా చూస్తాం. ఈ దిశగా కొత్త హెూమ్ ఇన్సూరెన్స్ ఆఫర్ అనేది ప్రధాన పాత్ర పోషిస్తోంది, దీని ద్వారా ఇంటి యజమానులు వారి ప్రియమైన ఆస్తిని సులభంగా రక్షించుకోగలుగుతారు. మా ఈ విశ్వసనీయమైన పరిష్కారం ద్వారా భవిష్యత్తులో రక్షణగా ఉండే సమగ్రమైన అందుబాటులోని కవరేజీని ఫోన్‌పే యాప్‌లో నిమిషాల్లో సొంతం చేసుకోవచ్చు. భారతదేశ లక్ష్యాలకు అనుగుణంగా ఎదిగేలా మేము దీన్ని రూపొందించాం, దీని ద్వారా యూజర్లు పాలసీని వెతికి, సరైన దాన్ని ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆన్‌లైన్‌లోనే ఎంచుకోవచ్చు. దీని సహాయంతో ఆర్థిక ఇబ్బందులేవీ లేకుండానే యూజర్లు ప్రశాంతంగా వారి ఇంటిని సురక్షితం చేసుకోగలుగుతారని మేము నమ్ముతున్నాం" అని అన్నారు.

## ఈ వర్షాకాలంలో సుందరంగా పరిశుభ్రంగా ఇండియా నెయిల్ క్లిప్పర్

**న్యూఢిల్లీ-నవభూమి:** వర్షాకాలం వేసవి వేడి నుండి రిఫ్రెష్‌గా ఉపశమనాన్ని అందించినప్పటికీ, ఇది పెరిగిన తేమ మరియు చెమ్మను కూడా తీసుకువస్తుంది, ఇది వ్యక్తిగత పరిశుభ్రతనుముఖ్యంగా గోళ్ల సంరక్షణనుప్రభావితం చేస్తుంది. తడి పరిస్థితులు తరచుగా గోళ్ల చుట్టూ బ్యాక్టీరియా ఫంగల్ పెరుగుదలకు దారితీస్తాయి, దీనివల్ల క్రమం తప్పని గ్రూమింగ్ కేవలం ఒక అలవాటు మాత్రమే కాదు, ఒక ఆవశ్యకతగా మారుతుంది. నిజం చెప్పాలంటే, నెయిల్ క్లిప్పర్‌లకు సాధారణంగా అంత ప్రాధాన్యత లభించదు అవి తరచుగా తక్కువగా అంచనా వేయబడతాయి, కానీ ఇది నిజంగా దానికి అర్హమైనది. ఈ సీజన్‌లో వినియోగదారులు అప్రయత్నంగా సుందరంగా మరియు సురక్షితంగా ఉండటానికి సహాయపడటానికి, తన 100% స్టెయిన్‌లెస్ స్టీల్ నెయిల్ క్లిప్పర్‌ను పరిచయం చేస్తోంది. ఇది రోజువారీ ఉపయోగం కోసం కచ్చితత్వం, పరిశుభ్రత, శైలి ఆదర్శవంతమైన మిశ్రమం.

సాంప్రదాయ జపనీస్ హస్తకళా నైపుణ్యాన్ని భారతీయ అలవాట్లతో నైపుణ్యంగా మిళితం చేస్తూ, సుమెకిరి (నెయిల్ క్లిప్పర్)ఒక సొగసైన, ఎర్గోనామిక్ డిజైన్ మరియు ఒక పటిష్టమైన లివర్‌ను కలిగి ఉంటుంది, ఇది సున్నితమైన, సులభమైన గోళ్ల కత్తిరింపును ు నెయిల్ ట్రేని నిర్ధారిస్తుంది. దాని ఉన్నత-శ్రేణి స్టెయిన్‌లెస్ స్టీల్ బాడీ స్థిరమైన కాఠిన్యం మరియు మన్నికను అందిస్తుంది, తేమతో కూడిన వాతావరణంలో కూడా పదునును నిలుపుకుంటుంది. ఇది వర్షాకాలంలో ఒక ఆదర్శవంతమైన గ్రూమింగ్ సాధనంగా చేస్తుంది, ఈ సమయంలో క్రమం తప్పని గోళ్ల సంరక్షణ చాలా ముఖ్యం.

సాంప్రదాయ క్లిప్పర్‌ల వలె కాకుండా, నెయిల్ క్లిప్పర్ ఒక మేధావి ఆవిష్కరణ. ఇది అధిక ఒత్తిడి అవసరం లేకుండా పనిచేయడానికి రూపొందించబడింది, ప్రతి వాడకాన్ని మరింత సౌకర్యవంతంగా చేస్తుంది. ఇది ఇంటిగ్రేటెడ్ నెయిల్ ఫైల్ మరియు మురికి తొలగించే సాధనాన్ని కూడా కలిగి ఉంటుంది, ఇది గోళ్లను సులభంగా ఆకృతి చేయడానికి మరియు శుభ్రపరచడానికి అనుమతిస్తుందిముఖ్యంగా బురద నీరు లేదా తడి పాదరక్షలకు గురైన తర్వాత ఇది చాలా ఉపయోగపడుతుంది.

ఇండియా మార్కెటింగ్ హెడ్, శ్రీ హితేష్ సింగ్లా మాట్లాడుతూ, "ఇండియాలో, మేము ఆలోచనాత్మకంగా రూపొందించిన ఉత్పత్తుల ద్వారా రోజువారీ పరిశుభ్రతను మెరుగుపరచడానికి కట్టుబడి ఉన్నాము. వర్షాకాలం తరచుగా నిర్లక్ష్యం చేయబడిన గ్రూమింగ్ అవసరాలకు దారితీస్తుంది, ముఖ్యంగా గోళ్ల సంరక్షణ విషయంలో. మా స్టెయిన్‌లెస్ స్టీల్ నెయిల్ క్లిప్పర్, మన్నికైన, తుప్పు-నిరోధక బహుళ-ఫంక్షనల్ ఫీచర్లతో ఈ సమస్యను పరిష్కరిస్తుంది, ఇది పరిశుభ్రత మరియు వాడుకలో సౌలభ్యం రెండింటికీ మద్దతు ఇస్తుంది." "జపనీస్ హస్తకళా నైపుణ్యంలో పాతుకుపోయిన ఈ ఉత్పత్తి, నాణ్యత, ఆవిష్కరణ మరియు రోజువారీ శ్రేయస్సు పట్ల మా అంకితభావానికి నిదర్శనం," అని శ్రీ సింగ్లా జతచేశారు.

అలాగే ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు ఆఫ్‌లైన్ స్టోర్‌లలో అందుబాటులో ఉంది. ఇది ఏడు ఆకర్షణీయమైన రంగులలో కూడా వస్తుంది.

1908లో జపాన్‌లోని సెకిలో స్థాపించబడిన KAI గ్రూప్, తన అధిక-నాణ్యత గల బ్యూటీ మరియు పర్సనల్ గ్రూమింగ్ ఉత్పత్తులకు ఒక కల్ట్ స్టేటస్‌ను పొందింది. ఆచరణాత్మక సౌందర్యాన్ని శుద్ధి చేసిన హస్తకళతో అనుసంధానించడంలో ప్రసిద్ధి చెందిన KAI రోజువారీ జీవితంలో భాగంగా ఉండే చక్కగా రూపొందించబడిన, వినూత్నమైన గృహెూపకరణాలు గ్రూమింగ్ సాధనాలను అందిస్తుంది. భారతదేశంలో, KAI రాజస్థాన్‌లోని నీమ్రానాలో 30,000 చదరపు మీటర్ల ఉత్పాదక సౌకర్యాన్ని స్థాపించడం ద్వారా మార్కెట్‌లోకి ప్రవేశించింది. బ్లేడ్-తయారీలో 800 సంవత్సరాల పైగా జపనీస్ వారసత్వాన్ని తీసుకువస్తూ, ఈ బ్రాండ్ ఇప్పుడు భారతీయ గృహాలకు ప్రీమియం కిచెన్‌వేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సాధనాలను అందిస్తోంది. లోతైన R&D సామర్థ్యాలు ఉన్నతమైన జపనీస్ టెక్నాలజీతో, KAI ప్రతి భారతీయ ఇంట్లో ఒక విశ్వసనీయమైన పేరుగా మారడానికి కట్టుబడి ఉంది.

## రోజుకు 6 గంటలు ఇన్‌స్టా, యూట్యూబ్ స్క్రోల్ చేస్తున్నారా?



**హైదరాబాద్-నవభూమి:** ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్ లేని ఇల్లు ఉండటం దాదాపు కష్టమనే చెప్పొచ్చు. చిన్నపిల్లల నుంచి.. వృద్ధుల వరకు అంతా వాడుతున్నారు. ఇక అందులో కచ్చితంగా డేటా ఉండాల్సిందే. సోషల్ మీడియా వినియోగం అంతలా పెరిగిపోయింది మరి. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, వాట్సాప్ ఇలా ఏదో ఒక దాంట్లో గంటలు గంటలు గడుపుతుంటారు. చాటింగ్ చేయడం, రీల్స్, వీడియోలు చూడటం.. కొత్తవి క్రియేట్ చేయడం ఇలా ఎన్నో ఉంటాయి. అయితే మీరు కూడా ఈ లిస్టులో ఉన్నారా. ఇన్‌స్టా, యూట్యూబ్ వంటివి ఎక్కువగా చూస్తారా. అయితే మీకో బంపరాఫర్. సోషల్ మీడియా ఎక్కువగా వినియోగించేవారికి ఒక కంపెనీ ఉద్యోగం ఇస్తామని చెప్పింది. ప్రముఖ మాంక్ ఎంటర్‌టైన్‌మెంట్ కంపెనీ ఇలా ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియా ఎక్కువగా వాడితే ఉద్యోగం ఏముంటుంది అనుకుంటున్నారా. అయితే ఇది చూడండి. సోషల్ మీడియాలో ఎక్కువగా ఉంటూ.. స్క్రీన్ స్క్రోల్ చేస్తూ ఉండేవారిని డూమ్ స్క్రోలర్స్ అని పిలుస్తారు. ఇప్పుడు ఇదే ఉద్యోగం ఆఫర్ చేస్తుందీ కంపెనీ. ఈ మేరకు స్వయంగా కంపెనీ సీఈఓ విరాజ్ సేథ్ ప్రకటన చేశారు."మా మాంక్ - లో పని చేసేందుకు డూమ్ స్క్రోలర్స్ కావాలి. సోషల్ మీడియాలోనే ఎక్కువగా ఉంటూ.. స్క్రీన్ స్క్రోల్ చేస్తూ లేటెస్ట్ విషయాలపై అవగాహన ఉండాలి. ఉద్యోగానికి అప్లై చేసేవారు.. రోజుకు 6 గంటలు యూట్యూబ్, ఇన్‌స్టా స్క్రోల్ చేస్తూ ఉండాలి. కంటెంట్ క్రియేటర్ కల్చర్‌లో నిమగ్నమై ఉండాలి. కంటెంట్ క్రియేటర్స్ గురించి తెలిసి ఉండాలి." అని సేథ్ చెప్పుకొచ్చారు. దీనికి సంబంధించి లింక్డ్ ఇన్, ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్ట్ చేశారు.

ఇతర కొన్ని అర్హతల గురించి కూడా తన ప్రకటనలో వివరించారు సేథ్. ఇది ఫుల్ టైమ్ ఉద్యోగం అని.. ఎక్సెల్ వినియోగించడం రావాలని.. ఇంగ్లీష్, హిందీలో నైపుణ్యం ఉండాలని స్పష్టం చేశారు.

అయితే సేథ్ ప్రకటనపై నెటిజన్ల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. చాలా మంది దీనిపై సరదాగా స్పందిస్తున్నారు. 'ఒకప్పుడు సోషల్ మీడియా ఎక్కువ వాడితే ప్రమాదకరం అనేవారు.. ఇప్పుడు అదో ఉద్యోగం అయింది.' అని ఒకరు.. నేను రోజుకు 19 గంటలు వినియోగిస్తా. నేను ఓవర్ క్వాలిఫైడ్ అయినట్లా.' అని మరొకరు కామెంట్ చేశారు. ఇక మాంక్ ఎంటర్టైన్ మెంట్ కంపెనీ కొన్ని రోజుల కిందట వార్తల్లో నిలిచింది. ఈ కంపెనీ ఫౌండర్లలో ఒకరైన రణ్‌వీర్ అలహాబాదియా.. ఒక కామెడీ షోలో.. పార్టిసిపెంట్ తల్లిదండ్రుల గురించి, శృంగారం గురించి ప్రశ్నించి వివాదంలో చిక్కుకున్నారు. అదే కంపెనీ నుంచి.. ఇప్పుడీ ప్రకటన రావడం హాట్ టాపిక్‌గా మారింది.

## హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ మెగా డీల్




**హైదరాబాద్-నవభూమి:** అమెరికా టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్.. హైదరాబాద్‌లో వ్యాపార కార్యకలాపాలను మరింత విస్తరిస్తోంది. ఇందుకోసం ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఫీనిక్స్ సెంటారస్ బిల్డింగ్‌లో 2.65 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని (ఆఫీస్ స్పేస్) లీజుకు తీసుకుంది. హైదరాబాద్‌లోని ఆఫీస్ స్పేస్ మార్కెట్లో ఇప్పటివరకు కుదిరిన అతిపెద్ద లీజు ఒప్పందాల్లో ఇదొకటి. రియల్ ఎస్టేట్ డేటా ప్లాట్‌ఫామ్ ప్రాప్‌స్టాక్ ప్రకారం.. వర్క్‌స్పేస్ నిర్వహణదారు టేబుల్ స్పేస్ టెక్నాలజీస్ నుంచి ఫీనిక్స్ సెంటార్‌సలోని 3,4 అంతస్థులను మైక్రోసాఫ్ట్ ఇండియా ఐదేళ్ల కాలానికి లీజుకు తీసుకుంది. ఈ జూలై 1 నుంచి ఒప్పందం అమలులోకి వచ్చింది. చదరపు అడుగుకు రూ.67 చొప్పున మొత్తం స్థలానికి మైక్రోసాఫ్ట్ నెలకు రూ.1.77 కోట్ల కనీస అద్దె, నిర్వహణ వ్యయాలు, ఇతర చార్జీలు కలిపి మొత్తం రూ.5.4 కోట్లు చెల్లించనుంది. ఏటా అద్దె 4.8 శాతం పెరగనుంది. అంతేకాదు, సెక్యూరిటీ డిపాజిట్ కింద మైక్రోసాఫ్ట్ రూ.42.15 కోట్లు జమ చేసినట్లు ప్రాప్‌స్టాక్ తెలిపింది. వాస్తవానికి టేబుల్ స్పేస్ టెక్నాలజీస్ ఈ స్థలాన్ని బిల్డింగ్ యజమాన్య సంస్థ ఫీనిక్స్ టెక్ జోన్ నుంచి లీజుకు తీసుకుంది. 1998 నుంచి నగరంలో సంస్థ కార్యకలాపాలు: మైక్రోసాఫ్ట్ ఇండియాలో తన తొలి ఆర్ అండ్ డీ సెంటర్‌ను హైదరాబాద్‌లో 1998లో ఏర్పాటు చేసింది. అమెరికా వెలుపల కంపెనీ నిర్వహిస్తోన్న అతి పెద్ద ఆర్ అండ్ డీ సెంటర్ ఇదే. గచ్చిబౌలిలోని కంపెనీ క్యాంపస్ ప్రస్తుతం ఇంజనీరింగ్, కృత్రిమ మేధ (ఏఐ), క్లౌడ్ సేవలపై దృష్టి సారిస్తోంది. ఫీనిక్స్ సెంటార్‌సలోని క్యాంపస్ మరిన్ని ఆర్ అండ్ డీ బృందాలు, టెక్నాలజీ విభాగాలకు నెలవు కానుంది. హైదరాబాద్‌తో పాటు బెంగళూరు, పుణె, నోయిడాల్లోనూ మైక్రోసాఫ్ట్ కార్యకలాపాలు సాగిస్తోంది.


## డిసెంబరు కల్లా కొత్త ఐటీ నిబంధనలు


**న్యూఢిల్లీ-నవభూమి:** కొత్త ఆదాయ పన్ను చట్టం (ఐటీ) నిబంధనలను ఆదాయ పన్ను (ఐటీ) శాఖ ఈ ఏడాది డిసెంబరు చివరికల్లా నోటిఫై చేయబోతోంది. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) సభ్యుడు ఆర్ఎన్ పర్బత్ ఈ విషయం వెల్లడించారు. నిబంధనలతో పాటు సరళీకరించిన ఐటీ ఫారాలను కూడా విడుదల చేస్తామన్నారు. పార్లమెంట్ ఆమోదించిన కొత్త ఐటీ చట్టానికి రాష్ట్రపతి ముర్ము ఈ నెల 21న ఆమోద ముద్ర వేశారు. దీంతో వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి కొత్త ఐటీ చట్టం అమల్లోకి రానుంది.

నవభూమి

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

12 | హైదరాబాద్ | బుధవారం | 27 । ఆగస్టు । 2025



# ఆమెను ఇంప్రెస్ చేయడానికే నాన్న బెంగాలీ నేర్చుకున్నాడు :

లోక నాయకుడు కమల్ హాసన్ గురించి అతడి కూతురు శృతి హాసన్ ఆసక్తికర విషయాన్ని పంచుకుంది. ఇటీవల కూలీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన శృతి ఈ సినిమా ప్రమోషన్ ఇంటర్వ్యూలో భాగంగా సత్యరాజ్‌తో మాట్లాడుతూ.. కమల్ గురించి ఒక ఇంట్రెస్టింగ్ విషయాన్ని చెప్పింది. కమల్ హాసన్ అన్ని తొందరగా నేర్చుకుంటాడు. అలానే బెంగాలీ భాష కూడా నేర్చుకున్నాడు అని సత్యరాజ్ చెప్పగా.. శృతి మధ్యలో కలుగజేసుకుంటూ నాన్న అసలు బెంగాలీ ఎందుకు నేర్చుకున్నాడో తెలుసా.. అతడికి బెంగాలీ దర్శకురాలు, నటి అపర్ణ సేన్ అంటే విపరీతమైన ఇష్టం. ఆమె మీద ఇష్టంతో అపర్ణను ఇంప్రెస్ చేయడానికి నాన్న బెంగాలీ నేర్చుకున్నాడు.

అపర్ణ మీద ఇష్టంతోనే హేరామ్ (కమల్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం) సినిమాలో రాణి ముఖర్జీ బెంగాలీ పాత్ర పేరు కూడా అపర్ణ అని పెట్టాడు. ఇప్పుడు అర్థం చేసుకోవచ్చు నాన్న ఎందుకు బెంగాలీ నేర్చుకున్నాడో అంటూ శృతి చెప్పుకోచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

నవచిత్ర



# పరమ్ సుందరి...విమర్శలకు జాన్వీ చెక్ పెట్టిందలా!



సిద్ధార్థ్ మల్హోత్రా-జాన్వీ కపూర్ జంటగా తుషార్ జలోటా దర్శకత్వంలో 'పరమ్ సుందరి' చిత్రం అన్ని పనులు పూర్తి చేసుకుని రిలీజ్‌కు రెడీ అవుతోంది. మరికొన్ని గంటల్లోనే చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో జాన్వీ కపూర్ మలయాళీ యవతి పాత్రలో మెప్పించబోతుంది. దీక్షా పట్టా సుందరై దామోదరం పిళ్లై పాత్రలో జాన్వీ కనిపించనుంది. అయితే జాన్వీ కపూర్ ఇలా మలయాళ యువతి పాత్రలో నటించడంపై విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఓ హిందీ నటి మాప్రాంతానికి చెందిన అమ్మాయి పాత్రలో నటించడం ఏంటని మాలీవుడ్ నుంచి కొంత వ్యతిరేకత వ్యక్తమవుతుంది. శ్రీదేవి కుమార్తె కావడంతోనేనా: దీనిలో భాగంగా కొంతమంది మాలీవుడ్ నటీమణులు జాన్వీని విమర్శించారు. ఆ పాత్రలో నటించే అవకాశం తుషార్ తమకు ఇవ్వకుండా హిందీ యువతికి ఇవ్వడం ఏంటని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. జాన్వీకంటే గొప్పగా తాము నటించగలమని..ఆ పాత్ర తమతోనే సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేసారు. జాన్వీ లాంటి పెద్ద కుటుంబం నుంచి వచ్చిన నటీమణులు వల్ల తమ లాంటి వారికి అవకాశం రావడం లేదని ఆవేదన చెందారు. మొత్తంగా ఈ సినారే లో జాన్వీ ఎక్కువగా హైలైట్ అయింది. తాజాగా ఈ విమర్శలకు జాన్వీ తెలివిగా ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేసింది. పరమ్ సుందరి తాను కేవలం కేరళ యువతి పాత్రలో మాత్రమే కాకుండా తమిళ యువతిగాను కనిపిస్తానంది. తన మూలాలు కేరళలో లేవని...తనది కానీ, తన తల్లి శ్రీదేవి గాను మలయాళీలు కాదంది. కానీ అక్కడ సంస్కృతి, సంప్రదాయాలు తానుప్పుడూ గౌరవిస్తానని...అక్కడ వాతావరణం....క్రమశిక్షణ ఎంతో గొప్పగా ఉంటుందన్నారు. ఆ ప్రాంతానికి చెందిన అమ్మాయి పాత్రలో తాను నటించడం ఓ అదృష్టంగా పెర్కొంది. ఓనం' పండుగ ప్రత్యేకత గురించి చెప్పుకొచ్చింది. అవకాశం వస్తే అక్కడ పరిశ్రమలోనూ సినిమాలు చేస్తానంది. దీంతో జాన్వీపై వ్యక్తమవుతోన్న విమర్శలకు తాత్కాలికంగా ఫుల్ స్టాప్ పడే అవకాశం ఉంది. అయినా ఏ సినిమాలోనైనా హీరోయిన్‌గా ఎవర్ని తీసుకోవాలన్నది? ఆ సినిమా డైరెక్టర్ మీద ఆధార పడుతుంది. ఏ ప్రాంతం నటి పాత్రలోనైనా నటీమణులు నటించే స్వేచ్ఛ ఉంది. కానీ ఇక్కడ జాన్వీ శ్రీదేవి కుమార్తె కావడంతో ఆమెనే టార్గెట్‌గా విమర్శలు చేసినట్లు హైలైట్ అవుతుంది. ఏది ఏమైనా ఈ నెగివిటీ వల్ల పరమ్ సుందరి కి మంచి పబ్లిసిటీ దక్కింది.

# వర్కౌట్ ఔట్ ఫిట్‌లో సామ్ కొత్తగా..!



'ఏమాయ చేసావె' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ సమంత. మొదటి సినిమాతోనే నటిగా తనను తాను నిరూపించుకోవడంతో ఏమాత్రం గ్యాప్ లేకుండా ఏకంగా ఎన్టీఆర్‌తో బృందావనం సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమాలో మరో హీరోయిన్ కాజల్ అగర్వాల్‌తో పోటీ పడి మరీ నటించడం ద్వారా మంచి గుర్తింపు దక్కించుకుంది. బృందావనం తర్వాత సమంత వెనక్కి తిరిగి చూసుకోలేదు. సినిమా జీవితంతో పాటు, వ్యక్తిగత జీవితం కూడా చాలా సాఫీగా, సూపర్ హిట్ అన్నట్లుగా సాగుతుంది అనుకుంటున్న సమయంలో అనూహ్యంగా విడాకులు, మయోసైటిస్ అనారోగ్య సమస్యల కారణంగా సమంత చాలా సమస్యలు ఎదుర్కొంది. ఒక ఏడాది పాటు సమంత కనుమరుగు అయింది, తిరిగి ఆమె పుంజుకుంటుందా అని చాలా మంది అనుమానాలు వ్యక్తం చేశారు. ౦ జిమ్‌లో సమంత వర్కౌట్స్ సమంత తిరిగి పుంజుకోవడం మాత్రమే కాకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు, సిరీస్‌లను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు గాను రెడీ అవుతోంది. రాబోయే రోజుల్లో సమంత మునుపటి వేగంతో సినిమాలు చేసినా ఆశ్చర్యం లేదు. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ సమంత సొంతం అంటారు. తన ఫిజిక్‌ను మొదటి నుంచి ఇప్పటి వరకు ఒకే తరహాలో మేనేజ్ చేయడం కోసం సమంత చాలా కష్టపడుతుంది. ప్రతి రోజూ గంటల తరబడి వర్కౌట్‌లు చేస్తూనే ఉంటుంది. ఎక్కడ ఉన్నా, ఏం చేస్తున్నా సమంత వర్కౌట్స్ ఆపదు అని, ఆమె ప్రతి రోజు మినిమం వర్కౌట్ చేయకుండా ఉండలేదు అని ఆమెను సన్నిహితంగా చూసే వారు, రెగ్యులర్‌గా ఆమెను ఫాలో అయ్యే వారు అంటూ ఉంటారు. తాజాగా వర్కౌట్ ఔట్ ఫిట్‌లో జిమ్ బయట సమంత కెమెరాలకు చిక్కింది. సమంత అందం ఏమాత్రం తగ్గలేదు యాష్ కలర్ స్పోర్ట్స్ బ్రా ధరించి, లావెండర్ టైట్ జెగ్గిన్ ధరించిన సమంత అలా నడుచుకుంటూ వెళ్తుంటే చూపు తిప్పలేకుండా ఉన్నాం. సమంత పద్దతైన చీర కట్టుతో పాటు, అల్ట్రా మోడ్రన్ డ్రెస్‌ల్లోనూ చాలా అందంగా ఉంటుంది. వాటిల్లోనే కాకుండా ఇలా వర్కౌట్ ఔట్ ఫిట్‌లోనూ చాలా అందంగా సమంత ఉందని చాలా మంది ఈ ఫోటోలకు కామెంట్స్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా 15 ఏళ్లు దాటింది. అయినా కూడా ఇప్పటికీ 20 పదుల వయసు అమ్మాయి మాదిరిగా చాలా అందంగా ఉన్నారు అంటూ సమంతను చాలా మంది నెటిజన్స్ ప్రశంసించడం మనం చూస్తూనే ఉంటాం. ఇలాంటి ఫోటోలు నెట్టింట ప్రత్యక్షం అయినప్పుడు ఖచ్చితంగా అభిమానులు మాత్రమే కాకుండా అన్ని వర్గాల వారు కూడా ఖచ్చితంగా ఆమెను ప్రశంసించకుండా ఉండలేరు అనడంలో సందేహం లేదు.

# రాజా సాబ్ దసరా గిఫ్ట్ ఏంటి..?



రెబల్ స్టార్ ప్రభాస్ మారుతి కాంబోలో వస్తున్న థ్రిల్లర్ మూవీ రాజా సాబ్. ఈ సినిమా విషయంలో ఫ్యాన్స్ అంచనాలను మించి సినిమా ఉంటుందని మేకర్స్ అంటున్నారు. సినిమా నుంచి ఇప్పటికే వచ్చిన టీజర్ సూపర్ అనిపించేసింది. మారుతి డైరెక్షన్లో సినిమా అనేసరికి ఫ్యాన్స్ కాస్త టెన్షన్ పడ్డారు కానీ టీజర్ చూశాక సినిమా మీద నమ్మకం పెంచుకున్నారు. థ్రిల్లర్ సినిమాల్లో ది బెస్ట్ మూవీగా నిలిచేలా రాజా సాబ్ వస్తుంది. ఐతే ఈ సినిమా థ్రిల్లింగ్ తో పాటు సూపర్ ఎంటర్టైనింగ్ గా ఉంటుందట. టీజర్ లో ప్రభాస్ కామెడీ కూడా అదిరిపోయింది. సంక్రాంతి బరిలో రాజా సాబ్.. ఇక డిసెంబర్ రిలీజ్ ప్లాన్ చేసిన ఈ సినిమా రిలీజ్ పై మరోసారి నిర్మాతలు ఆలోచనలో పడ్డారని తెలుస్తుంది. సినిమాను సంక్రాంతి బరిలో తీసుకొచ్చే ప్లానింగ్ లో ఉన్నారట. ఫ్యాన్స్ కూడా ఎలాగు ఇన్నాళ్లు ఆగాం కాబట్టి పొంగల్ కి సినిమా ఫిక్స్ చేయండని అంటున్నారు. ఐతే డిసెంబర్ రిలీజైతే హిందీలో మార్కెట్ బాగుంటుందని మేకర్స్ భావిస్తున్నారు. ఐతే ఫైనల్ అప్డేట్ ఏంటన్నది తెలియాల్సి ఉంది. ఐతే రాజా సాబ్ సినిమా నుంచి దసరా కి ఒక స్పెషల్ అప్డేట్ రాబోతుందట. సినిమా నుంచి సాంగ్ ఒకటి రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు. దానితో పాటు మరో టీజర్ కూడా దసరాకి వస్తుందని టాక్. ఫస్ట్ టీజర్ తో సినిమా శాంపిల్ చూపించిన మారుతి సెకండ్ టీజర్ లో ఇంకాస్త డీటైల్స్ ఇస్తారని టాక్. ప్రభాస్ రాజా సాబ్ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ కూడా స్పెషల్ ఎట్రాక్షన్ కాబోతుంది. థ్రిల్లర్ సినిమాలకు థమన్ బిజిఎం సెపరేట్ మార్క్ సెట్ చేస్తుంది.

# కమర్షియల్ సినిమాల్లో వెయ్యి తప్పులున్నా పట్టించుకోరు: అనుపమ పరమేశ్వరన్



అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'పరదా'. ఈ సినిమాకు ప్రవీణ్ కాండ్రేగులా దర్శకత్వం వహించగా ఆగష్టు 22న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. అయితే ఈ సినిమాపై విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ విమర్శలపై తాజాగా స్పందించింది అనుపమ.


'పరదా' సినిమా విజయోత్సవ సభలో ఆమె మాట్లాడుతూ.. కమర్షియల్ సినిమాల్లో ఎన్ని తప్పులు ఉన్నా విమర్శకులతో పాటు ప్రేక్షకులు పెద్దగా పట్టించుకోరని, కానీ ప్రయోగాత్మక, నాయికా ప్రాధాన్యం ఉన్న చిత్రాలను తెరకెక్కిస్తే అందులో వెయ్యి తప్పులు వెతుకుతారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా పరంగానే కాకుండా వ్యక్తిగత జీవితంలో కూడా ఇలాంటి ధోరణులు కనిపిస్తుంటాయని తెలిపారు. కొత్తగా ఏదైనా ప్రయత్నిస్తే దానిని సగం మంది విమర్శిస్తుంటారని, అయితే తాము పడిన కష్టాన్ని గుర్తించి, ఇలాంటి కొత్త కథలను ప్రోత్సహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల కూడా మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు మంచి కథలను ఆదరిస్తారనే నమ్మకంతోనే ఈ సినిమా తీశామని, కానీ కొందరు మంచి కంటెంట్‌ను విస్మరించి తప్పులు వెతకడంపైనే దృష్టి సారిస్తున్నారని అన్నారు. ముఖం కనిపించని పాత్రలో నటించేందుకు ఒప్పుకున్న అనుపమ ధైర్యం గొప్పదని, ఈ సినిమాతో ఆమెకు జాతీయ అవార్డు రావాలని ఆకాంక్షించారు.

# బాలీవుడ్‌పై స్టార్ సీనియర్ హీరోయిన్ అసహనం.. ఇంత ఎక్స్పీరియన్స్ ఉన్నా ఏం లాభం!



నార్త్ ఇండస్ట్రీలో తన సినీ కెరీర్ ని మొదలు పెట్టిన సిమ్రాన్ నార్త్ కంటే ఎక్కువగా సౌత్ ఇండస్ట్రీలోనే ఫేమస్ అయ్యింది. అయితే అలాంటి సిమ్రాన్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి దాదాపు మూడు దశాబ్దాలు అవుతోంది. ఈ 30 ఏళ్ల తన సినీ కెరీర్ లో ఎన్నో హిట్ సినిమాల్లో నటించింది. ఇండస్ట్రీ నుండి ఎంతో నేర్చుకుంది కూడా..అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మ తాను ఎంట్రీ ఇచ్చిన బాలీవుడ్ సినిమా వాళ్లకే తన పనితనం ఏంటో తెలియదు అంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. మరి ఇంతకీ సిమ్రాన్ బాలీవుడ్ పై ఎందుకు అలాంటి వ్యాఖ్యలు చేసింది అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. ఇన్నేళ్లయినా నా పనితనం వాళ్ళకి తెలియడం లేదు - సిమ్రాన్ 1995లో 'సనమ్ హర్జై' అనే హిందీ సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన నటి సిమ్రాన్ బాలీవుడ్‌లో గోవిందా, సల్మాన్ ఖాన్, మిథున్ చక్రవర్తి,అజయ్ దేవగన్ వంటి స్టార్ హీరోలతో నటించింది. అంత మంది స్టార్లతో నటించినా కూడా తన పనితనం ఏంటో బాలీవుడ్ వాళ్లకు తెలియదంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సిమ్రాన్ మాట్లాడుతూ.. "హిందీ సినిమాలతో నా కెరియర్‌ని ప్రారంభించాను. కానీ ఇప్పటికి కూడా బాలీవుడ్ వాళ్లకి నా పనితనం ఏంటో తెలియదు. ఎందుకంటే చాలామంది నాకు ఇప్పటికీ అవకాశాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. కానీ వాళ్ళ సినిమాల్లో నాకు పాత్రలు ఇవ్వడం కంటే ముందు టెస్ట్ వీడియోలు పంపమని అడుగుతున్నారు. అయితే వాళ్లకి నేను ఆ పాత్రకి సెట్ అవుతానా లేదా అనే డౌట్ ఉంది. దాన్ని నేను తప్పు పట్టడం లేదు. బాలీవుడ్‌తో పోల్చితే అక్కడే ఎక్కువ - సిమ్రాన్ ఎందుకంటే అందరికీ నా గురించి తెలియదు కదా.. కానీ సౌత్ ఇండస్ట్రీలో ఇచ్చే రెమ్యూనరేషన్ కి పదో వంతు మాత్రమే నార్త్ ఇండస్ట్రీలో ఇస్తారు. ఈ కారణం వల్లే నా గురించి పూర్తిగా తెలిసిన వారితోనే సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నాను. ఇక నేను గుల్మోహర్ సినిమా చేసిన సమయంలో వాళ్ళందరితో చాలా బాగా కలిసిపోయా ను.. వాళ్లంతా మంచివాళ్లు. కానీ ఆ తర్వాత చేసిన ప్రాజెక్టుల్లో ఉన్న వారితో నేను ఎక్కువగా కనెక్ట్ కాలేకపోయాను" అంటూ సిమ్రాన్ చెప్పుకొచ్చింది.అయితే సిమ్రాన్ ఈ మాటలు మాట్లాడ డానికి కారణం బాలీవుడ్‌లో ఇచ్చే రెమ్యూనరేషన్ తక్కువే..అలాగే ఇన్నేళ్లుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నా కూడా తన పనితనం ఏంటో వాళ్లకు తెలియదని ఆమె చెప్పుకొచ్చారు. సిమ్రాన్ కెరియర్.. హిందీలో తన కెరీర్ ని మొదలు పెట్టినప్పటికీ సిమ్రాన్ కి స్టార్డం వచ్చింది మాత్రం తెలుగు,తమిళ సినిమాలతోనే అని చెప్పుకోవచ్చు. సిమ్రాన్ సినిమాల విషయానికొస్తే.. ది టూరిస్ట్ ఫ్యామిలీ సినిమా తర్వాత సిమ్రాన్‌కి ఎన్నో చిన్న, మధ్య తరహా సినిమాల్లో అవకాశాలు వస్తున్నాయట. అంతేకాదు ఆ సినిమాల్లో సిమ్రాన్‌కి ఎంతో ప్రాధాన్యత కూడా ఉంటుందట కానీ పెద్ద ప్రొడక్షన్ హౌస్‌ల నుండి తనకు ఇప్పటివరకు ఒక్క అవకాశం కూడా రావడం లేదంటూ చెప్పుకొచ్చింది.

# విడుదల వాయిదా పడిన రవితేజ 'మాస్ జాతర'.. అధికారికంగా ప్రకటించిన మేకర్స్



మాస్ మహారాజ కథానాయకుడు రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రయూ నిట్ మొదట ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అనుకొని కారణాల వలన ఈ చిత్రం వాయిదా పడింది. ఈ విషయాన్ని చిత్రబృందం ఎక్స్‌వేదికగా ప్రకటించింది.

# మెద్వెదెవ్ అవుట్



న్యూయార్క్-నవభూమి: రష్యా స్టార్ డానిల్ మెద్వెదెవ్‌కు వరుసగా రెండో గ్రాండ్‌స్లామ్‌లోనూ మొదటి రౌండ్‌లో చుక్కెదురైంది. 2021 యూఎస్ ఓపెన్ చాంపియన్ మెద్వెదెవ్‌కు ఫ్రాన్స్ ఆటగాడు బెంజమిన్ బోన్జీ మళ్లీ షాకిచ్చాడు. ఇక ఏడో సీడ్ నొవాక్ జొకోవిచ్, టాప్ సీడ్ సబలెంక, నాలుగో సీడ్ పెగుల, ఏడో సీడ్ పోలిని, 10వ సీడ్ నవారో శుభారంభం చేశారు. ఆదివారం అర్ధరాత్రి జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో అన్ సీడెడ్ బోన్జీ 6-3, 7-5, 6-7 (7), 0-6, 6-4తో 13వ సీడ్ మెద్వెదెక్‌కు ఝులకిచ్చాడు. వింబుల్డన్ మొదటి రౌండ్‌లో కూడా డానిల్‌ను బోన్జీ తిరుగుముఖం పట్టించడం గమనార్హం. ఇక..25వ గ్రాండ్‌స్లామ్ వేటలో ఉన్న జొకోవిచ్ 6-1, 7-6 (3), 6-2తో టీన్‌పై గెలుపొంది రెండో రౌండ్‌కు చేరాడు. ఇతర మ్యాచ్‌ల్లో నాలుగో సీడ్ టేలర్ ఫ్రిట్జ్ 7-5, 6-2, 6-4తో ఎమీలో నవాపై, 21వ సీడ్ మక్‌హాక్ 6-3, 6-1, 6-1తో నార్డీపై, నకాషిమా 6-2, 6-7 (7), 2-6, 6-2, 7-6 (10)తో జోంగ్‌పై నెగ్గి రెండో రౌండ్‌లో అడుగుపెట్టారు. డిఫెండింగ్ చాంపియన్ సబలెంక 7-5, 6-1తో రెబెకా మసరోవాని, పెగుల 6-0, 6-4తో మయార్ షరీఫను, పోలిని 6-2, 7-6 (4)తో ఐవాని, 10వ సీడ్ నవారో 7-6 (9), 6-3తో వాంగ్‌ని, 16వ సీడ్ బెన్సిక్ 6-3, 6-3తో జాంగ్‌ని, అజరెంకా 7-6 (0), 6-4తో ఇనోని,

# చాను రికార్డు స్వర్ణం



అహ్మదాబాద్-నవభూమి: గాయం నుంచి కోలుకొని ఏడాది తర్వాత రీఎంట్రీ ఇచ్చిన టోక్యో ఒలింపిక్స్ రజత పతక వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను రికార్డు బ్రేకింగ్ ప్రదర్శనతో అదరగొట్టింది. సోమవారం జరిగిన కామన్వెల్త్ చాంపియన్‌షిప మహిళల 48 కిలోల విభాగంలో చాను.. స్నాచ్‌లో 84 కిలోలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 109 కిలోలతో మొత్తం 193 కిలోల బరువు ఎత్తి స్వర్ణం సొంతం చేసుకొంది. ఎత్తిన చాను కామన్వెల్త్ రికార్డులను బద్దలుకొట్టింది. ఓవరాల్‌గా గతంలో కంటే అధికంగా 14 కిలోల బరువు ఎత్తింది. మలేసియా లిఫ్టర్ ఐరెనీ హెన్రీ 161 (73o88) కిలోలు ఎత్తి రజతం, వేల్స్ లిఫ్టర్ నికోల్ రాబర్ట్స్ 150 (70o80) కిలోలు లిఫ్ట్ చేసి కాంస్యం దక్కించుకొన్నారు. పురుషుల 60 కిలోల కేటగిరీలో జాతీయ క్రీడల చాంపియన్ రిషికాంత్ సింగ్ 271 (120o151) కిలోలు ఎత్తి బంగారు పతకం నెగ్గాడు. గతంలో మీరాబాయి 49 కిలోల కేటగిరీలో పోటీపడేది. అయితే, విశ్వక్రీడల నుంచి ఆ విభాగాన్ని తొలగించడంతో 48 కిలోల విభాగానికి మారింది.

నవక్రీడ

# ఇషా బృందానికి కాంస్యం



షిమ్‌కెంట్ (కజకిస్థాన్)-నవభూమి: ఆసియా షూటింగ్ చాంపియన్‌షిపలో హైదరాబాదీ ఇషాసింగ్ పతకం సాధించింది. సోమవారం జరిగిన మహిళల 25 మీటర్ల పిస్టల్ టీమ్ విభాగంలో ఇషా సింగ్, మనూ భాకర్, సిమ్రన్‌ప్రీత్ కౌర్ త్రయం మూడోస్థానంలో నిలిచి కాంస్యం నెగ్గింది. చైనా స్వర్ణం, కొరియా రజత పతకం అందుకున్నాయి.నీరూకు రెండు స్వర్ణాలు: జాతీయ క్రీడల చాంపియన్ నీరూ ధండ రెండు స్వర్ణాలతో దుమ్మురేపింది. తొలుత మహిళల ట్రాప్‌లో నీరూ పసిడి పతకం కొల్లగొట్టింది. భారత్‌కే చెందిన ఆషిమా అహ్లావత్ కాంస్య పతకం నెగ్గింది. అనంతరం నీరూ, ఆషిమా, ప్రీతీ రజాక్ బృందం మహిళల ట్రాప్ టీమ్ పసిడి పతకం సొంతం చేసుకుంది. పురుషుల ట్రాప్ విభాగంలో భౌనీష్ రజతం నెగ్గాడు. జూనియర్ మహిళల 25 మీ. పిస్టల్ వ్యక్తిగత విభాగంలో భారత షూటర్లు పాయల్ ఖత్రి, నామ్యా కపూర్, తేజస్విని వరుసగా స్వర్ణ, రజత, కాంస్య పతకాలు నెగ్గి క్లీన్‌స్వీప్ చేశారు. అలాగే టీమ్ విభాగంలో పాయల్, కపూర్, తేజస్విని త్రయం రజత పతకం కూడా అందుకోవడం విశేషం.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**